# పెన్ పవర్

తెలుగు దిన పత్రిక PEN POWER TELUGU DAILY ప్రశ్నించడం మన హక్కు

12 YEARS PEN POWER JOURNEY 2014 - 2026 ప్రశ్నించడం మన హక్కు

విశాఖపట్నం | హైదరాబాద్ | ఉభయ గోదావరి | ఎన్. టి. ఆర్ | గుంటూరు | ప్రకాశం | నెల్లూరు | తిరుపతి | చిత్తూరు | కడప

సంపుటి : 1 సంచిక :242 పేజీలు :8 సంపాదకులు : జి.ఎ.రావు ( ఆనంద్ గంట్యాడ) ప్రచురణ : తిరుపతి బుధవారం 9 సెప్టెంబర్ 2026 వెల : 5/-రూ ॥

VOLUME :1 ISSUE :242 PAGES :8 EDITOR : G. A. RAO ( ANAND GANTYADA ) PUBLISHED : TIRUPATI WED 9 SEPTEMBER 2026 PRICE : 5/- RS

Simultaneously Published form Tirupati, Chittoor,Srikakulam,Ongole,Visakhapatnam,Kakinada,West Godavari,Bapatla,Narasarao Peta, Ongole, SPSR Nellore, Tirupati, YSR Kadapa,Circulated by : manyam,Vizianagaram,East Godavari, Eluru,Guntur,Kurnool,Anantapur




## నేడు కోనసీమ జిల్లాలో సీఎం చంద్రబాబు పర్యటన..

- మీ భూమి-మీ హక్కు' కార్యక్రమంలో భాగంగా పట్టాదారు పాస్‌పుస్తకాల పంపిణీ
- రైతులతో నేరుగా సమావేశమై సమస్యలు తెలుసుకోనున్న సీఎం
- గ్రౌండ్ రెంట్ భూములను నిషేధిత జాబితా నుంచి తొలగించే ప్రక్రియకు శ్రీకారం
- 1,416 కుటుంబాలకు ప్రయోజనం చేకూరేలా కీలక నిర్ణయం

- మిగతా 2లో

## చంద్రబాబు అరెస్ట్‌కు మూడేళ్లు..

### నేడు 'నిజం గెలిచింది' కార్యక్రమానికి పిలుపునిచ్చిన నారా లోకేశ్

- నేడు 53 దీపాలు వెలిగించండి.. టీడీపీ శ్రేణులకు లోకేశ్ కీలక సందేశం
- పార్టీ, పర్సనల్, ప్రభుత్వం అనే మూడు 'పీ'ల సూత్రాన్ని నేతలు పాటించాలని దిశానిర్దేశం
- కార్యకర్తల పోరాటాలు, త్యాగాల వల్లే టీడీపీ అధికారంలోకి వచ్చిందని వ్యాఖ్య
- వైసీపీ దుష్ప్రచారాలను ఐక్యంగా తిప్పికొట్టాలని శ్రేణులకు సూచన
- ఇది టీడీపీ 3.0 వెర్షన్.. అహంకారం వీడి సేవ చేయాలని నేతలకు హితవు

- మిగతా 2లో



# స్థానిక ఎన్నికల్లో గెలుపే లక్ష్యంగా పనిచేయాలి

- స్థానిక ఎన్నికలు.. అత్యుత్తమ అభ్యర్థులను ఎంపిక చేయాలి: సీఎం చంద్రబాబు
- కూటమిలో సమన్వయంతో పనిచేయాలని సూచన
- పార్టీకి నష్టం చేస్తే సస్పెన్షన్ తప్పదని హెచ్చరిక
- ప్రభుత్వ అభివృద్ధిని ప్రజల్లోకి తీసుకెళ్లాలని పిలుపు



**పెన్ పవర్ డెస్క్:** స్థానిక సంస్థల ఎన్నికల్లో గెలుపేలక్ష్యంగా అభ్యర్థుల ఎంపిక నుంచి క్షేత్రస్థాయి సమన్వయం వరకు ప్రతి అంశంలోఅప్రమత్తంగా ఉండాలని తెదేపా అధినేత, సీఎం చంద్రబాబు పార్టీ నేతలకు సూచించారు. అమరావతిలో నిర్వహించిన లీడర్‌షిప్ కాంక్లేవ్‌లోస్థానిక ఎన్నికల సన్నాహాలపై సీఎం దిశానిర్దేశం చేశారు. గెలుపే లక్ష్యంగాపనిచేస్తూనే కూటమిలో బ్యాలెన్సింగ్ పాటించాలని సూచించారు. సీట్లు, రిజర్వేషన్లపై కొందరు కోర్టులకు వెళ్లినా.. ప్రత్యక్ష ఎన్నికలద్వారా మేయర్లు, ఛైర్మన్లను ఎన్నుకునేలా నిర్ణయం తీసుకున్నామని చంద్రబాబుతెలిపారు. ఎలాంటి అవకతవకలకు తావులేకుండా.. పార్టీకి, ప్రభుత్వానికిచెడ్డపేరు రాకుండా అత్యుత్తమ అభ్యర్థులను ఎంపిక చేయాలని ఆదేశించారు. కమిటీలద్వారా అభ్యర్థుల ఎంపిక, ఎన్నికల ప్రక్రియను నిరంతరం పర్యవేక్షించాలనిసూచించారు. రాగద్వేషాలకు అతీతంగా క్షేత్రస్థాయిలో నేతలంతా కలిసికట్టుగాపనిచేయాలన్నారు. పార్టీకి నష్టం కలిగించే చర్యలకు పాల్పడితే సస్పెన్షన్‌వేటు తప్పదని హెచ్చరించారు. కూటమి ప్రభుత్వం చేస్తున్న పనులను ప్రజల్లోకి తీసుకెళ్లడంతో పాటు.. వైకాపా దుష్ప్రచారాన్ని వాస్తవాలతో సమర్థంగా తిప్పికొట్టాలని చంద్రబాబు స్పష్టం చేశారు. వైకాపా ఫేక్ ప్రచారానికి ఫుల్‌స్టాప్ పెట్టి ఓటు బ్యాంక్‌ను మరింత బలోపేతం చేసుకోవాలని దిశానిర్దేశం చేశారు. ఓటు వేయని వారినీ చేసిన అభివృద్ధితో ఆకట్టుకుని పార్టీకి అనుకూలంగా మార్చుకోవాలని పిలుపునిచ్చారు.

## ఎల్‌నినో.. తాగునీటికే మొదటి ప్రాధాన్యం

- ఏపీలో 54% లోటు వర్షపాతం నమోదైందని చంద్రబాబు వెల్లడి
- సంక్షోభంలో తాగునీటికే మొదటి ప్రాధాన్యత ఇస్తామని స్పష్టం
- బోర్లు ఎండిపోయిన ప్రాంతాల్లో తాగునీటి కొరత రాకుండా చర్యలు
- పీఎండీఎస్ విధానంతో పంటల సాగును ప్రోత్సహించాలని సూచన
- జలాశయాల్లో నీటి నిల్వలు తగ్గాయని ఆందోళన
- ఉచిత ఇసుక ఇతర రాష్ట్రాలకు తరలిపోకుండా అడ్డుకోవాలని ఆదేశం

- మిగతా 2లో

## వైసీపీ నుంచి టీడీపీలోకి ఇంకా వస్తారు

### టీడీపీలో చేరిన అనంతరం చిన్న శ్రీను వ్యాఖ్యలు

- వైసీపీ సీనియర్ నేత బొత్స మేనల్లుడు చిన్న శ్రీను టీడీపీలో చేరిక
- వైసీపీ నుంచి ఇంకా చాలామంది టీడీపీలోకి వస్తారంటూ సంచలన వ్యాఖ్యలు
- ముఖ్యమంత్రి చంద్రబాబు సమక్షంలో కుమార్తెతో సహా పార్టీలో చేరిక
- ఉత్తరాంధ్ర అభివృద్ధిలో భాగస్వామ్యం కావాలనే ఈ నిర్ణయం తీసుకున్నానని వెల్లడి
- చిన్న శ్రీను వ్యాఖ్యలతో ఏపీ రాజకీయాల్లో వలసలపై కొత్త చర్చ

- మిగతా 2లో







## తెలంగాణ పోలీసు ఉద్యోగ అభ్యర్థులకు గుడ్ న్యూస్.. దరఖాస్తు గడువు పెంపు

- తెలంగాణ పోలీసు ఉద్యోగాల దరఖాస్తు గడువు పొడిగింపు
- సెప్టెంబర్ 16 సాయంత్రం 5 గంటల వరకు అవకాశం
- మొత్తం 7,437 పోస్టుల భర్తీకి జూలై 29న నోటిఫికేషన్
- ఇప్పటివరకు 2.88 లక్షల మంది దరఖాస్తు ప్రక్రియ పూర్తి
- చివరి నిమిషంలో సాంకేతిక సమస్యలు రావొచ్చని బోర్డు సూచన

- మిగతా 2లో

## నా వడోదరా అద్భుతం.. ప్రధాని మోదీ భావోద్వేగం




- వడోదరా ప్రజలు చేపట్టిన స్వచ్ఛతా కార్యక్రమంపై ప్రధాని ప్రశంసలు
- స్వచ్ఛతను పండగల స్ఫూర్తితో కొనసాగించాలని ప్రజలకు పిలుపు
- వడోదరాను మళ్లీ అపరిశుభ్రం కానివ్వబోమని సంకల్పం తీసుకోవాలన్న మోదీ
- పర్యటనలో భాగంగా రూ.35,000 కోట్లకు పైగా విలువైన ప్రాజెక్టులకు శ్రీకారం
- మోదీ కార్యక్రమానికి బుక్‌మైషో ద్వారా రిజిస్ట్రేషన్లు.. గంటలోనే సీట్లు ఫుల్

**పెన్ పవర్ డెస్క్:**గుజరాత్‌లోని వడోదరా నగరవాసులపై ప్రధాని నరేంద్ర మోదీ ప్రశంసల వర్షం కురిపించారు. తన పర్యటనకు స్వాగతంగా ప్రజలందరూ ఏకమై నగరాన్ని శుభ్రం చేయడానికి చేపట్టిన 'స్వచ్ఛతతో స్వాగతం' కార్యక్రమాన్ని చూసి తన హృదయం గర్వంతో ఉప్పొంగిపోయిందని ఆయన అన్నారు. నేడు మహారాజా సయాజీరావ్ యూనివర్సిటీలో జరిగిన 'నమో 4 వికసిత్ భారత్' కార్యక్రమంలో ప్రధాని మోదీ పాల్గొన్నారు. ఈ సందర్భంగా ప్రధాని మాట్లాడుతూ.. "నిన్న నేను ఒక వీడియో చూశాను. నా వడోదరాను చూసి నా ఛాతీ గర్వంతో ఉప్పొంగిపోయింది. అద్భుతం!" అంటూ నగర ప్రజల భాగస్వామ్యాన్ని కొనియాడారు.

- మిగతా 2లో

## యూరియా కలిసిన దాణా తిని 18 ఆవుల మృత్యువాత



**పెన్ పవర్ డెస్క్:** యూరియా కలిసిన దాణా తినడంతో ఆవులు మృత్యువాత పడ్డాయి. ఈ ఘటన పల్నాడు జిల్లా ముప్పాళ్ల మండలం మాదలలోని గోశాలలో చోటుచేసుకుంది. ఓ రైతు నిల్వ చేసిన బస్తాల్లోని యూరియా వర్షానికి కరిగి గోవుల దాణాలో కలిసింది. మంగళవారం ఉదయం ఆ దాణా తినడంతో 18 ఆవులు మృతిచెందాయి.

- మిగతా 2లో

## తిరునల్వేలి గ్యాంగ్‌రేప్ కేసులో సంచలన తీర్పు.. దోషికి ఉరిశిక్ష

- తిరునల్వేలి గ్యాంగ్‌రేప్ కేసులో పోక్సో కోర్టు సంచలన తీర్పు
- ప్రధాన నిందితుల్లో ఒకరికి మరణశిక్ష విధింపు
- మరో ఇద్దరికి 20 ఏళ్లు, 13 ఏళ్ల జైలుశిక్ష
- 2022లో మైనర్‌పై పెళ్లి పేరుతో అత్యాచారానికి పాల్పడిన నిందితులు

- మిగతా 2లో



## అసెంబ్లీ ఆవరణలో కుప్పకూలిన ఐఏఎస్ నవీన్ మిట్టల్ పర్సనల్ సెక్రటరీ రాజు మృతి

**పెన్ పవర్ డెస్క్:** తెలంగాణ అసెంబ్లీ ఆవరణలో విషాద ఘటన చోటుచేసుకుంది. ఐఏఎస్ అధికారి నవీన్ మిట్టల్ పర్సనల్ సెక్రటరీగా పనిచేస్తున్న రాజు మృతి చెందారు. అసెంబ్లీ సమావేశాల నేపథ్యంలో


- మిగతా 2లో



## సెప్టెంబరు 11న మోదీ-పుతిన్ భేటీ

**పెన్ పవర్ డెస్క్:** ప్రధాని నరేంద్ర మోదీ సెప్టెంబర్ 11న రష్యా అధ్యక్షుడు పుతిన్ ( తో భేటీ కానున్నారు. ఈ నెల 12-13 తేదీలలో దిల్లీలో భారత్ అధ్యక్షతన 18వ బ్రిక్స్ శిఖరాగ్ర సమావేశం జరగనున్న విషయం తెలిసిందే. ఆ సమావేశానికి ముందు

- మిగతా 2లో



## ఎడిటర్ వ్యూ

# విజయసాయి రెడ్డి రాజకీయ టార్గెట్ ఏంటి?

ఆంధ్రప్రదేశ్ రాజకీయాల్లో మూడో ప్రత్యామ్నాయ శక్తిగా నిలవడానికి కొత్త పార్టీని స్థాపించి, ప్రజా సమస్యలపై పోరాడటమే ప్రస్తుత రాజకీయ టార్గెట్ అని విజయసాయి రెడ్డి చెబుతున్నారు. కానీ విజయసాయిరెడ్డి మీడియా సమావేశంలో చెప్పిన వ్యాఖ్యలు చూస్తే ఆయనకు ఒక దారి తెన్నూ లేనట్లే కనిపిస్తుంది. ఆయనతో కలసి వచ్చేదెవరు? విజయసాయి రెడ్డి కొత్త పార్టీ ఏర్పాటు చేస్తామని చెబుతున్నారు. అలాగే తాను ముఖ్యమంత్రి అభ్యర్థిని కానని, కేవలం తాను మెంటర్ ను మాత్రమేనని విజయసాయిరెడ్డి చెప్పారు. తనకు తాను మహారాష్ట్రలోని శివసేన అధినేత బాలథాక్రేతో పోల్చుకున్నారు. తాను ఒక మెంటర్ గానే ఉంటానని, అణగారిని వర్గాలకు మాత్రమే ముఖ్యమంత్రి పదవి దక్కుతుందని చెబుతున్నారు.

### నమ్మి వచ్చేదెవరు?

వైఎస్సార్‌సీపీకి దూరమైన ఆయన, ఆంధ్రప్రదేశ్ లో సొంతంగా ఒక కొత్త రాజకీయ పార్టీని ప్రకటించారు. రాష్ట్రంలోని వైఎస్సార్‌సీపీ, టీడీపీ రెండు ప్రధాన పార్టీలకు వ్యతిరేకంగా రాజకీయాలు చేయాలని నిర్ణయించుకున్నారు. ధరల నియంత్రణ, రుణ విముక్తి వంటి అంశాలను తన అజెండాగా విజయసాయిరెడ్డి ప్రకటించారు. తాను మాత్రం ముఖ్యమంత్రి పదవి రేసులో లేనని, ప్రజల గొంతుకగా నిలవడమే తన లక్ష్యమని స్పష్టం చేశారు. అనుభవం, సమర్థులైన, నాయకత్వ పటిమ ఉన్న అణగారిన నేత ముఖ్యమంత్రి అభ్యర్థి అవుతారని విజయసాయిరెడ్డి చెప్పడానికి, వినడానికి బాగానే ఉంది. ఆయనను నమ్మి పార్టీలోకి వచ్చేదెవరు? ప్రస్తుతం ఏపీలో కూటమి, వైసీపీ బలంగా ఉంది. మూడో ప్రత్యామ్నాయానికి అవకాశమే లేదు.

### కాంగ్రెస్ కే దిక్కు లేనప్పుడు...

మూడో ప్రత్యామ్నాయానికి అవకాశం లేనప్పుడు, పొలిటికల్ వ్యాక్యూమ్ లేనప్పుడు విజయసాయిరెడ్డి పార్టీ పెట్టడం ఎందుకన్న ప్రశ్న కూడా తలెత్తుతుంది. అయితే జగన్ వర్గాన్ని టార్గెట్ చేయడానికే సాయిరెడ్డి పార్టీ పెడుతున్నట్లు అంచనాలు వినపడుతు న్నాయి. విజయసాయిరెడ్డి ఇప్పటి వరకూ నాయకుడిగా రాణించలేదు. కేవలం రాజ్యసభ సభ్యుడిగానే రెండుసార్లు అదీ జగన్ అవకాశం ఇచ్చినందునే ఆయనకు అవకాశం దక్కిం ది. అటువంటి సాయిరెడ్డిని నమ్మి రెడ్డి సామాజికవర్గం నేతలు కానీ, బలహీన వర్గాల నేతలు కానీ పార్టీలోకి వస్తారా? అన్న సందేహం అందరిలోనూ కలుగుతుంది. వైఎస్ షర్మిల నేతృత్వం వహిస్తున్న కాంగ్రెస్ పార్టీకే ఆంధ్రప్రదేశ్ లో దిక్కులేదు. ఇక విజయసాయిరెడ్డి వైపు దేకెదరు? అన్న కామెంట్స్ సోషల్ మీడియాలో బలంగా వినిపిస్తుంది. మరి సాయిరెడ్డి రాజకీయ వ్యూహం ఏంటో చూడాల్సిందే.

# సెప్టెంబరు 11న మోదీ-పుతిన్ భేటీ

- మొదటి పేజి తరువాయి

ఇరువురు దేశాధినేతలు ద్వైపాక్షిక చర్చల్లో పాల్గొననున్నట్లు రష్యా అధ్యక్ష కార్యాలయం క్రెమ్లిన్ అధికార ప్రతినిధి డిమిత్రి పెస్కోవ్ వెల్లడించారు. భారత్ తమకు వ్యూహాత్మక భాగస్వామి అని.. ఇరుదేశాల మధ్య భద్రత, అంతరిక్షం, ఇంధనం, రవాణా, సైన్స్ అండ్ టెక్నాలజీ సహా పలు రంగాలలో సహకారం విస్తరిస్తోందన్నారు.

ఇరుదేశాల నేతలు ద్వైపాక్షిక సమావేశం లో వాణిజ్యం, ఆర్థిక సంబంధాలకు పెద్దపీట వేయనున్నారని డిమిత్రి పేర్కొన్నారు. ఉక్రెయిన్‌తో యుద్ధం, గల్ఫ్ ఉద్రిక్తతలు, ప్రపంచ ఆర్థిక వ్యవస్థపై దాని ప్రభావం వంటి విషయాలపైనా చర్చలు జరిపే అవకాశం ఉందన్నారు. రష్యా-ఉక్రెయిన్ సంక్షోభాన్ని పరిష్కరించడంలో భారత్ మధ్యవర్తిత్వం వహించడం తమకు అంగీకారమేనని తెలిపారు. యుద్ధాన్ని ముగించడానికి అమెరికా అధ్యక్షుడు ట్రంప్ సైతం తీవ్రంగా కృషి చేస్తున్నారన్నారు. ఉక్రెయిన్‌తో చర్చలు తిరిగి ప్రారంభించడానికి అమెరికా చర్యలు తీసుకుంటోందన్నారు.

### బ్రిక్స్ ఇప్పుడు ఒక భారీ కూటమి..

బ్రిక్స్ కేవలం ఒక సాధారణ సంస్థ మాత్రమే కాదని..అదొక ప్రధాన ప్రపంచ కూటమి అని డిమిత్రి అభివర్ణించారు. ఈ కూటమి మరింత విస్తరించాలని రష్యా కోరుకుంటోందన్నారు. బ్రిక్స్ సమావేశాల్లో మరిన్ని దేశాలు పాల్గొంటే బాగుంటుందని.. ఇతర దేశాలను ఆహ్వానించడానికి తమ మద్దతు ఎప్పుడూ ఉంటుందని పేర్కొన్నారు.

### భారత్‌తో అణు సహకారంపై దృష్టి..

రష్యా-భారత్ సహకారంలో అణు శక్తి ఒక కీలక రంగమని డిమిత్రి పేర్కొన్నారు. 'అణు రంగంలో రష్యా ప్రపంచ అగ్రగామిగా ఉంది. ప్రపంచంలోని అన్ని దేశాల కంటే మేమే ఎక్కువ అణు విద్యుత్ కేంద్రాలను నిర్మిస్తున్నాం. భారత్‌లో కుడంకుళం ప్రాజెక్ట్ పనులు వేగంగా కొనసాగుతున్నాయి. భారత్‌లో నిర్మించబోయే మరో కొత్త ప్లాంట్‌కు సంబంధించి చర్చలు జరుగుతున్నాయి" అని పేర్కొన్నారు.

# నేడు కోనసీమ జిల్లాలో సీఎం చంద్రబాబు పర్యటన..

ఏపీ ముఖ్యమంత్రి చంద్రబాబు రేపు అంబేద్కర్ కోనసీమ జిల్లాలో పర్యటించనున్నారు. ప్రజా సమస్యల పరిష్కారమే లక్ష్యంగా క్షేత్రస్థాయిలో పాలనను పరుగులు పెట్టిస్తున్న ఆయన, ఈ పర్యటనలో భాగంగా పలు కీలక కార్యక్రమాల్లో పాల్గొననున్నారు. రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్ఠాత్మకంగా చేపట్టిన 'మీ భూమి--మీ హక్కు' కార్యక్రమంలో భాగంగా పి. గన్నవరం నియోజకవర్గంలో నిర్వహించే గ్రామసభలో పాల్గొని, లబ్ధిదారులకు పట్టాదారు పాస్‌పుస్తకాలు పంపిణీ చేయనున్నారు. ఈ పర్యటనలో రైతులతో ముఖాముఖి, గ్రామసభ, పార్టీ కేడర్‌తో సమావేశం వంటి కార్యక్రమాలు ఉన్నాయి. దశాబ్దాలుగా నలుగుతున్న గ్రౌండ్ రెంట్ భూముల సమస్య పరిష్కారానికి ఈ పర్యటనలో కీలక అడుగు పడనుంది.

### ముఖ్యమంత్రి పర్యటన పూర్తి షెడ్యూల్

ముఖ్యమంత్రి పర్యటన షెడ్యూల్ ఈ విధంగా ఉంది. ఉదయం 9:45 గంటలకు ఉండవల్లిలోని నివాసం నుంచి బయలుదేరి, 10:30 గంటలకు అంబాజీపేట మండలం ఇరుసుమండ చేరుకుంటారు. అక్కడ ప్రజాప్రతినిధులు, అధికారులతో సమావేశమవుతారు. అనంతరం 10:45 గంటలకు రోడ్డు మార్గంలో మాచవరం గ్రామంలోని జయంతి నగర్‌కు బయలుదేరతారు. ఉదయం 10:55 నుంచి 11:35 గంటల వరకు జయంతి నగర్‌లో ఏర్పాటు చేసిన 'రైతులతో ముఖాముఖి' కార్యక్రమంలో పాల్గొంటారు. రైతుల సమస్యలు, అభిప్రాయాలను నేరుగా అడిగి తెలుసుకుంటారు.

అక్కడి నుంచి బయలుదేరి 11:40 గంటలకు పండువారిపేటలోని గ్రామసభ వేదికకు చేరుకుంటారు. మధ్యాహ్నం 1:55 గంటల వరకు 'మీ భూమి--మీ హక్కు' కార్యక్రమంలో పాల్గొంటారు. ఈ సందర్భంగా లబ్ధిదారులకు పట్టాదారు పాస్‌పుస్తకాలను పంపిణీ చేసి, భూ హక్కుల పరిరక్షణపై ప్రజలకు వివరిస్తారు. మధ్యాహ్నం 3:15 గంటలకు బుడుంగపేటలో జరిగే కేడర్ సమావేశంలో పాల్గొని పార్టీ శ్రేణులకు దిశానిర్దేశం చేస్తారు. సాయంత్రం 4:50 గంటలకు ఇరుసుమండ నుంచి తిరుగు ప్రయాణమై, 5:40 గంటలకు ఉండవల్లిలోని క్యాంపు కార్యాలయానికి చేరుకోవడంతో పర్యటన ముగుస్తుంది.

### గ్రౌండ్ రెంట్ భూములకు విముక్తి

కోనసీమ జిల్లాలో దశాబ్దాలుగా పరిష్కారానికి నోచుకోని గ్రౌండ్ రెంట్ భూముల సమస్యకు ఈ పర్యటనలో ముగింపు పలకనున్నారు. అమలాపురం, అంబాజీపేట, ముమ్మిడివరం, రామచంద్రాపురం ప్రాంతాల్లోని 56.37 ఎకరాల నివాస స్థలాలు పాత రెవెన్యూ రికార్డుల కారణంగా రిజిస్ట్రేషన్ చట్టంలోని సెక్షన్ 22-ఎ నిషేధిత జాబితాలో ఉన్నాయి. దీంతో 1,416 కుటుంబాలు తమ ఆస్తులపై హక్కులున్నా క్రయవిక్రయాలు చేసుకోలేక తీవ్ర ఇబ్బందులు పడుతున్నాయి. క్షేత్రస్థాయి విచారణల అనంతరం, ఈ భూములను 22-ఎ జాబితా నుంచి తొలగించేందుకు ప్రభుత్వం చర్యలు చేపట్టింది. ఈ నిర్ణయంతో 1,281 సర్వే నంబర్లకు సంబంధించిన సమస్యలు పరిష్కారమై, వేలాది మందికి ఉపశమనం కలగనుంది.

### 'మీ భూమి--మీ హక్కు'తో భరోసా

'మీ భూమి--మీ హక్కు' కార్యక్రమాన్ని ప్రభుత్వం కేవలం పట్టాల పంపిణీగా కాకుండా, రైతు గౌరవాన్ని, పౌరుడి ఆస్తి హక్కును కాపాడే ఉద్యమంగా చూస్తోంది. గత ప్రభుత్వ హయాంలో రీ-సర్వేలో జరిగిన తప్పులను సరిదిద్ది, స్పష్టమైన భూ రికార్డులు అందించేందుకు 'రీ-సర్వే 2.0'ను అమలు చేస్తోంది. ఈ ఏడాది జనవరి నుంచి రాష్ట్రవ్యాప్తంగా 36 లక్షలకు పైగా పాస్‌పుస్తకాలు పంపిణీ చేయగా, వచ్చే మార్చి నాటికి రాష్ట్రంలోని అన్ని గ్రామాల్లో ఈ ప్రక్రియను పూర్తి చేయాలని లక్ష్యంగా పెట్టుకుంది. 'నీరు జీవం... భూమి జీవితం' అనే నినాదంతో పంటకు నీటి భరోసాతో పాటు, ఆస్తికి హక్కు భరోసా కల్పించడమే ధ్యేయంగా ప్రభుత్వం ముందుకు సాగుతోంది. ప్రజల మధ్యకు వెళ్లి వారి సమస్యలను తెలుసుకోవడమే నిజమైన పాలన అని భావించే చంద్రబాబు, ఈ పర్యటన ద్వారా కోనసీమ వాసులకు భూ హక్కుల భరోసా కల్పించనున్నారు.

# చంద్రబాబు అరెస్ట్‌కు మూడేళ్లు..

టీడీపీ అధినేత చంద్రబాబు అరెస్టుకు నేటితో (సెప్టెంబర్ 9) మూడేళ్లు పూర్తవుతున్న సందర్భంగా 'నిజం గెలిచింది' పేరిట రాష్ట్రవ్యాప్త కార్యక్రమానికి ఆ పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్, మంత్రి నారా లోకేశ్ పిలుపునిచ్చారు. చంద్రబాబును 53 రోజుల పాటు అక్రమంగా జైల్లో నిర్బంధించినందుకు నిరసనగా, ఆయన నిర్దోషిగా బయటకు వచ్చినందుకు గుర్తుగా పార్టీ కార్యాలయాలు, ఇళ్లు, బూత్ స్థాయిలో 53 దీపాలు వెలిగించి, ఆ రోజును 'బ్లాక్ డే'గా పాటించాలని ఆయన శ్రేణులకు సూచించారు. మంగళగిరిలోని టీడీపీ కేంద్ర కార్యాలయంలో జరిగిన లీడర్‌షిప్ కాంక్లేవ్ ముగింపు సభలో లోకేశ్ ఈ మేరకు కీలక ప్రకటన చేశారు. ఈ సందర్భంగా లోకేశ్ మాట్లాడుతూ.. కార్యకర్తల పోరాటాలు, త్యాగాల పునాదులపైనే తెలుగుదేశం పార్టీ అధికారంలోకి వచ్చిందని స్పష్టం చేశారు. "ఒక తోట చంద్రయ్య, నందం సుబ్బయ్య, మంజుల వంటి కార్యకర్తలపై గత ప్రభుత్వం దాడులు చేసింది. కొందరిని హతమార్చింది. వారి త్యాగాల వల్లే మనం ఇవాళ నాయకులుగా ఉన్నాం. ఈ విషయాన్ని ఎవరూ మర్చిపోవద్దు" అని ఆయన ఉద్వేగంగా ప్రసంగించారు. నాయకులకు శిక్షణ ఇచ్చేందుకు, ప్రజలకు మరింత చేరువయ్యే వ్యూహాలపై చర్చించేందుకు ప్రతి మూడు నెలలకోసారి ఇలాంటి కాంక్లేవ్‌లు నిర్వహిస్తామని తెలిపారు.

### నేతలకు 'త్రీ-పీ' మంత్రం

నాయకులంతా మూడు 'పీ'ల (పార్టీ, పర్సనల్, ప్రభుత్వం) సూత్రాన్ని తప్పక పాటించాలని లోకేశ్ దిశానిర్దేశం చేశారు. వ్యక్తిగతంగా (పర్సనల్) ప్రజలకు, కార్యకర్తలకు నిరంతరం అందుబాటులో ఉండాలని, మానవత్వం, అణకువతో వ్యవహరించాలని హితవు పలికారు. "ఎదిగేకొద్దీ ఒదిగి ఉండాలి. ప్రధాని మోదీ గారి నుంచి నేను ఈ విషయం నేర్చుకున్నాను. ఆయన నా నుంచి కూడా ఫీడ్‌బ్యాక్ తీసుకుంటారు. మనం కూడా విమర్శలను స్వీకరించి మార్పు చేసుకోవాలి" అని అన్నారు. రెండో 'పీ' అయిన పార్టీ విషయంలో కష్టపడి పనిచేసే కార్యకర్తలను గుర్తించాలని, అలకబూనిన వారిని దగ్గరకు తీసుకోవాలని సూచించారు. ఇక మూడో 'పీ' అయిన ప్రభుత్వం గురించి మాట్లాడుతూ.. నేతలు కేవలం పోస్ట్ ఆఫీసుల్లా కాకుండా, తమ నియోజకవర్గాల్లోని సమస్యల పరిష్కారానికి చొరవ చూపే లీడర్లలా వ్యవహరించాలని కోరారు. పాఠశాలలు, ఆసుపత్రులను తనిఖీ చేస్తూ ప్రభుత్వ పథకాల అమలును పర్యవేక్షించాలని ఆదేశించారు.

### వైసీపీ దుష్ప్రచారంపై ఐక్య పోరాటం

వైసీపీ చేస్తున్న దుష్ప్రచారాలను ఐక్యంగా తిప్పికొట్టాలని లోకేశ్ పిలుపునిచ్చారు. "డీఎస్సీకి, ఏపీపీఎస్సీకి తేడా తెలియని వ్యక్తి జగన్ రెడ్డి. డీఎస్సీపై మేం చిత్తశుద్ధితో 16 వేల పోస్టులు భర్తీ చేశాం. ఈ ఐదేళ్లలో 30 వేల పోస్టులు భర్తీ చేస్తాం. పోలీస్ నియామకాల్లోనూ అంతే. అయినా మనపైనే విమర్శలు చేస్తున్నారు. వాస్తవాలను ప్రజలకు వివరించాలి" అని అన్నారు. సొంత బాబాయి హత్య కేసు, లిక్కర్ స్కామ్ గురించి మాట్లాడని జగన్.. కేవలం డీఎస్సీపై మాట్లాడటం విడ్డూరంగా ఉందని విమర్శించారు. ఇది తెలుగుదేశం పార్టీ 3.0 వెర్షన్ అని, 'నో ఇగో, ఓన్లీ సర్వీస్' అనే నినాదంతో పనిచేయాలని లోకేశ్ స్పష్టం చేశారు. "పార్టీ నిర్ణయం తీసుకున్నాక అందరూ కట్టుబడి ఉండాలి. అహంకారం వద్దు, కలిసికట్టుగా రాష్ట్రాన్ని, పార్టీని నడిపిద్దాం" అని ఆయన ముగించారు. తన ఎదుగుదలకు కారణం కార్యకర్తల సహకారమేనని లోకేశ్ పేర్కొన్నారు.

## తెలంగాణ పోలీసు ఉద్యోగ అభ్యర్థులకు గుడ్ న్యూస్..

# దరఖాస్తు గడువు పెంపు

తెలంగాణలో పోలీస్ ఉద్యోగాలకు దరఖాస్తు చేసుకునే అభ్యర్థులకు రాష్ట్ర పోలీస్ నియామక మండలి (టీఎస్ఎల్‌పీఆర్‌బీ) కీలక ప్రకటన చేసింది. కానిస్టేబుల్ స్థాయి పోస్టుల దరఖాస్తు గడువును పొడిగిస్తున్నట్లు బోర్డు వెల్లడించింది. షెడ్యూల్ ప్రకారం సెప్టెంబర్ 9వ తేదీతో ఈ గడువు ముగియాల్సి ఉండగా, అభ్యర్థుల సౌకర్యార్థం సెప్టెంబర్ 16వ తేదీ సాయంత్రం 5 గంటల వరకు అవకాశం కల్పించింది. రాష్ట్రవ్యాప్తంగా మొత్తం 7,437 పోస్టుల భర్తీ కోసం టీఎస్ఎల్‌పీఆర్‌బీ జూలై 29న నోటిఫికేషన్ విడుదల చేసిన విషయం తెలిసిందే. ఇందులో సివిల్ కానిస్టేబుల్ (3,697), ఏఆర్ కానిస్టేబుల్ (1,052), స్పెషల్ ప్రొటెక్షన్ ఫోర్స్ కానిస్టేబుల్ (1,380), ఫైర్ ఫైటర్ (751), జైల్ వార్డర్ (208), ఎస్ఏఆర్ సీపీఎల్ (24) పోస్టులు ఉన్నాయి.

ఈ ఉద్యోగల కోసం ఇప్పటివరకు 3,38,336 మంది అభ్యర్థులు రిజిస్ట్రేషన్ చేసుకోగా, వారిలో 2,88,530 మంది ఫీజు చెల్లించి దరఖాస్తు ప్రక్రియను పూర్తి చేశారు. ఆధార్ వెరిఫికేషన్ సైతం 95 శాతానికి పైగా పూర్తయినట్లు బోర్డు తెలిపింది. గడువు

ముగిసే ఆఖరి రోజుల్లో దరఖాస్తుల రద్దీ ఎక్కువగా ఉంటుందని, దీనివల్ల సాంకేతిక సమస్యలు తలెత్తే అవకాశం ఉందని బోర్డు పేర్కొంది. కాబట్టి అభ్యర్థులు చివరి నిమిషం వరకు వేచి చూడకుండా వీలైనంత త్వరగా దరఖాస్తు చేసుకోవాలని సూచించింది. మరిన్ని వివరాల కోసం అభ్యర్థులు టీఎస్ఎల్‌పీఆర్‌బీ అధికారిక వెబ్‌సైట్‌ను సంప్రదించవచ్చు.

# నా వడోదరా అద్భుతం.. ప్రధాని మోదీ భావోద్వేగం

- మొదటి పేజి తరువాయి

తన పర్యటనకు ముందు నగరం మొత్తం ఒక ప్రజా ఉద్యమంలా మారి శుభ్రత కార్యక్రమాలు చేపట్టడంపై ఆయన కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమం వడోదరాలోని ప్రతి కుటుంబంలో స్వచ్ఛతపై సరికొత్త వాతావరణాన్ని సృష్టించిందని పేర్కొన్నారు. ఈ స్వచ్ఛతా స్ఫూర్తిని రాబోయే పండుగలైన గణేశ్ చతుర్థి, నవరాత్రి, దీపావళి వరకు కొనసాగించాలని ప్రజలకు పిలుపునిచ్చారు. "ఈసారి గణపతి వచ్చినప్పుడు, ఆయన ఆశీస్సులన్నీ వడోదరాపైనే కురుస్తాయని నేను భావిస్తున్నాను" అని ఆయన వ్యాఖ్యానించారు. ఈ పరిశుభ్రతా కార్యక్రమాన్ని కేవలం తాత్కాలికంగా కాకుండా, శాశ్వత పౌర నిబద్ధతగా మార్చుకోవాలని సూచించారు. "ఇప్పుడు మనం ఒక సంకల్పం తీసుకుందాం. వడోదరాను మళ్లీ అపరిశుభ్రంగా మారకుండా చూసుకుందాం" అని గుజరాతీలో ప్రజలను కోరారు. ప్రధాని మోదీ తన పర్యటనలో భాగంగా రూ.35,000 కోట్లకు పైగా విలువైన అభివృద్ధి ప్రాజెక్టులకు శంకుస్థాపనలు, ప్రారంభోత్సవాలు చేశారు. ఇందులో వెస్టర్న్ డెడికేటెడ్ ఫ్రైట్ కారిడార్ (డబ్ల్యూడీఎఫ్‌సీ), కొత్త రైల్వే సేవలు, జాతీయ రహదారుల ప్రాజెక్టులు, గృహ నిర్మాణం, నీటి సరఫరా వంటివి ఉన్నాయి. వడోదరా ద

మున్సిపల్ కార్పొరేషన్ ఆధ్వర్యంలో జరిగిన ఈ స్వచ్ఛతా కార్యక్రమంలో పారిశుద్ధ్య కార్మికులు, పౌరులు, అధికారులు, ప్రజాప్రతినిధులు, విద్యాసంస్థలు, ఎన్జీవోలు పెద్ద ఎత్తున పాల్గొన్నారు. గుజరాత్ ముఖ్యమంత్రి భూపేంద్ర పటేల్ మాట్లాడుతూ.. ఈ కార్యక్రమంలో భాగంగా 20 లక్షల మొక్కలను పంపిణీ చేసినట్లు తెలిపారు. కాగా, మోదీ కార్యక్రమానికి 'బుక్‌మైషో' ద్వారా ఉచిత రిజిస్ట్రేషన్లు నిర్వహించగా, గంటలోనే అందుబాటులో ఉన్న సీట్లన్నీ నిండిపోవడం, మరో 42,000 మందికి పైగా వెయిటింగ్ లిస్ట్‌లో ఉండటం విశేషం.

# తిరునల్వేలి గ్యాంగ్‌రేప్ కేసులో సంచలన తీర్పు.. దోషికి ఉరిశిక్ష

మైనర్‌పై సామూహిక అత్యాచారానికి పాల్పడిన కేసులో తమిళనాడులోని తిరునల్వేలి పోక్సో ప్రత్యేక కోర్టు సంచలన తీర్పు వెలువరించింది. ఈ కేసులో ఒక దోషికి మరణశిక్ష విధిస్తూ, మరో ఇద్దరికి కఠిన కారాగార శిక్షలను ఖరారు చేస్తూ న్యాయస్థానం ఆదేశాలు జారీ చేసింది. వివరాల్లోకి వెళితే, 2022లో తిరునల్వేలికి చెందిన 16 ఏళ్ల బాలికకు ఓ ప్రార్థనా స్థలంలో విలాతికుళానికి చెందిన పెయింటర్ మునీశ్వరన్ (25) పరిచయమయ్యాడు. ఫోన్ నంబర్లు మార్చుకున్నాక వారిద్దరూ సుమారు రెండు వారాల పాటు మాట్లాడుకున్నారు. ఆ తర్వాత, పెళ్లి చేసుకుంటానని నమ్మబలికిన మునీశ్వరన్, సదరు బాలికను తన ద్విచక్ర వాహనంపై మీనాక్షిపురంలోని తన సోదరి నివాసానికి తీసుకెళ్లి, అక్కడ ఆమెపై అత్యాచారానికి పాల్పడ్డాడు. అనంతరం మునీశ్వరన్ తన స్నేహితులైన చిన్నకుట్టి (28), మురుగేశన్ (23)లను అక్కడికి పిలిపించాడు. ప్రాసిక్యూషన్ కథనం ప్రకారం, వారు కూడా బాలికపై లైంగిక దాడికి ఒడిగట్టారు. ఈ దారుణం గురించి బాధితురాలు తన తల్లిదండ్రులకు తెలపడంతో, వారు పాళయంకోట్టై మహిళా పోలీస్ స్టేషన్‌లో ఫిర్యాదు చేశారు. కేసు నమోదు చేసిన పోలీసులు ముగ్గురు నిందితులను అరెస్ట్ చేశారు.

ఈ కేసుపై సమగ్ర విచారణ జరిపిన ప్రత్యేక కోర్టు న్యాయమూర్తి సురేశ్ కుమార్ మంగళవారం తుది తీర్పు వెలువరించారు. నిందితుడు చిన్నకుట్టికి మరణశిక్ష విధించగా, మురుగేశన్‌కు 20 ఏళ్లు, మునీశ్వరన్‌కు 13 ఏళ్ల కఠిన కారాగార శిక్ష ఖరారు చేస్తూ న్యాయస్థానం తీర్పునిచ్చింది

## అసెంబ్లీ ఆవరణలో కుప్పకూలిన ఐఏఎస్ నవీన్ మిట్టల్ పర్సనల్ సెక్రటరీ రాజు మృతి

- మొదటి పేజి తరువాయి

ఉదయం అసెంబ్లీ ఆవరణలో అకస్మాత్తుగా కుప్పకూలారు. రాజు కుప్పకూలడాన్ని గమనించిన మంత్రి వాకిటి శ్రీహరి వెంటనే స్పందించి ఆయనకు సీపీఆర్ చేశారు. అనంతరం చికిత్స నిమిత్తం రాజును ఆసుపత్రికి తరలించారు. అయితే అప్పటికే రాజు మృతి చెందినట్లు వైద్యులు వెల్లడించారు. అసెంబ్లీ ఆవరణలోనే రాజు మృతి చెందడంతో అక్కడ విషాద వాతావరణం నెలకొంది. రాజు మృతి పట్ల పలువురు దిగ్భ్రాంతి వ్యక్తం చేశారు.

# ఎల్‌నినో.. తాగునీటికే మొదటి ప్రాధాన్యం

అమరావతి: ఎల్‌నినో వల్ల ఏపీపై ప్రతికూల ప్రభావం పడుతోందని సీఎం చంద్రబాబు అన్నారు. రాష్ట్రంలో ఇప్పటికే 54శాతం లోటు వర్షపాతం నమోదైందని, జలాశయాల్లో గతేడాది 737 టీఎంసీల నీరు ఉంటే.. ఈసారి 530 టీఎంసీలే ఉందని తెలిపారు. ఎల్‌నినోపై జరిగిన చర్చలో నేతలకు ఆయన దిశానిర్దేశం చేశారు. భూగర్భ జలాలు కూడా గణనీయంగా తగ్గుతున్నాయని అన్నారు. "నెల్లూరు, తిరుపతి, కోనసీమ జిల్లాల్లో వేయాల్సిన దానికన్నా ఎక్కువగా పంటలు వేశారు. మార్కాపురం, పోలవరం, ప్రకాశం జిల్లాల్లో 12శాతం పంటలే వేశారు. ఉద్యాన పంటలు కూడా పెద్ద ఎత్తున సాగు చేస్తున్నారు. సంక్షోభం దృష్ట్యా తాగునీటికే మొదటి ప్రాధాన్యత ఇస్తాం. బోర్లు ఎండిపోయిన చోట తాగునీటి కొరత లేకుండా చూడాలి. ప్రతి ఎకరాన్నీ పీఎండీఎస్ విధానంలో సాగు చేసేలా చూడాలి. 32 రకాల విత్తనాలను పీఎండీఎస్ ద్వారా సాగు చేసేందుకు అవకాశం ఉంది. సాగునీటి ప్రాజెక్టులకు మా ప్రభుత్వమే ఎక్కువ ఖర్చు చేసింది. ఉచిత ఇసుక.. ఇతర రాష్ట్రాలకు వెళ్తే అడ్డుకోవాలి. ఏటా రూ.1000 కోట్ల ఆదాయం వదులుకొని ఉచిత ఇసుక ఇస్తున్నాం. వైకాపా పాలనలో జే బ్రాండ్ల వల్ల 30 వేల మంది ప్రాణాలు కోల్పోయారు. మద్యాన్ని ఎమ్మార్పీ కంటే ఎక్కువకు విక్రయించేందుకు వీల్లేదు. గొడ్డలి పార్టీ నేతల దుష్ప్రచారాన్ని ఎట్టి పరిస్థితుల్లోనూ ఉపేక్షించవద్దు. టీచర్లను బెదిరించే స్థాయికి గొడ్డలి పార్టీ మీడియా దారుణాలకు ఒడిగట్టింది. ఇలా బరితెగించే వారిని ఎట్టిపరిస్థితుల్లోనూ ఉపేక్షించ కూడదు" అని చంద్రబాబు అన్నారు.

## వైసీపీ నుంచి టీడీపీలోకి

# ఇంకా వస్తారు

ఆంధ్రప్రదేశ్ రాజకీయాల్లో మంగళవారం ఒక కీలక పరిణామం చోటుచేసుకుంది. వైసీపీ సీనియర్ నేత, మాజీ మంత్రి బొత్స సత్యనారాయణ మేనల్లుడు మజ్జి శ్రీనివాసరావు (చిన్న శ్రీను) తెలుగుదేశం పార్టీలో చేరారు. ఈ సందర్భంగా ఆయన చేసిన వ్యాఖ్యలు రాష్ట్ర రాజకీయాల్లో తీవ్ర చర్చకు దారితీశాయి. వైసీపీ నుంచి ఇంకా చాలామంది నేతలు టీడీపీలోకి రావడానికి సిద్ధంగా ఉన్నారని, త్వరలోనే మరిన్ని చేరికలు ఉంటాయని ఆయన సంచలన వ్యాఖ్యలు చేశారు. మంగళవారం నాడు అమరావతిలో ముఖ్యమంత్రి చంద్రబాబు సమక్షంలో చిన్న శ్రీను, ఆయన కుమార్తె సిరి సహస్ర టీడీపీ కండువా కప్పుకున్నారు. ఈ కార్యక్రమంలో విజయనగరం జిల్లా ఇన్‌చార్జ్ మంత్రి వంగలపూడి అనిత, జిల్లా మంత్రి కొండపల్లి శ్రీనివాస్, జిల్లా టీడీపీ అధ్యక్షుడు కిమిడి నాగార్జున, ఎంపీ అప్పలనాయుడు, ఎమ్మెల్యేలు బేబీనాయన, అదితి గజపతిరాజు, కళా వెంకట్రావు వంటి పలువురు ఉత్తరాంధ్రకు చెందిన సీనియర్ నేతలు పాల్గొన్నారు. ఈ సందర్భంగా చిన్న శ్రీను మాట్లాడుతూ.. రాష్ట్రంలో గత రెండేళ్లుగా అభివృద్ధి, సంక్షేమం జోడు గుర్రాల్లా పరుగుపెడుతున్నాయని అన్నారు. ముఖ్యంగా ఉత్తరాంధ్ర, విజయనగరం జిల్లా అభివృద్ధిని దృష్టిలో ఉంచుకునే తాను ఈ నిర్ణయం తీసుకున్నానని స్పష్టం చేశారు. "ముఖ్యమంత్రి చంద్రబాబు, నారా లోకేశ్ నాయకత్వంలో రాష్ట్రం అభివృద్ధి పథంలో దూసుకుపోతోంది. దేశంలోని ఇతర రాష్ట్రాలతో పోటీ పడుతూ ఏపీని ప్రథమ స్థానంలో నిలబెట్టే వారి ప్రయత్నంలో నేను కూడా భాగస్వామిని కావాలనుకుంటున్నాను. ఈ అభివృద్ధి యజ్ఞంలో పాలుపంచుకోవాలనే తపనతోనే టీడీపీలో చేరాను" అని వివరించారు. భోగాపురం విమానాశ్రయ ప్రారంభోత్సవానికి ముందు జగన్‌కు స్వాగతం పలికిన మీరు, ఇంత సడన్‌గా పార్టీ మారడానికి కారణమేమిటని విలేకరులు ప్రశ్నించగా.. గత రెండేళ్లుగా జరుగుతున్న అభివృద్ధి కార్యక్రమాల్లో భాగం కావాలనే ఆలోచనతోనే ఈ నిర్ణయం తీసుకున్నానని బదులిచ్చారు. "వైసీపీ నుంచి ఇంకా ఎవరైనా వస్తారా?" అన్న ప్రశ్నకు, "ఇంకా వస్తారు.. చాలామంది వస్తారు" అని ఆయన నొక్కి చెప్పడం రాజకీయంగా ప్రాధాన్యత సంతరించుకుంది. జిల్లాకు వెళ్లాక మరిన్ని విషయాలు పూర్తిస్థాయిలో వెల్లడిస్తానని తెలిపారు.



## వినాయక విగ్రహాలకు పోలీసుల అనుమతి తప్పనిసరి మధుసూదన్

**రొంపిచర్ల లిపెన్ పవర్లి సెప్టెంబర్ 8**

రొంపిచర్ల: వినాయక చవితి సందర్భంగా వినాయక విగ్రహాలను వీధులలో నిలిపేటప్పుడు పోలీసుల అనుమతి తప్పనిసరిగా తీసుకోవాలని రొంపిచర్ల ఎస్సై మధుసూదన్ అన్నారు. విగ్రహ కమిటీ సభ్యుల సమావేశంలో మాట్లాడారు. నిబంధనలు పాటిస్తూ ఎలాంటి అమాంసనీయ సంఘటనలు జరగకుండా చూడాలన్నారు. నిమజ్జనం కూడా ప్రశాంతంగా జరుపుకోవాలని సూచించారు. ప్రశాంతంగా నిర్వహిస్తామని సమావేశంలో పాల్గొన్న కమిటీ సభ్యులు ఎస్సైకి హామీ ఇచ్చారు.

పెన్ పవర్
రాయలసీమ
శ్రీ పొట్టి శ్రీరాములు నెల్లూరు జిల్లా | తిరుపతి | చిత్తూరు | వై.ఎస్.ఆర్. కడప

# పేద కుటుంబాలకు అండగా బొజ్జల బృందమ్మ

### - 15 మంది బాధితులకు
### రూ.22.01 లక్షల సీఎంఆర్ఎఫ్ ఆర్థిక సాయం పంపిణీ



**శ్రీకాళహస్తి, పెన్ పవర్, సెప్టెంబర్ 08:**

అనారోగ్యంతో బాధపడుతూ ఆర్థిక ఇబ్బందులు ఎదుర్కొంటున్న నిరుపేద కుటుంబాలకు అండగా నిలిచేలా శ్రీకాళహస్తి ఎమ్మెల్యే బొజ్జల సుధీర్ రెడ్డి మాతృమూర్తి శ్రీమతి బొజ్జల బృందమ్మ సేవా కార్యక్రమం చేపట్టారు. ముఖ్యమంత్రి సహాయనిధి (సీఎంఆర్ఎఫ్) ద్వారా మంజూరైన ఆర్థిక సహాయాన్ని పట్టణంలోని 15 మంది లబ్ధిదారులకు వారి ఇళ్ల వద్దకే వెళ్లి స్వయంగా చెక్కుల రూపంలో అందజేశారు. ఈ సందర్భంగా మొత్తం రూ. 22,01,238 విలువైన సీఎంఆర్ఎఫ్ చెక్కులను బాధిత కుటుంబాలకు పంపిణీ చేశారు. అనారోగ్య సమస్యలతో పాటు ఆర్థిక ఇబ్బందులు ఎదుర్కొంటున్న కుటుంబాలకు ముఖ్యమంత్రి సహాయనిధి ఎంతో తోడ్పాటునందిస్తుందని బొజ్జల బృందమ్మ పేర్కొన్నారు. లబ్ధిదారుల్లో కొందరికి వైద్య చికిత్స కోసం లక్షల రూపాయల మేర ఆర్థిక సహాయం అందగా, మరికొందరికి రూ. 30 వేల నుంచి రూ. 60 వేల వరకు చెక్కులు మంజూరయ్యాయి. అర్కాడు గోపి కుటుంబానికి రూ. 5 లక్షలు, కిషన్ గౌడ్ అతిరాల కుటుంబానికి రూ. 10 లక్షల ఆర్థిక సహాయం అందింది. "ఆపదలో ఉన్న కుటుంబాలకు ప్రభుత్వం అందించే సహాయాన్ని నేరుగా వారి ఇంటి వద్దకే అందించడం బాధ్యతగా భావిస్తున్నాం. కష్టకాలంలో బాధిత కుటుంబాలకు అండగా ఉంటాం" అని ఈ సందర్భంగా పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో తెలుగుదేశం పార్టీ నాయకులు, కూటమి కుటుంబ సభ్యులు, అభిమానులు, వార్డు సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

# నాగిరెడ్డి శ్రీనివాసులు రెడ్డి మృతికి

### మాజీ ఎమ్మెల్యే కిలివేటి సంజీవయ్య సంతాపం





**నాయుడుపేట: పెన్ పవర్, సెప్టెంబర్ 8**

నాయుడుపేట వైఎస్సార్ సీపీ సీనియర్ నాయకులు నాగిరెడ్డి ప్రవీణ్ రెడ్డి తండ్రి, నాగిరెడ్డి శ్రీనివాసులు రెడ్డి మృతి చెందిన విషయం తెలుసుకున్న సూళ్లూరుపేట మాజీ శాసనసభ్యులు కిలివేటి సంజీవయ్య మంగళవారం జువ్వలపాలెం సందర్శించారు. నాగిరెడ్డి శ్రీనివాసులు రెడ్డి పార్థివ దేహానికి పూలమాల వేసి ఘనంగా నివాళు లర్పించారు. అనంతరం కుటుంబ సభ్యులను పరామర్శించి తన ప్రగాఢ సానుభూతిని తెలియజేశారు. కుమారుడు నాగిరెడ్డి ప్రవీణ్ రెడ్డి గారిని ఓదార్చి, మనో ధైర్యంగా ఉండాలని అన్నారు విషాద సమయంలో ఆ కుటుంబానికి భగవంతుడు మనోధైర్యాన్ని ప్రసాదించాలని ప్రార్థించారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర కార్యదర్శి కామిరెడ్డి సత్యనారాయణ రెడ్డి గారు, రాష్ట్ర కార్యదర్శి తంబి రెడ్డి సుబ్రహ్మణ్యం రెడ్డి గారు, నాయుడుపేట మండల ప్రెసిడెంట్ కలికి మాధవరెడ్డి గారు, జిల్లా సెక్రటరీ మద్దాలి సోమశేఖర్ రెడ్డి గారు, దొరవారిసత్రం సీనియర్ నాయకులు వేణుంబాక మునిస్వామి నాయుడు గారు, ఓజిలి మండల అధ్యక్షులు పాదర్తి హర్నాథ్ రెడ్డి గారు, ఎంపీపీ ధనమ్మ గారు, రాష్ట్ర కళాకారుల సెక్రటరీ కటకం జయరామయ్య గారు, దొరవారిసత్రం మండల అధ్యక్షులు రాహుల్ రెడ్డి గారు, కన్మని గారు, మాజీ కౌన్సిలర్లు దువ్వూరు నారాయణరెడ్డి గారు, అశోక్ గారు, అనిల్ రెడ్డి గారు, వంశీ గారు తదితర నాయకులు పాల్గొని నాగిరెడ్డి శ్రీనివాసులు రెడ్డి గారికి నివాళులర్పించారు.

# పదో తరగతిపై ప్రత్యేక దృష్టి.. ప్రతి పాఠశాలలో 100% ఉత్తీర్ణతే లక్ష్యం

### మార్చి 2027 పరీక్షలకు ఇప్పటి నుంచే కార్యాచరణ..
### ఉపాధ్యాయులకు డీఈఓ కె.వి.ఎన్. కుమార్ దిశానిర్దేశం



**శ్రీకాళహస్తి, పెన్ పవర్, సెప్టెంబర్ 08:**

మార్చి 2027లో నిర్వహించనున్న పదో తరగతి పబ్లిక్ పరీక్షల్లో ప్రతి పాఠశాల నుంచి నూరు శాతం ఉత్తీర్ణత సాధించడమే లక్ష్యంగా ఉపాధ్యాయులు సమష్టిగా కృషి చేయాలని తిరుపతి జిల్లా విద్యాశాఖ అధికారి కె.వి.ఎన్. కుమార్ పిలుపునిచ్చారు. విద్యార్థులపై ప్రత్యేక శ్రద్ధ కనబరచి, ప్రతి సబ్జెక్టులో మెరుగైన మార్కులు సాధించేలా అవసరమైన అవగాహన, శిక్షణ అందించాలని సూచించారు. మంగళవారం శ్రీకాళహస్తి పట్టణంలోని బాలుర ఉన్నత పాఠశాలలో సబ్జెక్టు వారీగా ఉపాధ్యాయులకు శిక్షణ కార్యక్రమం నిర్వహించారు. వరదయ్యపాలెం, బి.ఎన్. కండ్రిగ, శ్రీకాళహస్తి, తొట్టంబేడు, కె.వి.బి.పురం మండలాలకు చెందిన ఉపాధ్యాయులు ఈ శిక్షణలో పాల్గొన్నారు.

<u>మిషన్ మార్చి2027"పై అవగాహన</u>

పదో తరగతి విద్యార్థులు మెరుగైన ఫలితాలు సాధించేందుకు అనుసరించాల్సిన బోధనా పద్ధతులు, బ్లూప్రింట్, పరీక్షల విధానం, సబ్జెక్టుల వారీగా మార్కుల సాధనకు మెలకువలు, విద్యార్థులపై ప్రత్యేక దృష్టి వంటి అంశాలపై ఉపాధ్యాయులకు అవగాహన కల్పించారు.

వెనుకబడిన విద్యార్థులను గుర్తించి వారికి ప్రత్యేక బోధన అందించడంతో పాటు, ప్రతిభావంతులైన విద్యార్థులను మరింతగా ప్రోత్సహించాలని సూచించారు. ప్రతి విద్యార్థి పరీక్షకు ఆత్మవిశ్వాసంతో సిద్ధమయ్యేలా ఉపాధ్యాయులు మార్గనిర్దేశం చేయాలని డీఈఓ తెలిపారు.

ఈ కార్యక్రమంలో శ్రీకాళహస్తి విద్యాశాఖ అధికారి బాలయ్య, బాలుర ఉన్నత పాఠశాల ప్రధానోపాధ్యాయులు తీగల వెంకటయ్య తదితరులు పాల్గొన్నారు.

# రొంపిచర్లలో వేసవిని తలపిస్తున్న ఎండలు.



**రొంపిచర్ల పెన్ పవర్ సెప్టెంబర్ 8**

రొంపిచర్ల మండలంలో వారం రోజులుగా ఎండ తీవ్రత విపరీతంగా ఉంది. ఎండలు వేసవిని తలపిస్తున్నాయని ప్రజలు చర్చించుకుంటున్నారు. వర్షాధారంతో వేసిన వేరుశెనగ పంట దెబ్బతింటుంది. బోర్లలో కూడా నీళ్లు అడుగంటి పోతున్నాయి. రైతులు పంటలను రక్షించుకునేందుకు బోర్లు వేసుకుంటున్నారు. ఎండ ఉక్కపోతలతో ప్రజలు అల్లాడుతున్నారు. పశుగ్రాసానికి ఇబ్బంది పడుతూ బయట ప్రాంతాల నుంచి కొనుగోలు చేస్తున్నారు.

# రహదారి నియమాలు పాటించండి.. సురక్షిత ప్రయాణమే లక్ష్యం!

### - అతివేగం, మద్యం సేవించి డ్రైవింగ్‌తోనే ఎక్కువ ప్రమాదాలు
### - మోటార్ వెహికల్ ఇన్‌స్పెక్టర్ దామోదర్ నాయుడు




**శ్రీకాళహస్తి,పెన్ పవర్,సెప్టెంబర్ 08:**

రహదారులపై ప్రయాణించే ప్రతి ఒక్కరూ ట్రాఫిక్ నిబంధనలు తప్పనిసరిగా పాటించి ప్రమాదాలను నివారించాలని మోటార్ వెహికల్ ఇన్‌స్పెక్టర్ దామోదర్ నాయుడు సూచించారు. మంగళవారం శ్రీకాళహస్తిలోని ఎస్‌వీఏ ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో రోటరీ క్లబ్ ఆధ్వర్యంలో "రోడ్డు భద్రత" అంశంపై అవగాహన సదస్సు నిర్వహించారు. ముఖ్య అతిథిగా పాల్గొన్న దామోదర్ నాయుడు విద్యార్థులను ఉద్దేశించి మాట్లాడుతూ.. అతివేగం, హెల్మెట్‌సీట్‌బెల్ట్ వినియోగించకపోవడం, మద్యం సేవించి వాహనాలు నడపడం, డ్రైవింగ్ సమయంలో సెల్‌ఫోన్ వినియోగించడం, అపసవ్య దిశలో ప్రయాణించడం వంటి నిర్లక్ష్యాలే అనేక రోడ్డు ప్రమాదాలకు కారణమవుతున్నాయని తెలిపారు. అలాగే దూర ప్రయాణాల్లో తగిన విశ్రాంతి లేకుండా వాహనాలు నడపడం, డ్రైవింగ్ లైసెన్స్ లేని మైనర్లు వాహనాలు నడపడం వంటి చర్యలకు దూరంగా ఉండాలని సూచించారు. "మన కోసం ఇంట్లో తల్లిదండ్రులు, కుటుంబ సభ్యులు ఎదురుచూస్తున్నారు. వారి గురించి ఆలోచించి ప్రతి ఒక్కరూ బాధ్యతగా వాహనాలు నడపాలి" అని విద్యార్థులకు సూచించారు. కళాశాల ఇన్‌చార్జి ప్రిన్సిపాల్ డాక్టర్ మన్యం నరసింహులు మాట్లాడుతూ.. విద్యార్థులు రహదారి భద్రతా నియమాలపై అవగాహన పెంచుకుని, వాటిని తమ కుటుంబ సభ్యులు, బంధువులు, స్నేహితులకు తెలియజేయాలని కోరారు. అనంతరం మోటార్ వెహికల్ ఇన్‌స్పెక్టర్ దామోదర్ నాయుడును కళాశాల అధ్యాపకులు, రోటరీ క్లబ్ ప్రతినిధులు శాలువాతో సత్కరించారు. ఈ కార్యక్రమంలో రోటరీ క్లబ్ అధ్యక్షురాలు ప్రమీల, ప్రధాన కార్యదర్శి మ్యాగీ క్లారా, సభ్యులు జంగారెడ్డి, కండ్రిక ఉమా, అధ్యాపకులు డాక్టర్ బాపనయ్య, డాక్టర్ వి. వాసవి, డాక్టర్ పి. గాయత్రి, డాక్టర్ పి. వేణుగోపాల్, టి. నరసింహులు, డాక్టర్ సతీష్ కుమార్, డాక్టర్ జి. హెన్నా తదితరులు, విద్యార్థినీ విద్యార్థులు పాల్గొన్నారు.

# కరకంబాడిలో వైభవంగా కట్ట పుట్టాలమ్మ జాతర

### - విశ్వశ్రేయస్సు కోసం అమ్మవారికి ప్రత్యేక పూజలు
### - జనసేన నాయకుడు దండి నరేంద్ర





**రేణిగుంట,పెన్ పవర్,సెప్టెంబరు08:**

రేణిగుంట మండలం కరకంబాడిలో శ్రీ శ్రీ శ్రీ కట్ట పుట్టాలమ్మ అమ్మవారి జాతర వైభవంగా ప్రారంభమైంది. సెప్టెంబర్ 8, 9 తేదీల్లో నిర్వహిస్తున్న జాతర సందర్భంగా కరకంబాడి జనసేన నాయకుల ప్రత్యేక ఆహ్వానం మేరకు జనసేన నాయకుడు దండి నరేంద్ర అమ్మవారి ఆలయాన్ని సందర్శించి ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా జనసేన అధినేత పవన్ కళ్యాణ్, రైతులు, సామాన్య ప్రజలు, పక్షులు, జంతువులు, పర్యావరణం క్షేమంగా ఉండాలని అమ్మవారిని ప్రార్థించినట్లు దండి నరేంద్ర తెలిపారు. జాతర సందర్భంగా ఆలయాన్ని అందంగా పుష్పాలతో అలంకరించడం, భక్తులకు స్వాగత ఏర్పాట్లు చేయడం ఆకట్టుకున్నాయని ఆయన ప్రశంసించారు. భారీ సంఖ్యలో భక్తులు తరలిరావడంతో ఆలయ ప్రాంగణం భక్తిశ్రద్ధలతో కళకళలాడింది. ఈ కార్యక్రమంలో రేణిగుంట మండల అధ్యక్షులు చిన్నతోటి నాగరాజు, టౌన్ అధ్యక్షురాలు ఆకుల భాగ్యలక్ష్మి, మాజీ వార్డు సభ్యులు భాషా, ఐటీ కోఆర్డినేటర్ దీనదయాల్, నియోజకవర్గ నాయకులు శ్రీనివాసమూర్తి, త్యాగరాజు, సతీష్, మురగ, తిలక్, వెంకటేష్, సలీం, మునికృష్ణ, లోకేష్, చంద్ర, మధు, నవీన్, సుబ్బు, దివాకర్ తదితరులు పాల్గొన్నారు.

# రహదారి నియమాలు పాటిస్తేనే సురక్షిత ప్రయాణం

### – "మన కోసం ఇంట్లో తల్లిదండ్రులు ఎదురుచూస్తున్నారు.. జాగ్రత్తగా వాహనాలు నడపండి" ఎంవీఐ దామోదర్ నాయుడు

**శ్రీకాళహస్తి,పెన్ పవర్ ,సెప్టెంబర్ 08:**



రహదారిపై ప్రయాణం ప్రతి ఒక్కరి జీవితంలో అనివార్యమైన భాగమని, అయితే ప్రయాణ సమయంలో భద్రతా నియమాలను తప్పనిసరిగా పాటించినప్పుడే ప్రమాదాలను నివారించవచ్చని మోటార్ వెహికల్ ఇన్‌స్పెక్టర్ దామోదర్ నాయుడు అన్నారు. శ్రీకాళహస్తిలోని ఎస్‌వీఏ ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో మంగళవారం రోటరీ క్లబ్ ఆధ్వర్యంలో "రోడ్డు భద్రత" అంశంపై అవగాహన సదస్సు నిర్వహించారు. ఈ సందర్భంగా ముఖ్య అతిథిగా పాల్గొన్న ఎంవీఐ దామోదర్ నాయుడు విద్యార్థులను ఉద్దేశించి మాట్లాడుతూ అతివేగం, హెల్మెట్‌సీట్‌బెల్ట్ ధరించకపోవడం, మద్యం సేవించి వాహనాలు నడపడం, డ్రైవింగ్ సమయంలో సెల్‌ఫోన్ వినియోగం, అపసవ్య దిశలో ప్రయాణించడం, నిద్రలేకుండా దూర ప్రయాణాలు చేయడం, మైనర్లు డ్రైవింగ్ చేయడం వంటి కారణాలతో రోడ్డు ప్రమాదాలు ఎక్కువగా జరుగుతున్నాయని ఆవేదన వ్యక్తం చేశారు.

<u>ఒక్క క్షణం నిర్లక్ష్యం.. జీవితాంతం బాధ"</u>

వాహనం నడిపే ప్రతి ఒక్కరూ రహదారి నియమాలను తప్పక పాటించాలని, కుటుంబ సభ్యులను దృష్టిలో ఉంచుకుని బాధ్యతాయుతంగా డ్రైవింగ్ చేయాలని సూచించారు. "మన కోసం ఇంట్లో తల్లిదండ్రులు ఎదురుచూస్తున్నారనే విషయాన్ని ఎప్పుడూ మరువకండి" అంటూ విద్యార్థులకు హితవు పలికారు. కళాశాల ఇన్‌చార్జి ప్రిన్సిపాల్ డాక్టర్ మన్యం నరసింహులు మాట్లాడుతూ విద్యార్థులు రహదారి భద్రతపై అవగాహన పెంచుకోవడంతో పాటు తమ కుటుంబ సభ్యులు, బంధువులు, మిత్రులకు కూడా ట్రాఫిక్ నియమాలపై అవగాహన కల్పించాలని కోరారు. కార్యక్రమం అనంతరం ఎంవీఐ దామోదర్ నాయుడును కళాశాల అధ్యాపకులు, రోటరీ క్లబ్ ప్రతినిధులు శాలువాతో ఘనంగా సత్కరించారు. ఈ కార్యక్రమంలో రోటరీ క్లబ్ అధ్యక్షురాలు ప్రమీల, ప్రధాన కార్యదర్శి మ్యాగీ క్లారా, సభ్యులు జంగారెడ్డి, కండ్రిక ఉమా, కళాశాల అధ్యాపకులు డాక్టర్ బాపనయ్య, డాక్టర్ వి. వాసవి, డాక్టర్ పి. గాయత్రి, డాక్టర్ పి. వేణుగోపాల్, టి. నరసింహులు, డాక్టర్ సతీష్ కుమార్, డాక్టర్ జి. హెన్నా తదితరులు, విద్యార్థినీ విద్యార్థులు పాల్గొన్నారు.

# గ్లోబల్ ఎన్ఆర్ఐ టీడీపీ అధ్యక్షుడిగా డాక్టర్ రాజా నియామకం

## ప్రపంచవ్యాప్తంగా టీడీపీ ఎన్ఆర్ఐ నెట్‌వర్క్ బలోపేతానికి కీలక అడుగు



**శ్రీకాళహస్తి,పెన్ పవర్ ,సెప్టెంబర్ 08:** తెలుగుదేశం పార్టీ ప్రపంచవ్యాప్తంగా తన ఎన్ఆర్ఐ నెట్‌వర్క్‌ను మరింత బలోపేతం చేసే దిశగా కీలక నిర్ణయం తీసుకుంది. అమెరికాకు చెందిన డాక్టర్ రాజాను గ్లోబల్ ఎన్ఆర్ఐ టీడీపీ అధ్యక్షుడిగా నియమించింది. పార్టీ జాతీయ అధ్యక్షుడు, ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు ఆదేశాల మేరకు ఈ నియామకం జరిగినట్లు పార్టీ వర్గాలు వెల్లడించాయి.ఈ సందర్భంగా విజయవాడలోని టీడీపీ కార్యాలయంలో డాక్టర్ రాజాను మర్యాదపూర్వకంగా కలిసి శుభాకాంక్షలు తెలిపారు. ప్రపంచవ్యాప్తంగా ఉన్న టీడీపీ అభిమానులు, ఎన్ఆర్ఐలను పార్టీతో మరింత అనుసంధానం చేయడంలో డాక్టర్ రాజా నాయకత్వం కీలకంగా నిలుస్తుందనే ఆశాభావం వ్యక్తమైంది.ప్రపంచ వేదికపై టీడీపీకి మరింత బలం చేకూర్చేలా ఎన్ఆర్ఐ విభాగాన్ని సమన్వయం చేయడమే లక్ష్యంగా ఈ నియామకం ప్రాధాన్యత సంతరించుకుంది.

# స్థానిక ఎన్నికలకు జనసేన సమరశంఖం!

- క్షేత్రస్థాయిలో పార్టీ బలోపేతమే లక్ష్యం.. ప్రతి గ్రామంలో జనసేన జెండా ఎగరేయాలి
- తిరుపతిలో పత్సమట్ల ధర్మరాజుతో కొట్టే సాయి ప్రసాద్ భేటీ



**తిరుపతి,పెన్ పవర్,సెప్టెంబర్ 08:** రాబోయే స్థానిక సంస్థల ఎన్నికలను సమర్థవంతంగా ఎదుర్కొనేందుకు జనసేన పార్టీ క్షేత్రస్థాయిలో సంస్థాగత బలోపేతంపై దృష్టి సారించింది. ఇందులో భాగంగా జనసేన పార్టీ తిరుపతి, చిత్తూరు జిల్లాల ఎన్నికల సమాయత్త కమిటీ సమన్వయకర్త పత్సమట్ల ధర్మరాజును జనసేన పార్టీ చైర్మన్ కొట్టే సాయి ప్రసాద్ తిరుపతిలో మర్యాదపూర్వకంగా కలిశారు.ఈ సందర్భంగా రాబోయే స్థానిక సంస్థల ఎన్నికల నేపథ్యంలో పార్టీ సంస్థాగత బలోపేతం, ఎన్నికల సమాయత్తం, క్షేత్రస్థాయిలో చేపట్టాల్సిన కార్యక్రమాలు తదితర అంశాలపై విస్తృతంగా చర్చించారు. ప్రతి గ్రామం, ప్రతి మండలం, ప్రతి కార్యకర్తను సమన్వయం చేసుకుంటూ జనసేనను మరింత బలోపేతం చేయాలని నిర్ణయించారు.ఎన్నికలను సమర్థవంతంగా ఎదుర్కొనేందుకు అవసరమైన కార్యాచరణ, పార్టీ శ్రేణులను సమన్వయం చేయడం, ప్రజల్లో జనసేన సిద్ధాంతాలను మరింత విస్తృతంగా తీసుకెళ్లడంపై ప్రధానంగా చర్చ సాగింది.అలాగే జనసేన పార్టీ అధినేత పవన్ కళ్యాణ్ ఆశయాలను ప్రజల్లోకి మరింత బలంగా తీసుకెళ్లేందుకు నాయకులు, కార్యకర్తలు సమష్టిగా కృషి చేయాలని ఈ సందర్భంగా పేర్కొన్నారు.ఈ సమావేశంలో జనసేన పార్టీ నాయకులు కుమార్, పర్వతాల హరికృష్ణ, ఢిల్లీ బాబు తదితరులు పాల్గొన్నారు.

# ఎన్టీఆర్ భరోసా కొత్త పెన్షన్లకు దరఖాస్తుల ఆహ్వానం

## సెప్టెంబర్ 16లోపు దరఖాస్తు చేసుకోవాలి

### : టీడీపీ రాష్ట్ర కార్యదర్శి ఎం. సుబ్బయ్య




**శ్రీకాళహస్తి, పెన్ పవర్, సెప్టెంబర్ 08:** ఎన్టీఆర్ భరోసా పెన్షన్ పథకం ద్వారా కొత్తగా పెన్షన్ పొందేందుకు అర్హులైన వారు దరఖాస్తు చేసుకోవాలని తెలుగుదేశం పార్టీ రాష్ట్ర కార్యదర్శి, రాష్ట్ర గిరిజన సలహా మండలి సభ్యులు యం. సుబ్బయ్య కోరారు.
శ్రీకాళహస్తి నియోజకవర్గ శాసనసభ్యులు బొజ్జల వెంకట సుధీర్ రెడ్డి ఆదేశాల మేరకు 2026 సెప్టెంబర్ 7 నుంచి 16వ తేదీ లోపు కొత్త పెన్షన్ల కోసం దరఖాస్తులు స్వీకరించనున్నట్లు తెలిపారు. అర్హులైన వారికి టీడీపీ శ్రేణుల సహకారం నియోజకవర్గంలోని తెలుగుదేశం పార్టీ నాయకులు, కార్యకర్తలు తమ గ్రామాలు, వార్డుల పరిధిలోని వృద్ధులు, వితంతువులు, వికలాంగులు తదితర అర్హులను గుర్తించి, వారి పెన్షన్ దరఖాస్తులను సంబంధిత గ్రామ, వార్డు సచివాలయాల్లో అందజేసేలా సహకరించాలని సుబ్బయ్య సూచించారు.అర్హులైన ప్రతి ఒక్కరికీ ప్రభుత్వ సంక్షేమ పథకాలు అందేలా టీడీపీ శ్రేణులు క్షేత్రస్థాయిలో చొరవ చూపాలి” అని ఆయన కోరారు.

# వినాయక మండపాలకు పోలీసు అనుమతి తప్పనిసరి



**కొండాపురం పెన్ పవన్ సెప్టెంబర్ 8.** కొండాపురం మండలం వినాయక చవితి సందర్భంగా మండపాలు ఏర్పాటు చేసి విగ్రహాలు ప్రతిష్టించే వారు తప్పనిసరిగా ముందస్తు పోలీసు అనుమతి తీసుకోవాలని ఎస్సై కాసుల శ్రీనివాసులు గారు సూచించారు. ఉత్సవ కమిటీలు ఉచిత ఘనేషుస్తావ్ ఆన్‌లైన్‌లో దరఖాస్తు చేసుకోవాలని తెలిపారు. మండపాల ఏర్పాటుకు స్థల యజమాని, పంచాయతీ అనుమతులతో పాటు ఫైర్, విద్యుత్ శాఖల నిబంధనలు పాటించాలన్నారు. రహదారులు, ట్రాఫిక్‌కు ఇబ్బంది కలిగించకూడదని సూచించారు. లౌడ్‌స్పీకర్లు ఉదయం 6 నుంచి రాత్రి 10 గంటల వరకు మాత్రమే వినియోగించాలని, డీజేలు, సామగ్రి నిషేధమన్నారు. నిమజ్జన సమయంలో మద్యం, మత్తు పదార్థాలు సేవిస్తే కఠిన చర్యలు తప్పవన్నారుకొండాపురం మండలం వినాయక చవితి సందర్భంగా మండపాలు ఏర్పాటు చేసి విగ్రహాలు ప్రతిష్టించే వారు తప్పనిసరిగా ముందస్తు పోలీసు అనుమతి తీసుకోవాలని ఎస్సై కాసుల శ్రీనివాసులు గారు సూచించారు. ఉత్సవ కమిటీలు ఉచిత ఘనేషుస్తావ్ ఆన్‌లైన్‌లో దరఖాస్తు చేసుకోవాలని తెలిపారు. మండపాల ఏర్పాటుకు స్థల యజమాని, పంచాయతీ అనుమతులతో పాటు ఫైర్, విద్యుత్ శాఖల నిబంధనలు పాటించాలన్నారు. రహదారులు, ట్రాఫిక్‌కు ఇబ్బంది కలిగించకూడదని సూచించారు. లౌడ్‌స్పీకర్లు ఉదయం 6 నుంచి రాత్రి 10 గంటల వరకు మాత్రమే వినియోగించాలని, డీజేలు, సామగ్రి నిషేధమన్నారు. నిమజ్జన సమయంలో మద్యం, మత్తు పదార్థాలు సేవిస్తే కఠిన చర్యలు తప్పవన్నారు.

# ఎన్ఆర్ఐ టీడీపీ సెంట్రల్ కమిటీ వైస్ ప్రెసిడెంట్‌గా గూడూరుకు చెందిన రషీదా బేగం షేక్

## - మంగళగిరిలో నేడు ప్రమాణ స్వీకారోత్సవం

**గూడూరు, పెన్ పవర్,సెప్టెంబర్ 08:** నెల్లూరు జిల్లా గూడూరుకు చెందిన షేక్ రషీదా బేగం ఎన్ఆర్ఐ తెలుగు దేశం పార్టీ సెంట్రల్ కమిటీ వైస్ ప్రెసిడెంట్‌గా నియమితులైన విషయం తెలిసిందే. ఎన్ఆర్ఐ టీడీపీ సెంట్రల్ కమిటీ అధ్యక్షులు డా. పిల్లి గురురాజా నాయకత్వంలో ప్రపంచవ్యాప్తంగా ఎన్ఆర్ఐ టీడీపీ కార్యకలాపాలను మరింత సమర్థవంతంగా సమన్వయం చేసేందుకు ఈ సెంట్రల్ కమిటీ పనిచేస్తోంది. ఈ కమిటీలో వైస్ ప్రెసిడెంట్‌గా రషీదా బేగం షేక్‌కు బాధ్యతలు అప్పగించడం పట్ల గూడూరు ప్రాంతానికి చెందిన టీడీపీ అభిమానులు, నాయకులు, కార్యకర్తలు హర్షం వ్యక్తం చేస్తున్నారు.మంగళగిరిలో సెప్టెంబర్ 7న ప్రత్యేక సమావేశం నిర్వహించారు. ఈ సమావేశంలో ఎన్ఆర్ఐ టీడీపీ నాయకులు, కార్యకర్తలు, మహిళా నాయకులు అభిమానులు పాల్గొని రషీదా బేగం షేక్‌కు అభినందనలు తెలిపారు. పార్టీ భవిష్యత్ కార్యక్రమాల ప్రణాళిక, ప్రపంచవ్యాప్తంగా ఉన్న ప్రవాసాంధ్రులతో మరింత సమన్వయం, పార్టీ కార్యక్రమాలను విస్తృతంగా నిర్వహించడం, వాటి అమలు తదితర అంశాలపై సమావేశంలో చర్చించారు.
రషీదా బేగం షేక్ ఇటీవల టీడీపీ జాతీయ అధ్యక్షులు, ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడుని కలిసి పార్టీ కార్యక్రమాలు, ఎన్ఆర్ఐ టీడీపీ కార్యకలాపాలపై చర్చించారు.

**అప్పగించిన బాధ్యతను అంకితభావంతో నిర్వహిస్తా.. : రషీదా బేగం షేక్**

ఎన్ఆర్ఐ టీడీపీ సెంట్రల్ కమిటీ వైస్ ప్రెసిడెంట్‌గా తనకు అప్పగించిన బాధ్యతను అంకితభావంతో నిర్వర్తిస్తూ, ప్రపంచవ్యాప్తంగా ఉన్న ప్రవాసాంధ్రులతో సమన్వయం చేసుకుంటూ పార్టీ బలోపేతానికి కృషి చేస్తానని రషీదా బేగం షేక్ తెలిపారు. ఎన్ఆర్ఐ టీడీపీ సెంట్రల్ కమిటీ ప్రమాణ స్వీకార కార్యక్రమం సెప్టెంబర్ 9, మంగళగిరిలోని టీడీపీ కేంద్ర కార్యాలయంలో నిర్వహించనున్నారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా నారా చంద్రబాబు నాయుడు, టీడీపీ జాతీయ వర్కింగ్ ప్రెసిడెంట్, మంత్రి నారా లోకేష్ తో పాటు పలువురు మంత్రులు హాజరుకానున్నారు.

**సీఎం చంద్రబాబు, మంత్రి లోకేష్ బాబు, ఎమ్మెల్యే సునీల్ కుమార్ కు గూడూరు మైనారిటీల కృతజ్ఞతలు**

గూడూరు పట్టణానికి చెందిన రషీదా బేగం అనేక ఏళ్లుగా కువైట్ లో ఉంటున్నారు. టీడీపీలో చురుగ్గా గతంలో పనిచేసిన అన్వర్ కు సోదరి అయిన రషీదా బేగంకు టీడీపీ సెంట్రల్ కమిటీ వైస్ ప్రెసిడెంట్‌గా అవకాశం కల్పించడంతో పట్టణ, నియోజకవర్గ మైనారిటీలు హర్షం వ్యక్తం చేస్తున్నారు. ఒక మహిళ అందులోనూ మైనారిటీ సామాజిక వర్గం నుండి వచ్చిన మహిళకు ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు గౌరవ ప్రదమైన బాధ్యతలు అప్పగించడంతో ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు, విద్యాశాఖ మంత్రి లోకేష్ బాబు, టీడీపీ రాష్ట్ర అధ్యక్షులు పల్లా శ్రీనివాసులు, కేంద్ర సమాచార శాఖ మంత్రి పెమ్మసాని చంద్రశేఖర్, ఎన్ఆర్ఐ వర్కింగ్ ప్రెసిడెంట్ పిల్లి గురురాజాలతో పాటు స్థానిక శాసన సభ్యులు, టీడీపీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి పాశిం సునీల్ కుమార్ కు కృతజ్ఞతలు తెలుపుతున్నారు.

# జిల్లా స్థాయి రాజకీయ శిక్షణా తరగతులను జయప్రదం చేయాలి

## ఏఐటీయూసీ జిల్లా అధ్యక్షులు కొమ్మి నారాయణ పిలుపు

**గూడూరు, పెన్ పవర్, సెప్టెంబర్,08:** నెల్లూరులో ఈ నెల 10, 11, 12 తేదీల్లో నిర్వహించనున్న ఏఐటీయూసీ రాజకీయ శిక్షణా తరగతులను జయప్రదం చేయాలని ఆ యూనియన్ జిల్లా అధ్యక్షుడు కొమ్మి నారాయణ పిలుపునిచ్చారు. మంగళవారం గూడూరులోని సీపీఐ కార్యాలయంలో నిర్వహించిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు. ఈ నెల 10 నుండి 12 వ తేదీ వరకూ మూడు రోజులపాటు నెల్లూరులోని జెట్టి శేషారెడ్డి విజ్ఞాన కేంద్రంలో ఏఐటీయూసీ రాజకీయ శిక్షణా తరగతులు నిర్వహిస్తున్నట్లు తెలిపారు. 10వ తేదీ
ఉదయం
మార్క్సిస్టు తత్వశాస్త్రం అంటే ఏమిటి అనే అంశంపై చలసాని రామారావు అవగాహన కల్పించనున్నట్లు తెలిపారు. అలాగే మధ్యాహ్నం రాజకీయ అర్థశాస్త్రం అంటే ఏమిటి అనే అంశంపై రాధా కృష్ణమూర్తి,
సాయంత్రం 4.30 గంటలకు కులం..వర్గం, వర్గ పోరాటాలు సామాజిక న్యాయం అనే అంశంపై కే. రాజశేఖర్ ప్రసంగించునున్నట్లు తెలిపారు. అదేవిధంగా 11వ తేదీన ఉదయం భారతదేశ చరిత్ర- సంస్కృతి, నేటి పాలకుల వక్రీకరణ,





భారతదేశ కార్మిక
కమ్యూనిస్టు ఉద్యమాల చరిత్ర ను డీ. సోమసుందర్, ఆర్. రవీంద్రనాద్ లు అవగాహన కల్పించనున్నట్లు తెలిపారు.
మధ్యాహ్నం 2.30 గంటలకు విప్లవ పార్టీ నిర్మాణ ఆవశ్యకత, కార్మిక రంగంలో పార్టీ నిర్మాణం ఎలా అనే అంశంపై జీవీఎస్. సత్యనారాయణ మూర్తి,
సాయంత్రం అసంఘటిత రంగ సమస్యలు,
సామాజిక భద్రత చట్టాలు- వాటి అమలు తీరుతన్నులు అంశంపై ఎస్. వెంకట సుబ్బయ్య అవగాహన కల్పించనున్నట్లు తెలిపారు. కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాల పథకాలు వాటి అమలు, ఏఐటీయూసీ సంఘాల నిర్మాణం మన కర్తవ్యం అంశాలపై ఎల్. నాగ సుబ్బారెడ్డి,
12వ తేదీ ఉదయం
9.30 గంటలకు కార్మిక చట్టాల రద్దు లేబర్ కోడ్ అమలు, కార్మికుల సామాజిక భద్రతా ఆవశ్యకత పై బీవీవీ. కొండల్ రావు, 11.30 గంటలకు నేటి జాతీయ, రాష్ట్ర రాజకీయ పరిస్థితులు, మన కర్తవ్యాలు అనే అంశంపై సిపిఐ రాష్ట్ర కార్యదర్శి గుజ్జల ఈశ్వరయ్య, మధ్యాహ్నం కార్మిక సమస్యలు, న్యాయపోరాటాలు.పరిష్కార మార్గాలు అనే అంశంపై జే. రాజా రెడ్డి, సాయంత్రం నేటి పరిస్థితులలో బలమైన కార్మిక సంఘం (ఏఐటీయూసీ) నిర్మాణం - పని విధానం -భవిష్యత్తు కార్యక్రమాలపై వెంకట సుబ్బయ్య ప్రసంగిస్తారు. సాయంత్రం 4.30 గంటలకు చర్చలతో రాజకీయ శిక్షణా తరగతులు ముగిస్తాయన్నారు. ప్రతి ఒక్కరూ రాజకీయ, సామాజిక అవగాహనను పెంపొందించుకునేందుకు తప్పనిసరిగా శిక్షణా తరగతులకు హాజరు కావాలని కోరారు. ఈ సమావేశంలో సిపిఐ సీనియర్ నాయకులు సీవీఆర్. కుమార్, నియోజకవర్గ కార్యదర్శి జీ. శశి కుమార్, నియోజకవర్గ సహాయ కార్యదర్శి షేక్ జమాలుల్లా, ఏఐఎస్ఎఫ్ పట్టణ కార్యదర్శి సయ్యద్ రిజ్వాన్ తదితరులు పాల్గొన్నారు.

# పీహెచ్‌సీలో వైద్య సేవలపై ఆరా

## - ప్రజలకు నాణ్యమైన వైద్యం అందించడమే లక్ష్యం: గాలి మురళి నాయుడు

**తొట్టంబేడు,పెన్ పవర్, సెప్టెంబర్ 08:** ప్రజలకు అందుతున్న వైద్య సేవల నాణ్యతను తెలుసుకునేందుకు తొట్టంబేడు మండల మాజీ తెలుగుదేశం పార్టీ అధ్యక్షులు గాలి మురళి నాయుడు మంగళవారం తొట్టంబేడు ప్రాథమిక ఆరోగ్య కేంద్రాన్ని (పీహెచ్‌సీ) సందర్శించారు.ఈ సందర్భంగా ఆసుపత్రి వైద్యాధికారి డాక్టర్ సాయిపూజతో మాట్లాడి పీహెచ్‌సీలో అందుతున్న వైద్య సేవలు, ఓపీఇన్‌పేషెంట్ సేవలు, మందుల లభ్యత, వైద్య పరీక్షలు, రోగులకు కల్పిస్తున్న మౌలిక సదుపాయాలపై వివరాలు అడిగి తెలుసుకున్నారు. అనంతరం ఆసుపత్రిలోని వివిధ విభాగాలను పరిశీలించి రోగుల సంరక్షణకు తీసుకుంటున్న చర్యలపై ఆరా తీశారు.అలాగే స్టాఫ్ నర్స్ రేఖ గాలి మురళి నాయుడికి బీపీ పరీక్ష నిర్వహించి, ఆరోగ్య



పరిరక్షణకు పాటించాల్సిన నియమాలను వివరించారు. ప్రజలకు అందిస్తున్న సేవలను ఆయన అభినందించారు.ఈ సందర్భంగా గాలి మురళి నాయుడు మాట్లాడుతూ శ్రీకాళహస్తి నియోజకవర్గ ఎమ్మెల్యే బొజ్జల వెంకట సుధీర్ రెడ్డి ప్రజలకు ఎల్లవేళలా అందుబాటులో ఉంటూ సమస్యల పరిష్కారానికి కృషి చేస్తున్నారని తెలిపారు. పేద, మధ్యతరగతి ప్రజలకు ప్రభుత్వ ఆసుపత్రులే




ప్రధాన ఆధారమని, వారికి మెరుగైన వైద్యం అందించడంలో వైద్య సిబ్బంది మరింత బాధ్యతతో పనిచేయాలని సూచించారు.ప్రజల ఆరోగ్య భద్రతే ప్రధాన లక్ష్యంగా వైద్య సేవలను మరింత బలోపేతం చేయాల్సిన అవసరం ఉందని గాలి మురళి నాయుడు పేర్కొన్నారు. పీహెచ్‌సీలో అందుబాటులో ఉన్న సౌకర్యాలను ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని ఆయన కోరారు.

# పింఛన్‌కు సర్టిఫికెట్ చిక్కు....??????

## - నెల్లూరు జిల్లాలో డప్పు, చర్మ కళాకారుల ఆవేదన

**గూడూరు, పెన్ పవర్,సెప్టెంబర్,08:** సామాజిక పింఛన్లకు అర్హులైన డప్పు కళాకారులు, చర్మ కళాకారులు దరఖాస్తు చేసుకునే విషయంలో అధికారుల మధ్య స్పష్టత లేకపోవడంతో ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. సామాజిక పింఛన్లకు దరఖాస్తు చేసుకోవాలని ప్రభుత్వం ఇటీవల విడుదల చేసిన ప్రెస్‌నోట్‌లో పేర్కొన్నప్పటికీ, క్షేత్రస్థాయిలో పరిస్థితి అందుకు భిన్నంగా ఉందని కళాకారులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు.సచివాలయాలు, మీ సేవా కేంద్రాల్లో పింఛన్ కోసం దరఖాస్తు చేసుకునేందుకు సాంఘిక సంక్షేమ శాఖ జారీ చేసిన కళాకారుల సర్టిఫికెట్ తప్పనిసరి అని అధికారులు చెబుతున్నట్లు కళాకారులు పేర్కొంటున్నారు. అయితే నెల్లూరు జిల్లా సాంఘిక సంక్షేమ శాఖ అధికారులను సంప్రదించగా, కళాకారుల సర్టిఫికెట్ల జారీపై తమకు ఉన్నతాధికారుల నుంచి ఆదేశాలు అందిన వెంటనే అర్హులైన వారికి సర్టిఫికెట్లు మంజూరు చేస్తామని తెలిపారని సమాచారం.దీంతో పింఛన్ కోసం దరఖాస్తు చేసుకోవాలనుకుంటున్న వందలాది మంది డప్పు, చర్మ కళాకారులు సర్టిఫికెట్ల కోసం కార్యాలయాల చుట్టూ తిరగాల్సిన పరిస్థితి ఏర్పడిందని ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. ప్రభుత్వం పింఛన్లు అందిస్తామని ప్రకటించినప్పటికీ, దరఖాస్తుకు అవసరమైన ధ్రువపత్రాల విషయంలో స్పష్టమైన మార్గదర్శకాలు లేకపోవడంతో అర్హులైన వారు నష్టపోయే పరిస్థితి నెలకొందని వారు అంటున్నారు.

**కళాకారుల డిమాండ్**

ప్రభుత్వం వెంటనే స్పందించి సాంఘిక సంక్షేమ శాఖకు స్పష్టమైన ఆదేశాలు జారీ చేయాలని కళాకారులు కోరుతున్నారు. అర్హులైన డప్పు, చర్మ కళాకారులను గుర్తించి వారికి అవసరమైన సర్టిఫికెట్లు తక్షణమే మంజూరు చేయడంతో పాటు, పింఛన్ల కోసం దరఖాస్తు చేసుకునే ప్రక్రియను సులభతరం చేయాలని విజ్ఞప్తి చేస్తున్నారు.

# పేద విద్యార్థుల విద్యకు చేయూత అభినందనీయం

## - సీఏ రామ్మోహనరావు సేవలు ప్రశంసనీయం : కడివేటి చంద్రశేఖర్





**గూడూరు, పెన్ పవర్,సెప్టెంబర్, 08:** పేద విద్యార్థుల విద్యాభ్యాసానికి ఆర్థిక సహాయం అందిస్తూ వారికి అండగా నిలుస్తున్న ప్రముఖ చార్టర్డ్ అకౌంటెంట్, శ్రీ ప్రసన్న వెంకటేశ్వర స్వామి దేవస్థానం ధర్మకర్తల మండలి చైర్మన్ సీఏ రామ్మోహనరావు సేవలు అభినందనీయమని ప్రగతి సేవా సంస్థ అధ్యక్షులు కడివేటి చంద్రశేఖర్ కొనియాడారు.మంగళవారం ఉదయం గూడూరు పట్టణంలోని సీఏ రామ్మోహనరావు కార్యాలయంలో ప్రత్యేక కార్యక్రమం నిర్వహించారు. ప్రగతి సేవా సంస్థ ఆధ్వర్యంలో కుప్పంలో ఫిజియోథెరపీ ద్వితీయ సంవత్సరం చదువుతూ కళాశాల స్థాయిలో ప్రథమ స్థానంలో నిలిచిన అల్తాఫ్ కుమార్తె ఆయేషా విద్యాభ్యాసానికి సీఏ రామ్మోహనరావు ఆర్థిక సహాయం అందించారు.ఈ సందర్భంగా సీఏ రామ్మోహనరావు మాట్లాడుతూ విద్య, వైద్య రంగాల్లో పేదలకు సేవ చేయడమే తమ ధ్యేయమని తెలిపారు. తన తండ్రి స్థాపించిన ‘ఎస్‌వీ రత్నం ఛారిటీస్’ ద్వారా విద్యార్థుల ప్రతిభను ప్రోత్సహిస్తున్నామని, భవిష్యత్తులోనూ పేద విద్యార్థులకు తమ సహాయ సహకారాలు కొనసాగిస్తామని చెప్పారు. ఆయేషా భవిష్యత్తులో ఉన్నత స్థాయికి ఎదిగి గూడూరు ప్రజలకు సేవలు అందించాలని ఆకాంక్షించారు.అనంతరం కడివేటి చంద్రశేఖర్ మాట్లాడుతూ దైవభక్తితో పాటు ప్రజాసేవను బాధ్యతగా భావించి విద్యార్థులకు చేయూతనందిస్తున్న రామ్మోహనరావు సేవలు ప్రశంసనీయమన్నారు. భగవంతుడు ఆయనకు ఆయురారోగ్యాలు ప్రసాదించాలని ఆకాంక్షించారు.
ఈ కార్యక్రమంలో ప్రగతి సేవా కుటుంబ సభ్యులు వాచి షాపు రాము, కుమార్ నాయుడు, పయ్యావుల మురళి నాయుడు, సందేపూడి రవికుమార్, ఎక్సైజ్ డిపార్ట్‌మెంట్ దయాకర్, కృష్ణారెడ్డి, సోనాలి సిల్వర్ ప్యారిస్, మల్లికార్జునరావు, విజయ్, నాగేంద్ర తదితరులు పాల్గొన్నారు.

# కోట ఎస్సీ రెసిడెన్షియల్ పాఠశాలను పునరుద్ధరించాలి

## - ఇంచార్జి మంత్రి ఎండీ ఫరూక్‌కు ఎమ్మెల్యే పాశిం సునీల్‌కుమార్ వినతి



గూడూరు, పెన్ పవర్, సెప్టెంబర్,08:
కోట పట్టణంలోని డాక్టర్ బీఆర్ అంబేద్కర్ ఎస్సీ రెసిడెన్షియల్ పాఠశాలను వెంటనే పునరుద్ధరించాలని గూడూరు ఎమ్మెల్యే, టీడీపీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి డాక్టర్ పాశిం సునీల్‌కుమార్ నెల్లూరు జిల్లా ఇంచార్జి మంత్రి ఎండీ ఫరూక్‌ను కోరారు. ఈ మేరకు మంగళవారం మంత్రికి వినతిపత్రం అందజేశారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ కోటలోని ఎస్సీ రెసిడెన్షియల్ పాఠశాలలో సుమారు 600 మంది విద్యార్థులు విద్యను అభ్యసిస్తున్నారని తెలిపారు. ఆర్థిక స్తోమత లేని ఎస్సీ కుటుంబాలకు చెందిన విద్యార్థులు గురుకుల పాఠశాలలో చదువుకుంటూ విద్యను కొనసాగిస్తున్నారని చెప్పారు.ఎక్సలెన్సీ సెంటర్ ఏర్పాటు కోసం కోటలోని ఎస్సీ రెసిడెన్షియల్ పాఠశాలను మూసివేయడంతో ఇక్కడ చదువుతున్న విద్యార్థులను వివిధ గురుకుల పాఠశాలలకు తరలించారని పేర్కొన్నారు. దీంతో విద్యార్థులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని, ఇతర గురుకులాల్లో సరైన వసతులు లేక ఇబ్బందులు పడుతున్నారని తెలిపారు. తాను స్వయంగా ఆయా వసతులను పరిశీలించిన విషయాన్ని ఇంచార్జి మంత్రి దృష్టికి తీసుకెళ్లినట్లు చెప్పారు.గూడూరు నియోజకవర్గం ఎస్సీ ప్రాధాన్యత కలిగిన ప్రాంతమని, చుట్టుపక్కల గ్రామాల నుంచి వచ్చే పేద ఎస్సీ కుటుంబాల పిల్లలకు కోటలోనే నాణ్యమైన విద్య అందేలా చర్యలు తీసుకోవాల్సిన అవసరం ఉందన్నారు. విద్యార్థుల భవిష్యత్తును దృష్టిలో ఉంచుకుని కోట ఎస్సీ రెసిడెన్షియల్ పాఠశాలను తక్షణమే పునరుద్ధరించి, కొనసాగించాలని ప్రభుత్వాన్ని కోరారు.ఎమ్మెల్యే విజ్ఞప్తిపై మంత్రి ఎండీ ఫరూక్ సానుకూలంగా స్పందించి ఈ విషయాన్ని ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్లి తగిన చర్యలు తీసుకునేందుకు కృషి చేస్తామని హామీ ఇచ్చినట్లు పాశిం సునీల్‌కుమార్ తెలిపారు. సమస్యపై సానుకూలంగా స్పందించిన మంత్రికి ఎమ్మెల్యే కృతజ్ఞతలు తెలిపారు.ద

# శ్రీకాళహస్తిలో విశ్వ మానవ హక్కుల అవగాహన సదస్సు

## - సంస్థ బలోపేతానికి ఐకమత్యంతో పనిచేయాలి

## : రాష్ట్ర అధ్యక్షులు షేక్ మస్తాన్ సాహెబ్





**శ్రీకాళహస్తి, పెన్ పవర్, సెప్టెంబర్ 08:**
తిరుపతి జిల్లా శ్రీకాళహస్తి పట్టణంలోని విశ్వ మానవ అధికార పరిషత్ (వరల్డ్ హ్యూమన్ రైట్స్ కౌన్సిల్) కార్యాలయంలో అవగాహన సదస్సు నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ఆంధ్ర రాష్ట్ర అధ్యక్షులు షేక్ మస్తాన్ సాహెబ్, రాష్ట్ర పీఆర్వో సయ్యద్ మజాహర్ హమీద్ తదితరులు హాజరై సంస్థ కార్యకలాపాలు, నిబంధనలు, సభ్యుల బాధ్యతలపై చర్చించారు.ఈ సందర్భంగా రాష్ట్ర అధ్యక్షులు మాట్లాడుతూ సభ్యులందరూ ఐకమత్యంతో సంస్థను బలోపేతం చేసేందుకు కృషి చేయాలని, మహిళలు పురుషులతో సమానంగా ముందుకు సాగుతూ సమాజంలో చైతన్యం తీసుకురావాలని సూచించారు. సంస్థ కార్యకలాపాలు, సమావేశాలకు నిరంతరం దూరంగా ఉండే సభ్యులపై నిబంధనల ప్రకారం చర్యలు తీసుకుంటామని తెలిపారు.సంస్థ నిబంధనలను ఉల్లంఘిస్తూ సంస్థకు చెడ్డపేరు తెచ్చే విధంగా వ్యవహరించే వారిపై క్రమశిక్షణ చర్యలు తప్పవని స్పష్టం చేశారు. సభ్యులందరూ సంస్థను గౌరవిస్తూ ఉన్నతాధికారుల సూచనలు, నిబంధనలను తప్పక పాటించాలని కోరారు.సమావేశంలో ముస్లిం మైనార్టీ కె ఎస్ హారున్ రషీద్ తిరుపతి జిల్లా అధ్యక్షులు అబ్దుల్ కలాం, ఎస్సీ, ఎస్టీ విభాగ అధ్యక్షులు దిలీప్, మహిళా విభాగ అధ్యక్షురాలు మానసవీణ, ఇన్‌చార్జి అపర్ణ, ప్రధాన కార్యదర్శి శిరీష, ఓబీసీ సెల్ అధ్యక్షురాలు రజిని, శ్రీకాళహస్తి పట్టణ ఉపాధ్యక్షులు సర్దార్, కార్యదర్శి ఖలీల్ తదితరులు పాల్గొన్నారు. సమావేశాన్ని విజయవంతం చేసిన సభ్యులకు ఆంధ్ర రాష్ట్ర ప్రధాన కార్యదర్శి వి. విష్ణుకాంత్ కృతజ్ఞతలు తెలిపారు.

# ఫిన్లాండ్ విద్యా పర్యటన విజయవంతం..

## బాలసుబ్రమణ్యంను అభినందించిన డీఈఓ



**తొట్టంబేడు, పెన్ పవర్, సెప్టెంబర్ 08:**
దిగువ సాంబయ్యపాళెం ఫౌండేషన్ స్కూల్ ఉపాధ్యాయుడు, రాష్ట్ర ఉత్తమ ఉపాధ్యాయ అవార్డు గ్రహీత కయ్యూరు బాలసుబ్రమణ్యం ఫిన్లాండ్ విద్యా అధ్యయన పర్యటనను విజయవంతంగా ముగించుకుని తిరిగి రావడంతో తిరుపతి జిల్లా విద్యాశాఖ అధికారి కె.వి.ఎన్. కుమార్ ఆయనను అభినందించారు.ఫిన్లాండ్‌లో ఒత్తిడిలేని విద్యాబోధన, ఆనంద అభ్యసన విధానాలను పరిశీలించిన విషయాలను బాలసుబ్రమణ్యం డీఈఓకు వివరించారు. అలాగే మహారాష్ట్ర ప్రభుత్వం తన గేయాలను పాఠ్యాంశాలుగా చేర్చిన పుస్తకాలను చూపించారు.ఈ సందర్భంగా డీఈఓ మాట్లాడుతూ.. ముఖ్యంగా "ఆటంటే మా కిష్టం" గేయం ద్వారా పాతతరం ఆటలను నేటి తరానికి పరిచయం చేయడం అభినందనీయమన్నారు. బాలసుబ్రమణ్యం తన సేవలతో తిరుపతి జిల్లా ఖ్యాతిని మరింత ముందుకు తీసుకెళ్లాలని ఆకాంక్షించారు.

# ఐదేళ్లలో ఒక్క డీఎస్సీ నిర్వహించలేదు.. ఇప్పుడు మెగా డీఎస్సీపై వైసీపీ లెక్చర్లు!



**- 16,400 టీచర్ పోస్టులు భర్తీ చేశాం.. మరో రెండు డీఎస్సీలకు సిద్ధం**
**- మెగా డీఎస్సీ అంటే నారా లోకేష్ బ్రాండ్: బొజ్జల వెంకట సుధీర్ రెడ్డి**

శ్రీకాళహస్తి ,పెన్ పవర్ ,సెప్టెంబర్ 08:
ఉపాధ్యాయ పోస్టుల భర్తీ, మెగా డీఎస్సీ నిర్వహణపై వైసీపీ నేతలు చేస్తున్న విమర్శలకు శ్రీకాళహస్తి ఎమ్మెల్యే బొజ్జల వెంకట సుధీర్ రెడ్డి ఘాటుగా కౌంటర్ ఇచ్చారు. ఐదేళ్ల వైసీపీ పాలనలో ఒక్క టీచర్ పోస్టు కూడా భర్తీ చేయకుండా ఇప్పుడు కూటమి ప్రభుత్వం నిర్వహించిన మెగా డీఎస్సీపై మాట్లాడటం విడ్డూరంగా ఉందని విమర్శించారు.మంగళవారం అమరావతి నుంచి విడుదల చేసిన ప్రకటనలో ఆయన మాట్లాడుతూ.. కూటమి ప్రభుత్వం పారదర్శకంగా 16,400 ఉపాధ్యాయ పోస్టులను భర్తీ చేసిందని తెలిపారు. మెగా డీఎస్సీ నారా లోకేష్ బ్రాండ్ అని, అన్ని కేటగిరీల్లోనూ అర్హత, ప్రతిభ ఆధారంగానే నియామకాలు చేపట్టామని స్పష్టం చేశారు.

ఐదేళ్లలో ఒక్క టీచర్ పోస్టు కూడా భర్తీ చేయలేదు

2019కు ముందు రాష్ట్రంలో వేలాది టీచర్ పోస్టులు ఖాళీగా ఉన్నాయని చెప్పిన అప్పటి ప్రభుత్వం.. ఐదేళ్ల పాలనలో ఒక్క పోస్టును కూడా ఎందుకు భర్తీ చేయలేదని బొజ్జల సుధీర్ రెడ్డి ప్రశ్నించారు. ప్రస్తుతం కూటమి ప్రభుత్వం 16,400 పోస్టులు భర్తీ చేయడంతో పాటు డిసెంబర్‌లో మరో డీఎస్సీ, వచ్చే ఏడాది ఇంకో డీఎస్సీ నిర్వహించేందుకు సిద్ధమవుతోందని తెలిపారు.
డీఎస్సీలో ఉద్యోగాలు సాధించిన అభ్యర్థులను స్వయంగా కలిసి అభినందించానని పేర్కొన్న ఆయన, వైసీపీని అభిమానించే కుటుంబాలకు చెందిన అభ్యర్థులు కూడా మెరిట్ ఆధారంగా ఉద్యోగాలు సాధించారని తెలిపారు. కష్టపడి చదివి ఉద్యోగాలు పొందిన యువతపై రాజకీయ ఆరోపణలు చేయడం వారి కుటుంబాలను మానసికంగా బాధించడమేనన్నారు.

గ్రూప్-1 పరీక్షలపై వైసీపీకి మాట్లాడే హక్కు లేదు

వైసీపీ హయాంలో గ్రూప్-1 పరీక్షల నిర్వహణ వివాదాస్పదంగా మారిన విషయం ప్రజలకు తెలుసని బొజ్జల సుధీర్ రెడ్డి అన్నారు. జవాబు పత్రాల మూల్యాంకనం, ఓఎంఆర్ షీట్లపై వైట్నర్ వినియోగం వంటి అంశాలపై అప్పట్లో ఆరోపణలు, విచారణలు జరిగాయని గుర్తుచేశారు.
డీఎస్సీ ప్రక్రియపై విద్యాశాఖ కమిషనర్, శాప్ చైర్మన్ ఆధారాలతో వివరణ ఇచ్చినా రాజకీయ ఆరోపణలు కొనసాగించడం సరికాదని అన్నారు.

"స్కాముల్లో జగన్ టీమే నేషనల్ ఫస్ట్"

స్కాముల్లో పోటీ పెడితే జగన్ రెడ్డి బృందమే దేశంలో అగ్రస్థానంలో నిలుస్తుందని బొజ్జల సుధీర్ రెడ్డి తీవ్ర వ్యాఖ్యలు చేశారు. జగన్ రెడ్డితో పాటు ఆయనకు అండగా ఉన్న నాయకులు కూడా జాతీయ స్థాయిలో టాపర్లుగా నిలుస్తారని ఎద్దేవా చేశారు.
టీడీపీ అధినేత, ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు పాలనలో ఉపాధ్యాయ పోస్టుల భర్తీకి ప్రత్యేక ప్రాధాన్యం లభించిందని తెలిపారు. ఇప్పటివరకు 14 డీఎస్సీల ద్వారా 1,96,610 మందికి ఉపాధ్యాయ ఉద్యోగ అవకాశాలు కల్పించినట్లు పేర్కొన్నారు.

ఇరిగేషన్ ప్రాజెక్టులు పూర్తవుతుంటే వైసీపీకి కంటగింపు

చంద్రబాబు నాయకత్వంలో పరిశ్రమలు, పెట్టుబడులు, ఉద్యోగాలు, వ్యవసాయం, సాగునీటి రంగాలు గాడిలో పడుతున్నాయని బొజ్జల సుధీర్ రెడ్డి అన్నారు. ఎన్నో ఏళ్లుగా పెండింగ్‌లో ఉన్న సాగునీటి ప్రాజెక్టులు ఒక్కొక్కటిగా పూర్తవుతూ ప్రజలకు నీరు అందుతున్న పరిస్థితిని వైసీపీ నేతలు జీర్ణించుకోలేకపోతున్నారని విమర్శించారు.
వెలిగొండ, పోలవరం, పట్టిసీమ వంటి ప్రాజెక్టులు ముందుకు సాగుతుండటం రాష్ట్ర అభివృద్ధికి నిదర్శనమన్నారు. అమరావతి రాజధాని, క్వాంటమ్ వ్యాలీ, విశాఖ డేటా సెంటర్ వంటి ప్రాజెక్టులు వేగంగా ముందుకు సాగుతున్నాయని తెలిపారు.

చంద్రబాబు పాలనకు.. గత పాలనకు ఇదే తేడా

గత ఐదేళ్లలో నియంతృత్వ ధోరణితో పాలన సాగిందని బొజ్జల సుధీర్ రెడ్డి ఆరోపించారు. ప్రస్తుతం ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు నిరంతరం సమీక్షలు, సమావేశాలతో బిజీగా ఉన్నప్పటికీ ప్రజాప్రతినిధులకు అవసరమైనప్పుడు ఆయనను కలిసే అవకాశం కల్పిస్తున్నారని తెలిపారు.
"ప్రజలకు మంచి జరుగుతుంటే వైసీపీ నేతలు అభినందించాల్సింది పోయి ప్రభుత్వం విఫలం కావాలని కోరుకోవడం దురదృష్టకరం" అని అన్నారు.

టీచర్ పోస్టులు, ఇరిగేషన్‌పై జగన్‌కు నైతిక అర్హత లేదు

ఉపాధ్యాయ పోస్టుల భర్తీ, సాగునీటి ప్రాజెక్టులపై మాట్లాడే నైతిక అర్హత జగన్ రెడ్డికి లేదని బొజ్జల సుధీర్ రెడ్డి స్పష్టం చేశారు. మెగా డీఎస్సీ ద్వారా ఉద్యోగాలు సాధించిన 16,400 కుటుంబాల మనోభావాలను దెబ్బతీసేలా మాట్లాడటం సరికాదని అన్నారు.

# కానాల ముస్లిం ఈద్గా నీటి సమస్యను పరిష్కరించిన ఎన్.ఎం.డి ఫిరోజ్





**నంద్యాల ప్రతినిధి పెన్ పవర్ సెప్టెంబర్ 8**
నంద్యాల మండలం కానాల గ్రామంలోని ఈద్గా ప్రాంతంలో బోర్ సౌకర్యం లేకపోవడంతో రంజాన్, బక్రీద్ పండుగల సమయంలో ఈద్ ప్రార్థనలు నిర్వహించే ముస్లిం సోదరులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. అదే విధంగా నీటి సౌకర్యం లేకపోవడంతో ఈద్గా పరిసరాల్లోని చెట్లు కూడా ఎండిపోతున్నాయని గ్రామ ముస్లిం సోదరులు ఆవేదన వ్యక్తం చేస్తూ గతంలో ఈ సమస్యను తెలుగుదేశం పార్టీ నంద్యాల జిల్లా ప్రధాన కార్యదర్శి ఎన్.ఎం.డి ఫిరోజ్ దృష్టికి తీసుకెళ్లారు.ఈ సందర్భంగా ఎన్.ఎం.డి తక్షణమే స్పందించి పి 4 దాత సాలమ్మ సహకారంతో ఈద్గా వద్ద బోర్ ఏర్పాటు చేసేలా చర్యలు చేపట్టారు. ఈ మేరకు ఈరోజు ఉదయం కానాల గ్రామంలోని ఈద్గా వద్ద బోర్ పనులు ఈరోజు. ఎన్. ఎం.డి. ఫిరోజ్ చేతులా మీదుగా ప్రారంభమయ్యాయి. దీంతో గ్రామ ముస్లిం సోదరులు హర్షం వ్యక్తం చేస్తూ, ప్రార్థనల సమయంలో నీటి ఇబ్బందులు తొలగడంతో పాటు ఈద్గా పరిసరాల్లోని పచ్చదనాన్ని కాపాడేందుకు ఈ బోర్ ఎంతో ఉపయోగపడుతుందని గ్రామస్తులు తమ సమస్యను వెంటనే పరిష్కరించిన ఎన్.ఎం.డి ఫిరోజ్ కి హృదయపూర్వక కృతజ్ఞతలు తెలిపారు.

# త్రైత సిద్ధాంతం ఆధ్వర్యంలో ఘనంగా శ్రీకృష్ణాష్టమి ముగింపు వేడుకలు

**బుచ్చిరెడ్డిపాలెం పెన్ పవర్ సెప్టెంబర్ 8.**

## - ఆకట్టుకున్న చిన్నారుల భక్తిగీతాలు.. సాంస్కృతిక, ఆధ్యాత్మిక కార్యక్రమాలతో సందడి



బుచ్చిరెడ్డిపాలెం: త్రైత సిద్ధాంతం ఆధ్వర్యంలో నిర్వహించిన శ్రీకృష్ణాష్టమి వేడుకల ముగింపు కార్యక్రమాలు భక్తి, ఆధ్యాత్మికత, సాంస్కృతిక వైభవంతో ఘనంగా జరిగాయి. పెద్ద సంఖ్యలో భక్తులు పాల్గొనడంతో బుచ్చిరెడ్డిపాలెంలో పండుగ వాతావరణం నెలకొంది.శ్రీకృష్ణుని ప్రతిమను పూలతో సర్వాంగ సుందరంగా అలంకరించి నిర్వహించిన ప్రత్యేక ఊరేగింపు భక్తులను విశేషంగా ఆకట్టుకుంది.ఊరేగింపులో చిన్నారులు ఆలపించిన భక్తిగీతాలు ప్రత్యేక ఆకర్షణగా నిలిచాయి. సంప్రదాయ గీతాలు, సాంస్కృతిక కార్యక్రమాలు, భగవద్గీత జ్ఞాన సారాంశంపై ప్రవచనాలతో భక్తులు ఆధ్యాత్మిక పరవశంలో మునిగిపోయారు.వేడుకల సందర్భంగా మహా అన్నదానం నిర్వహించి భక్తులకు తీర్థ ప్రసాదాలను అందజేశారు. కృష్ణాష్టమి వేడుకలను కేవలం పూజలు, ఊరేగింపులకే పరిమితం చేయకుండా భగవద్గీతలోని జీవన సందేశాలను ప్రజలకు చేరువ చేసే కార్యక్రమాలకు ప్రాధాన్యం ఇచ్చారు. గీతా సందేశాలపై నిర్వహించిన కార్యక్రమాల్లో ప్రతిభ కనబరిచిన విజేతలకు బహుమతులు అందజేశారు.భారతీయ సంస్కృతి, సంప్రదాయాలు, భగవద్గీతలోని జీవన విలువలను ప్రజల్లోకి తీసుకెళ్లడమే వేడుకల ప్రధాన ఉద్దేశమని నిర్వాహకులు తెలిపారు.చివరి రోజు నిర్వహించిన ఘనమైన ఊరేగింపుతో శ్రీకృష్ణాష్టమి వేడుకలు భక్తిశ్రద్ధల మధ్య ముగిశాయి.ఈకార్యక్రమంలో నిర్వాహకులు సోమశేఖర్, నరసింహప్రసాద్, కృష్ణ, నాగయ్య, శ్రీహరి, ప్రదీప్, సుమలత, లీలావతి, రమ తదితరులు పాల్గొన్నారు.

# పరిపాలన నుంచి సోషల్ మీడియా వరకు.. కొత్త ఆలోచనలపై చర్చ

## - టీడీపీ 'లీడర్‌షిప్ కాంక్లేవ్'లో పాల్గొన్న కోవూరు ఎమ్మెల్యే వేమిరెడ్డి ప్రశాంతి రెడ్డి





**నెల్లూరు పెన్ పవర్ సెప్టెంబర్ 8.**
అమరావతిలో సీఎం చంద్రబాబు నాయుడు అధ్యక్షతన రెండో రోజు సమావేశాలుపరిపాలన మెరుగు, సోషల్ మీడియా వినియోగంపై చర్చఅమరావతిలో ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు అధ్యక్షతన జరుగుతున్న తెలుగుదేశం పార్టీ 'లీడర్‌షిప్ కాంక్లేవ్' రెండో రోజు కార్యక్రమంలో మంగళవారం కోవూరు శాసనసభ్యులు వేమిరెడ్డి ప్రశాంతి రెడ్డి పాల్గొన్నారు. ఈ సందర్భంగా పరిపాలనా సంస్కరణలు, సోషల్ మీడియా వ్యూహాత్మక వినియోగం, ప్రజలతో ప్రత్యక్ష అనుసంధానాన్ని మరింత బలోపేతం చేయడం వంటి కీలక అంశాలపై జరిగిన చర్చల్లో ప్రశాంతి రెడ్డి పాల్గొన్నారు. ప్రజల సమస్యలను ఎప్పటికప్పుడు తెలుసుకోవడం, వారి నుంచి నేరుగా అభిప్రాయాలు స్వీకరించడం, పబ్లిక్ అవుట్‌రీచ్ కార్యక్రమాలను విస్తృతం చేయడంపై సమావేశంలో ప్రత్యేకంగా చర్చించారు. పాలనలో ఆధునిక సాంకేతికతను సమర్థవంతంగా ఉపయోగించుకుంటూ ప్రభుత్వ సంక్షేమ సేవలను ప్రజలకు మరింత వేగంగా, పారదర్శకంగా అందించాల్సిన అవసరాన్ని ఎమ్మెల్యే ప్రశాంతి రెడ్డి ఈ సందర్భంగా వివరించారు. స్వర్ణాంధ్ర2047' దిశగా రాష్ట్ర అభివృద్ధి సాధించడంలో ప్రజాప్రతినిధులు కీలక పాత్ర పోషించాలని, ప్రజా సంబంధాలను నిరంతరం పటిష్టం చేసుకుంటూ సమర్థవంతమైన పాలన అందించాలని అన్నారు.

# టీడీపీ 'లీడర్‌షిప్ కాంక్లేవ్'లో పాల్గొన్న నెల్లూరు ఎంపీ వేమిరెడ్డి ప్రభాకర్ రెడ్డి





**- అమరావతిలో సీఎం చంద్రబాబు నాయుడి అధ్యక్షతన రెండో రోజు సమావేశాలు**
**- మంత్రి నారా లోకేష్‌ను కలసిన ఎంపీ వేమిరెడ్డి**

**నెల్లూరు పెన్ పవర్ సెప్టెంబర్ 8.**
అమరావతిలో ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు అధ్యక్షతన జరుగుతున్న తెలుగుదేశం పార్టీ 'లీడర్‌షిప్ కాంక్లేవ్' రెండో రోజు కార్యక్రమంలో మంగళవారం నెల్లూరు పార్లమెంటు సభ్యులు వేమిరెడ్డి ప్రభాకర్ రెడ్డి పాల్గొన్నారు. ఈ సందర్భంగా విద్యా, ఐటీ శాఖల మంత్రి నారా లోకేష్ ని ఎంపీ వేమిరెడ్డి మర్యాదపూర్వకంగా కలిశారు. 'స్వర్ణాంధ్ర2047' విజన్ అమలుపై సమావేశంలో చర్చించారు. రాష్ట్రాన్ని అభివృద్ధి పథంలో ముందుకు తీసుకెళ్లేందుకు తీసుకోవాల్సిన చర్యలపై పలువురు మంత్రులు, ఎమ్మెల్యేలు ప్రసంగించారు. నియోజకవర్గాలు, జిల్లాల వారీగా స్థానిక అవసరాలను గుర్తించాలని సూచించారు. అందుకు అనుగుణంగా అభివృద్ధి ప్రాధాన్యతలను నిర్ణయించుకోవాలని చర్చించారు. అందుబాటులో ఉన్న వనరులను సమర్థవంతంగా వినియోగించుకోవాలని ప్రజాప్రతినిధులు అభిప్రాయపడ్డారు. ప్రజల జీవన ప్రమాణాలను మెరుగుపరిచేలా ప్రణాళికలు రూపొందించాలని తెలిపారు. సంక్షేమ, అభివృద్ధి కార్యక్రమాల ఫలాలు ప్రజలకు పూర్తిస్థాయిలో అందేలా ప్రజాప్రతినిధులు సమన్వయంతో పనిచేయాలని నిర్ణయించారు. స్వర్ణాంధ్ర2047 లక్ష్యాలను సాధించే దిశగా అందరూ కలిసికట్టుగా ముందుకు సాగాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో పలువురు మంత్రులు, ఎంపీలు, ఎమ్మెల్యేలు పాల్గొన్నారు.

# మెగా డీఎస్సీపై వైసీపీ వైఖరి కుక్కతోక పట్టుకొని గోదావరి ఈదినట్టుంది : ప్రత్తిపాటి



– 16,400 ఉపాధ్యాయ ఉద్యోగాల భర్తీతో, తమను రాజకీయ నిరుద్యోగులుగా మార్చాడన్న అక్కసుతోనే గొడ్డలి పార్టీ నేతలు లోకేశ్ ను బదనాం చేస్తున్నారు : ప్రత్తిపాటి

**చిలకలూరిపేట , పెన్ పవర్, సెప్టెంబర్ 08:**
ఐదేళ్లపాటు జగన్ జాబ్ క్యాలెండర్, మెగా డీఎస్సీల పేరు చెప్పి ఊరించి ఊరించి చివరకు నిరుద్యోగ యువతను ఉస్సూరుమనిపించాడు. ఏపీ యువత మేథస్సు, శక్తి సామర్థ్యాల్ని గంజాయి, మాదకద్రవ్యాలతో నీరుగార్చి, రాష్ట్ర భవిష్యత్ నే నిర్వీర్యం చేశాడు. అధికారంలో ఉండి తాను చేయలేని దాన్ని లోకేశ్ కేవలం 150 రోజుల్లో చేసి చూపించాడన్న అక్కసుతోనే జగన్.. కూటమి ప్రభుత్వం నిర్వహించిన డీఎస్సీపై దుష్ప్రచారం చేస్తున్నాడు. ఒక్క మెగా డీఎస్సీతో 16,400 ఉపాధ్యాయ ఉద్యోగాలు భర్తీ చేసి, తమను శాశ్వత రాజకీయ నిరుద్యోగులుగా మార్చాడన్న కడుపుమంటతోనే గొడ్డలిపార్టీ నేతలు లోకేశ్ ను బదనాం చేస్తున్నారు. మెగా డీఎస్సీపై వైసీపీనేతల వైఖరి కుక్కతోక పట్టుకొని గోదావరి ఈదినట్టుంది.అవినీతి, అనుకూల మీడియా మద్ధతుతో ఆ పార్టీ నాయకులు కూటమి ప్రభుత్వం సాధించిన డీఎస్సీ విజయాల్ని కావాలనే వక్రీకరిస్తున్నారు. మొత్తం దేశమే గర్వించేలా, ఇతర రాష్ట్రాలకు ప్రామాణికంగా నిలిచేలా మెగా డీఎస్సీని విద్యాశాఖ మంత్రి లోకేశ్ ఎంతో సమర్థవంతంగా నిర్వహించారు. ఆయన పనితీరు, నాయకత్వపటిమపై రాష్ట్ర యువతలో మరీ ముఖ్యంగా నిరుద్యోగుల్లో తిరుగులేని నమ్మకం ఏర్పడింది. జెన్ జీ దృష్టిలో హీరోగా మారిన లోకేశ్ ఇమేజ్ ను డామేజ్ చేయాలన్న దుర్బుద్ధితోనే జగన్ ముఠా డీఎస్సీపై రోజుకో కట్టుకథ అల్లుతోంది. ఐదేళ్లపాటు అవినీతి, అక్రమాల ఆటల్లో విజేతలుగా నిలిచిన వారు.. క్రీడాకోటా నిబంధనల్ని తప్పుపట్టడం హాస్యాస్పదంగా ఉంది. అధికారులు, డీఎస్సీ విజేతలు ఆధారాలతో సహా వాస్తవాల్ని కళ్లకు కట్టినట్టు వివరిస్తున్నా వైసీపీనేతల వక్రబుద్ధి మారడం లేదు.” అని ప్రత్తిపాటి మంగళవారం ఒక ప్రకటనలో స్పష్టం చేశారు.


# ఆర్వీఎస్ ఇంగ్లీష్ మీడియం పాఠశాలలో అంతర్జాతీయ అక్షరాస్యత దినోత్సవ కార్యక్రమం

**- గ్రంథాలయానికి 65 బాలసాహిత్య పుస్తకాల బహుకరణ**



**చిలకలూరిపేట , పెన్ పవర్, సెప్టెంబర్ 08:**
చిలకలూరిపేట పట్టణంలోని ఆర్వీఎస్ ఇంగ్లీష్ మీడియం పాఠశాలలో మంగళవారం జ్ఞానేశ్వరి అర్బన్ అండ్ రూరల్ డెవలప్‌మెంట్ సొసైటీ, జనవిజ్ఞాన వేదిక ఆధ్వర్యంలో అంతర్జాతీయ అక్షరాస్యత దినోత్సవ కార్యక్రమాన్ని నిర్వహించారు.ఈ సందర్భంగా జనవిజ్ఞాన వేదిక స్థానిక అధ్యక్షులు ధూళిపాళ వెంకట్రావు మాట్లాడుతూ అక్షరాస్యత అధికంగా ఉన్న దేశాలు, రాష్ట్రాలు ఆర్థికంగా, సామాజికంగా, రాజకీయంగా అభివృద్ధి సాధించాయని తెలిపారు. సంపూర్ణ అక్షరాస్యత సాధించే దిశగా ప్రతి ఒక్కరూ తమ వంతు కృషి చేయాలని పిలుపునిచ్చారు.చిలకలూరిపేట విద్యా సంఘం అధ్యక్షులు తేళ్ల సుబ్బారావు మాట్లాడుతూ అక్షరాస్యతను పెంపొందించేందుకు ప్రభుత్వం అనేక ప్రణాళికలను రూపొందించి, వాటి అమలుకు గణనీయమైన నిధులను ఖర్చు చేస్తోందన్నారు. వయోజన విద్య ద్వారా పెద్దలను సైతం విద్యావంతులుగా తీర్చిదిద్దేందుకు ప్రభుత్వం కృషి చేస్తోందని పేర్కొన్నారు.కార్యక్రమంలో భాగంగా పాఠశాల గ్రంథాలయానికి వివిధ రకాల బాలసాహిత్యానికి చెందిన 65 పుస్తకాలను బహూకరించారు. విద్యార్థుల్లో పఠనాసక్తిని పెంపొందించడంతో పాటు పుస్తక పఠనాన్ని అలవాటుగా చేసేందుకు ఈ కార్యక్రమం దోహదపడుతుందని నిర్వాహకులు తెలిపారు.ఈ కార్యక్రమంలో సాహితీ విమర్శకులు పీవీ సుబ్బారావు, విద్యాసంఘం కార్యదర్శి మైలవరపు శివానంద కుమార్, పాఠశాల హెచ్ఎం షేక్ గౌస్, జేవీవీ ప్రతినిధులు వెంకటేశ్వర్లు, దార్ల బుజ్జిబాబు, గార్డ్స్ కార్యదర్శి పొనుగుబాటి బుల్లిబాబు తదితరులు పాల్గొన్నారు.

# చిలకలూరిపేట మున్సిపాలిటీలో వార్డుల పునర్విభజనకు ముసాయిదా నోటిఫికేషన్



**చిలకలూరిపేట , పెన్ పవర్, సెప్టెంబర్ 08:**
చిలకలూరిపేట పురపాలక సంఘం పరిధిలో వార్డుల పునర్విభజన ప్రక్రియ వేగవంతమైంది. ఇందులో భాగంగా వార్డుల పునర్విభజనకు సంబంధించిన ముసాయిదా ప్రాథమిక నోటిఫికేషన్ (ఫారంI)ను మున్సిపల్ కమిషనర్ అధికారికంగా విడుదల చేశారు.

<u>ప్రజల పరిశీలనకు ముసాయిదా</u>

వార్డుల పునర్విభజనకు సంబంధించిన ముసాయిదా నోటిఫికేషన్‌ను ప్రజల పరిశీలనకు అందుబాటులో ఉంచారు. ఇందులో భాగంగా చిలకలూరిపేట పురపాలక సంఘం కార్యాలయంతో పాటు ఆర్డీవో, తహసిల్దార్, సబ్‌రిజిస్ట్రార్, ఎంపీడీవో కార్యాలయాల నోటీసు బోర్డుల్లో నోటిఫికేషన్‌ను ప్రదర్శించినట్లు అధికారులు తెలిపారు.

<u>అభ్యంతరాలు, సూచనలకు అవకాశం</u>

ముసాయిదా పునర్విభజనపై ప్రజలకు అభ్యంతరాలు, సలహాలు, సూచనలు తెలియజేసేందుకు ఏడు రోజుల గడువు కల్పించారు. సెప్టెంబర్ 8 నుంచి సెప్టెంబర్ 14, 2026 వరకు అభ్యంతరాలను స్వీకరించనున్నారు. ఈ గడువులోగా ప్రజలు తమ అభ్యంతరాలు లేదా సూచనలను లిఖితపూర్వకంగా చిలకలూరిపేట పురపాలక సంఘం కమిషనర్‌కు సమర్పించాలని మున్సిపల్ అధికారులు కోరారు.

# కొత్త పింఛన్ల దరఖాస్తు ప్రక్రియ పారదర్శకంగా జరగాలి

**– అర్హులైన ప్రతి ఒక్కరికీ పింఛన్ అందేలా చర్యలు తీసుకోవాలి**
**– దరఖాస్తుల పరిశీలన, అర్హుల ఎంపికలో ఎలాంటి జాప్యం ఉండకూడదు**
**– ప్రతిరోజూ అందిన దరఖాస్తుల వివరాలను సాయంత్రంలోగా అందజేయాలి: కోవూరు ఎమ్మెల్యే వేమిరెడ్డి ప్రశాంతి రెడ్డి**



**కోవూరు పెన్ పవర్ సెప్టెంబర్ 8.**
ఆంధ్రప్రదేశ్‌లో ఎన్టీఆర్ భరోసా పథకం కింద కొత్త పింఛన్ల దరఖాస్తు ప్రక్రియ పారదర్శకంగా, ఎలాంటి జాప్యం లేకుండా జరగాలని కోవూరు శాసనసభ్యులు వేమిరెడ్డి ప్రశాంతి రెడ్డి అధికారులను ఆదేశించారు. సెప్టెంబరు 7వ తేదీ సోమవారం నుంచి దరఖాస్తుల స్వీకరణ ప్రారంభమైన నేపథ్యంలో మంగళవారం ఎమ్మెల్యే నియోజకవర్గ అధికారులతో టెలికాన్ఫరెన్స్ నిర్వహించారు. బుచ్చిరెడ్డిపాళెం మున్సిపల్ కమిషనర్‌తో పాటు బుచ్చిరెడ్డిపాళెం రూరల్, కోవూరు, కొడవలూరు, విడవలూరు, ఇందుకూరుపేట ఎంపీడీవోలతో మాట్లాడి దరఖాస్తుల స్వీకరణ, క్షేత్రస్థాయి పరిశీలన, అర్హుల ఎంపిక, ప్రభుత్వ ఆమోద ప్రక్రియలపై సమీక్షించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే వేమిరెడ్డి ప్రశాంతి రెడ్డి మాట్లాడుతూ, నియోజకవర్గంలో అర్హులైన ప్రతి ఒక్కరికీ పింఛన్ అందేలా అధికారులు క్షేత్రస్థాయిలో ప్రత్యేక దృష్టి సారించాలని సూచించారు. దరఖాస్తుల స్వీకరణ నుంచి అర్హుల ఎంపిక వరకు మొత్తం ప్రక్రియ పారదర్శకంగా జరగాలని, అర్హత ఉన్న ఏ ఒక్కరూ దరఖాస్తు చేసుకోకుండా మిగిలిపోకూడదని స్పష్టం చేశారు. అందిన దరఖాస్తులను నిబంధనల ప్రకారం క్షుణ్ణంగా పరిశీలించి, అర్హులకు ఎలాంటి ఇబ్బందులు లేకుండా లబ్ధి చేకూరేలా చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. ప్రతిరోజూ సేకరించిన దరఖాస్తుల వివరాలను అదే రోజు సాయంత్రంలోగా తనకు అందజేయాలని ఎమ్మెల్యే అధికారులను కోరారు. దరఖాస్తుల పరిశీలనలో ఎలాంటి ఆలస్యం జరగకుండా ఎప్పటికప్పుడు పర్యవేక్షించాలని సూచించారు. నిబంధనల ప్రకారం ఎవరైనా అనర్హులుగా తేలితే, దానికి గల కారణాలను వారికి స్పష్టంగా తెలియజేయాలని ఆదేశించారు. అర్హులైన వారికి అన్యాయం జరగకుండా, అనర్హులకు అనుచిత లబ్ధి కలగకుండా ప్రక్రియను నిష్పక్షపాతంగా, సమర్థవంతంగా నిర్వహించి ప్రజలకు సంక్షేమ ఫలాలు అందించాలని అధికారులకు పిలుపునిచ్చారు.

# వైయస్సార్ పార్టీలో నీ వెన్నుపోటు రాజకీయాలు మరచి మాట్లాడుతున్నావా

## “ టిడిపి మండల ప్రధాన కార్యదర్శి చైతన్య కృష్ణారెడ్డి“

**పెళ్లకూరు, పెన్ పవర్, సెప్టెంబర్ 8**
సత్యనారాయణ రెడ్డి నీ గత చరిత్ర గుర్తు చేసుకో, వైకాపా పార్టీలో నీ వెన్నుపోటు రాజకీయాలు మరచి మాట్లాడడం నీకు సిగ్గు అనిపించడం లేదా అంటూ మండల టిడిపి ప్రధాన కార్యదర్శి చైతన్య కృష్ణారెడ్డి ఎద్దేవా చేశారు. మంగళవారం టిడిపి నాయకులు పెళ్లకూరు మండల కేంద్రంలో ప్రెస్ మీట్ నిర్వహించి వైకాపా రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కామిరెడ్డి సత్యనారాయణరెడ్డి, చైతన్య కృష్ణారెడ్డి కుటుంబంపై చేసిన అసత్య ఆరోపణలపై పత్రికా సమావేశంలో ఆయన గత చరిత్ర రాజకీయాలను ఎండ గట్టారు. సత్యనారాయణ రెడ్డి నీ గత చరిత్రను రివ్యూ చేసుకొని పరిశీలించుకో, నీవు ఏ పార్టీ నుండి ఏ పార్టీలోకి వచ్చావని, కాంగ్రెస్ లో ఉన్నప్పుడు మీ నాయకుడు జగన్మోహన్ రెడ్డిని తీవ్రంగా విమర్శించింది మర్చిపోయావా అంటూ గుర్తు చేసుకోమన్నారు. సర్పంచ్, ఎంపీటీసీ, ఎంపీపీ ఎన్నికలు ఎందరి కాళ్లు పట్టుకున్నావు, నీకు సహాయం చేసిన వారినే వెన్నుపోటు పొడిచింది గుర్తుకు రాలేదా అంటూ నినదించారు. ఎంపీటీసీ ఎన్నికలో పోటీ చేసి గెలవకుండానే దౌర్జన్యంగా నామినేషన్ పేపర్లో లాక్కున్న సంగతి అందరికీ తెలుసు అన్నారు . పోటీ చేసి గెలవకుండానే ఎంపీపీగా కావడానికి ఏకగ్రీవం చేసుకోవడానికి ఎందరి నాయకుల తీసుకొని, పదవిలో వచ్చాక వారిని రాజకీయంగా దెబ్బతీసింది నీవే కదా అని, అలాంటి నీచమైన సంస్కృతి మా కుటుంబానికి లేదన్నారు. మేము ప్రభుత్వంలో ఎక్కడ డీకేటీ పొలాలు కానీ, కాలవ గట్లపై ఇల్లు కట్టుకునే దుర్భర పరిస్థితులు లేము అన్నా సంగతి మీ పార్టీ నాయకులకి తెలుసని పేర్కొన్నారు. చిల్లకూరు సొసైటీ ప్రెసిడెంట్ గా ఎన్నిక కావడానికి అందర్నీ మోసగించి, మీ పార్టీ నాయకులని వెన్నుపోటు పొడిచింది నీవే కదా అన్నారు. బహిరంగ చర్చకు వస్తావా! అవినీతి, అక్రమంగా ఆస్తులు కూడా కట్టుకున్నది ఎవరో తెలుసుకుందాం రా అంటూ సవాల్



విసిరారు. నోరు ఉందని అనైతికంగా ప్రవర్తిస్తూ, ఇష్టం వచ్చిన మాటలు మాట్లాడితే చూస్తూ ఊరుకోమని హెచ్చరించారు. ఇకనైనా బుద్ధి తెచ్చుకొని ప్రవర్తించి నీ మనుగడ కాపాడుకున్నావా సరే తగిన గుణపాఠం చెప్పడం ఖాయమని కూడా హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో టీడీపీ సీనియర్ నాయకులు పేరం.రమేష్ నాయుడు టిడిపి నాయకులు సత్యనారాయణ రెడ్డి ప్రవర్తనను ఎండ కట్టారు ఈ కార్యక్రమంలో టిడిపి సీనియర్ నాయకులుపేరం.రమేష్ నాయుడు, టిడిపి పెళ్ళకూరు మండల ప్రధాన కార్యదర్శి శిరసనంభేటీ.చైతన్య కృష్ణారెడ్డి, వేలూరు మురళీకృష్ణారెడ్డి,చిల్లకూరు వ్యవసాయ పరపతి సంఘం అధ్యక్షుడు కె.వి నాయుడు, పేరం. మధు నాయుడు,దువ్వూరు.రాకేష్ రెడ్డి,నారవ్వుల.లోకేష్ నాయుడు,



గోపాల్ రెడ్డి, వేణు రెడ్డి, హరి నాయుడు, వెంపటి. తిలక్ బాబు తదితరులు పాల్గొన్నారు.

# ఎంపీ గురుమూర్తిపై అనుచిత వ్యాఖ్యలు సరికాదు



**– గురుకుల మూసివేతపై నిరసనకు వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ మద్దతు**
**– పాఠశాల అంశంపై ఎంపీ ఇప్పటికే స్పందించారని వెల్లడి**

**గూడూరు, పెన్ పవర్, సెప్టెంబర్,08**
కోట మండలంలో డాక్టర్ బి.ఆర్. అంబేద్కర్ గురుకుల పాఠశాల మూసివేతను నిరసిస్తూ సోమవారం దళిత సంఘాలు, ప్రజా సంఘాలు, దళితులు చేపట్టిన ఆందోళనకు వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ మద్దతు ప్రకటించింది. అయితే తిరుపతి ఎంపీ డాక్టర్ గురుమూర్తిపై కొందరు దళిత సోదరులు చేసిన అనుచిత వ్యాఖ్యలు సరికావని పార్టీ కోట మండల నాయకులు ఖండించారు. మంగళవారం కోటలో నిర్వహించిన విలేకరుల సమావేశంలో కోట మండల ప్రధాన కార్యదర్శి పాముల సురేంద్ర మాట్లాడుతూ గురుకుల పాఠశాల మూసివేతను వ్యతిరేకిస్తూ చేపట్టిన నిరసనను స్వాగతిస్తున్నామని తెలిపారు. సుమారు ఒకటిన్నర నెల క్రితం డాక్టర్ బి.ఆర్. అంబేద్కర్ గురుకుల పాఠశాలను ఎత్తివేసి 600 మంది దళిత పేద విద్యార్థులను అర్ధరాత్రి పోలీసుల సహాయంతో వివిధ గురుకుల పాఠశాలలకు తరలించారని పేర్కొన్నారు. ఈ అంశంపై ఎంపీ డాక్టర్ గురుమూర్తి తక్షణమే స్పందించి జాతీయ ఎస్సీ కమిషన్ చైర్మన్‌ను కలిసి చర్చించారని, సాంఘిక సంక్షేమ శాఖ మంత్రి డాక్టర్ డోలా బాల వీరాంజనేయ స్వామికి లేఖ రాశారని తెలిపారు. ఎంపీపై అనుచిత వ్యాఖ్యలు చేయడం సరికాదని పేర్కొన్నారు. కోట మండల ఎస్సీ సెల్ అధ్యక్షుడు మద్దూరు స్వరూప్ మాట్లాడుతూ డాక్టర్ గురుమూర్తి రెండుసార్లు ఎంపీగా ఎన్నికై ప్రజాదరణ పొందిన నాయకుడిగా నిలిచారని తెలిపారు. గురుకుల పాఠశాల అంశంపై ఆగస్టు 10న సాంఘిక సంక్షేమ శాఖ మంత్రికి లేఖ రాసిన తొలి వ్యక్తి తమ ఎంపీ డాక్టర్ గురుమూర్తేనని పేర్కొన్నారు. తిరుపతి పార్లమెంట్ పరిధిలో ప్రజా సమస్యలపై ఎప్పటికప్పుడు స్పందిస్తూ ప్రజల మన్ననలు పొందుతున్నారని తెలిపారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర బీసీ సెల్ కార్యదర్శి కనుపూరు జగదీష్, సోషల్ మీడియా అధ్యక్షుడు అములూరు నాగార్జున, జిల్లా మహిళా కార్యదర్శి సుధా రెడ్డి, కోట పట్టణ మహిళా అధ్యక్షురాలు పనబాక శిరీష, మండల బీసీ సెల్ ఉపాధ్యక్షుడు ముంతల మునికుమార్, కోట మండల యువత ఉపాధ్యక్షుడు గంప కోటేశ్వరరావు, చిట్టమూరు మండల విద్యార్థి విభాగం అధ్యక్షుడు తీపలపూడి ప్రేమ్, ఎస్సీ సెల్ కార్యదర్శి ఇలప వెంకయ్య, కొత్తపాలెం యువత అధ్యక్షుడు యానాటి రాంబాబు, జిల్లా విద్యార్థి విభాగం కార్యదర్శి రమేష్ తదితరులు పాల్గొన్నారు.

# కుందేరు భూములకు కబ్జా ముప్పు.. అధికారుల కొరడా

**– ఆక్రమణలపై అధికారుల సీరియస్ వార్నింగ్.. నిర్మాణాలు చేపడితే కఠిన చర్యలు తప్పవని హెచ్చరిక**
**– ప్రభుత్వ భూమి పరిరక్షణకు క్షేత్రస్థాయి పరిశీలన.. హెచ్చరిక బోర్డు ఏర్పాటుకు ఆదేశాలు**

**చీరాల, సెప్టెంబర్ 8 (పెన్ పవర్) :**
ఎల్‌బీఎస్ నగర్‌లోని బీసీ హాస్టల్ ఎదురుగా, రోడ్డు డౌన్ ప్రాంతంలో ఉన్న కుందేరు భూములపై ఆక్రమణదారుల కన్ను పడిందన్న ఫిర్యాదుపై అధికారులు కొరడా ఝుళిపించారు. ప్రభుత్వ భూమిని ఆక్రమించేందుకు ప్రయత్నాలు జరుగుతున్నాయంటూ స్థానికుడు కోటిరెడ్డి చేసిన ఫిర్యాదుతో అధికారులు క్షేత్రస్థాయిలో పరిశీలన చేపట్టారు. ప్రభుత్వ భూములను కబ్జా చేసేందుకు ఎవరైనా ప్రయత్నిస్తే ఉపేక్షించేది లేదని స్పష్టం చేశారు.కుందేరు భూముల ఆక్రమణ విషయాన్ని పలుమార్లు అధికారుల దృష్టికి తీసుకెళ్లినట్లు కోటిరెడ్డి తెలిపారు. ఇదే విషయాన్ని చీరాల ఎమ్మెల్యే మద్దులూరి మాలకొండయ్య దృష్టికి తీసుకెళ్లగా, ఆయన సానుకూలంగా స్పందించి సంబంధిత అధికారులతో మాట్లాడి ప్రభుత్వ భూమిని పరిరక్షించేలా చర్యలు తీసుకోవాలని సూచించినట్లు పేర్కొన్నారు.ఫిర్యాదు నేపథ్యంలో చీరాల ఆర్డీవో నరసింహారావు, తహశీల్దార్ గోపికృష్ణ, మున్సిపల్ సర్వే సిబ్బందితో కలిసి కుందేరు భూమిని పరిశీలించారు. అక్కడ జరుగుతున్న ఆక్రమణ ప్రయత్నాలను అడ్డుకోవాలని, ప్రభుత్వ స్థలంలో






ఎలాంటి నిర్మాణాలు చేపట్టరాదని సంబంధిత వ్యక్తులకు స్పష్టం చేశారు.ప్రభుత్వ భూములను ఆక్రమించడం చట్టరీత్యా నేరమని అధికారులు హెచ్చరించారు. ఆక్రమణకు పాల్పడినా, ఆక్రమించేందుకు ప్రయత్నించినా చట్ట ప్రకారం కఠిన చర్యలు తీసుకుంటామని తేల్చిచెప్పారు. ప్రభుత్వ భూముల పరిరక్షణ విషయంలో ఎలాంటి ఒత్తిళ్లకూ తలొగ్గేది లేదని స్పష్టం చేశారు.ఇక కుందేరు స్థలంలో ‘ప్రభుత్వ భూమి ఆక్రమణ నిషేధం’ అనే హెచ్చరిక బోర్డును ఏర్పాటు చేయాలని సంబంధిత అధికారులకు ఆదేశాలు జారీ చేశారు. భూమిపై నిరంతరం నిఘా ఉంచి భవిష్యత్తులో ఎలాంటి ఆక్రమణలకు అవకాశం లేకుండా చర్యలు తీసుకోవాలని సూచించారు.అయితే ఫిర్యాదు చేసిన సమయంలో కొందరు వ్యక్తులు తనను దుర్భాషలాడుతూ, తమకు రాజకీయ అండదండలు ఉన్నాయని, ఎవరికి ఫిర్యాదు చేసినా తమను ఎవరూ ఏమీ చేయలేరంటూ బెదిరించారని కోటిరెడ్డి ఆరోపించారు. ఈ ఆరోపణలపై అధికారులు చట్టపరంగా విచారణ జరిపి వాస్తవాలను వెలికితీయాలని స్థానికులు కోరుతున్నారు.కుందేరు భూముల పరిరక్షణపై అధికారులు స్పందించి స్థల పరిశీలన చేపట్టడం, ఆక్రమణలను తొలగించేందుకు చర్యలకు ఉపక్రమించడం పట్ల కోటిరెడ్డి, స్థానికులు హర్షం వ్యక్తం చేశారు. ప్రభుత్వ భూమి పూర్తిగా పరిరక్షించబడేలా అధికారులు కఠిన చర్యలు కొనసాగించాలని వారు కోరారు.

# అధినేతలు కాదంటున్నా.. కామన్ గా కూటమి కార్యకర్తల కొట్లాట?





**హైదరాబాద్ పెన్ పవర్:** కూటమి పార్టీల మధ్య సమన్వయం కత్తిమీద సాములా మారుతోందని టాక్ వినిపిస్తోంది. కూటమిలోని మూడు పార్టీలు ఉండగా, టీడీపీ-జనసేన మధ్య అవగాహన కొరవడుతోందన్న టాక్ రెండు పార్టీల అగ్రనేతలకు టెన్షన్ పెడుతోందని అంటున్నారు. కూటమిగా కలిసివుంటామని టీడీపీ అధినేత చంద్రబాబు, జనసేనాని పవన్ కల్యాణ్ పదేపదే చెబుతున్నా ఇరువైపులా కార్యకర్తలు సోషల్ మీడియా వేదికగా విమర్శలు, ప్రతివిమర్శలతో పొలిటికల్ టెంపరేచర్ పెంచేస్తున్నారని పరిశీలకులు అభిప్రాయపడుతున్నారు. రెండు పార్టీల కార్యకర్తల ఆవేశంతో ప్రస్తుత రాజకీయాలకు సంబంధం లేని టీడీపీ వ్యవస్థాపకుడు ఎన్టీఆర్, జనసేనాని పవన్ సోదరుడు మెగాస్టార్ చిరంజీవిని మధ్యలోకి లాగుతున్నారని చెబుతున్నారు.

స్థానిక ఎన్నికల ముందు కూటమిలో ఏ పార్టీ ఎక్కడి నుంచి పోటీ చేయాలి? ఎవరెవరిని బరిలోకి దింపాలనే ప్రధాన చర్చ జరగాల్సివుండగా, ప్రస్తుతం రెండు పార్టీల సోషల్ మీడియా బృందాలు మీ ఎమ్మెల్యే పనిచేయలేదంటే.. మీ ఎమ్మెల్యే పనిచేయడం లేదంటూ పరస్పరం ఆరోపణలు చేసుకోవడం హాట్ టాపిక్ అవుతోంది. దీనికి కొనసాగింపుగా టీడీపీ వ్యవస్థాపకుడు ఎన్టీఆర్, మెగాస్టార్ చిరంజీవి సినిమాలు, ఇతర వ్యవహారాలపైనా సోషల్ మీడియాలో చర్చ సాగుతోంది. ప్రధానంగా ఇటీవల నరసాపురం నియోజకవర్గంలో ముఖ్యమంత్రి చంద్రబాబు పర్యటించిన సందర్భంగా అక్కడి జనసేన ఎమ్మెల్యే నాయకర్ పనితీరు మెరుగుపరచుకోవాలని సూచించిన తర్వాత ఈ వివాదాలు ఎక్కువ అయ్యాయని పరిశీలకులు చెబుతున్నారు.ప్రభుత్వ ఆధినేతగా చంద్రబాబు అధికార కూటమి ఎమ్మెల్యేల పనితీరుపై కామెంట్లు చేయడాన్ని అవకాశంగా తీసుకుని కొందరు అగ్గిరాజేసే ప్రయత్నం చేస్తున్నారా? అన్న అనుమానాలు వ్యక్తం చేస్తున్నారు. ప్రధానంగా సీఎం నరసాపురం పర్యటన తర్వాత గతంలో జనసేనలో పనిచేసిన ఓ నాయకుడు సోషల్ మీడియాలో సీఎం ప్రశ్నించడాన్ని తప్పుబట్టేలా పోస్టింగ్ చేయడంతో ఇరుపార్టీల మధ్య రచ్చ

ఎక్కువైందని అంటున్నారు. కూటమిలో చిచ్చు రాజేసేలా ఉద్దేశపూర్వకంగానే ఆ పోస్టు చేశారని టీడీపీ కార్యకర్తలు విమర్శలు చేస్తుండగా, జనసేన అభిమానిగా ఆ మాజీ నేత చేసిన పోస్టింగును జనసైనికులు సమర్థిస్తున్నారని అంటున్నారు. దీంతో ఇరుపార్టీల మధ్య ప్రస్తుతం సోషల్ మీడియా వేదికగా పెద్ద యుద్ధమే నడుస్తోందని చెబుతున్నారు. వాస్తవానికి ఇరుపార్టీల అగ్రనాయకులు కూటమి ఎమ్మెల్యేల పనితీరు విషయంలో పార్టీలకు అతీతంగా వ్యాఖ్యలు చేస్తున్నారని చెబుతున్నారు. గతంలో ఉప ముఖ్యమంత్రి పవన్ కల్యాణ్ కూడా మంత్రి అనిత పనితీరును తప్పుబట్టారని కానీ అప్పుడు ఎవరూ అభ్యంతరం చెప్పలేదని అంటున్నారు. కానీ ఇప్పుడు ముఖ్యమంత్రి చంద్రబాబు జనసేన ఎమ్మెల్యే విషయంలో కామెంట్స్ చేయడాన్ని వేలెత్తిచూపడమే రాజకీయ వివాదంగా మార్చాలని చూస్తున్నారని పరిశీలకులు వ్యాఖ్యానిస్తున్నారు. అయితే ఈ విషయం గమనించకుండా ఇరుపార్టీల కార్యకర్తలు సోషల్ మీడియా వేదికగా విమర్శలు గుప్పించుకుంటుండటంతో కూటమి ఐక్యతపై ప్రభావం చూపుతోందని వ్యాఖ్యానిస్తున్నారు.


# ఓటు వేయలేదని వదిలేయరు.. టీడీపీ తారకమంత్రం




**హైదరాబాద్ పెన్ పవర్:** త్వరలోనే జరగనున్న స్థానిక సంస్థల ఎన్నికలు సహా 2029లో జరిగే అసెంబ్లీ, సార్వత్రిక ఎన్నికల్లోనూ ఎలా వ్యవహరించాలి.. ఏ విధంగా ముందుకు సాగాలి..? అనే విషయాలపై టీడీపీ అధినేత చంద్రబాబు కీలక దిశానిర్దేశం చేస్తున్నారు. పార్టీ లీడర్ షిప్ కాన్‌క్లేవ్‌లో ఆయన నాయకులకు పలు అంశాలపై సూచన లు, సలహాలతో పాటు ఎలా వ్యవహరించాలన్న అంశాన్ని కూడా బోధిస్తున్నారు. ఇటీవల కొందరు ఎమ్మెల్యేలు.. తమ పరిధిలోని ప్రజలతో వ్యవహరించిన తీరుపై చంద్రబాబు దృష్టి పెట్టారు. సహజంగానే కొన్ని మండలాల్లో టీడీపీ బలంగా ఉంటే.. మరికొన్ని చోట్ల వైసీపీ బలంగా ఉంది. అయితే.. టీడీపీ బలంగా ఉన్న చోటకంటే.. కూడా తమకు ఓటు వేయని వైసీపీకి బలంగా ఉన్న మండలాల పైనా దృష్టి సారించాలన్నది చంద్రబాబు చెప్పిన తారక మంత్రం. "అందరినీ కలుపుకొని పోతేనే ఎన్నికల్లో విజయం దక్కించుకునేందుకు అవకాశం ఉంటుంది. మీరు ఒకవైపే చూడడం సరికాదు. ఓటు వేశారా.. లేదా అనేదికాదు.. ఎందుకు వేయలేదో ఆలోచించాలి." అని చంద్రబాబు దిశానిర్దేశం చేశారు. అలా ఓటు వేయకపోవడానికి, ఇన్నేళ్లయినా.. టీడీపీ వైపు వారు చూడకపోవడానికి కారణాలు తెలుసుకుని వాటిని పరిష్కరించేందుకు కృషి చేయాలని చంద్రబాబు చెప్పారు. అంటే.. ఓటు వేయలేదని వదిలేయ కుండా.. వారిని తక్కువ చేసి చూడకుండా.. నాయకులు తమ లోపాలను సరిచేసుకుని.. అందరికీ అక్కు న చేర్చుకునేలా రాజకీయాలు ముందుకు సాగాలని చంద్రబాబు తేల్చి చెప్పారు. త ద్వారా ఓటు బ్యాంకుతో పాటు ప్రజల్లోనూ నాయకుల పట్ల సానుకూలత పెరుగుతుందన్నారు. ఇక, వచ్చే స్థానిక ఎన్నికల్లో కూటమి కలిసి కట్టుగానే పోటీ చేస్తుందని చెప్పారు. ఈ విషయంలో ఎలాంటి తేడా లేదన్నారు. సర్దుబాట్లు ఎంపికల విషయాన్ని పార్టీనే చూస్తుందన్నారు. క్షేత్రస్థాయిలో నాయకుల పనితీరు ఆధారంగా.. పార్టీకోసం.. ప్రభుత్వం కోసం పనిచేసిన వారినే ఎంపిక చేయనున్నట్టు వివరించారు. ప్రతి విషయంలోనూ పారదర్శకంగా ఉన్న నాయకులకు, కార్యకర్తలకు పార్టీ ప్రాధాన్యం ఇస్తుందని తెలిపారు. ఈ విషయంలో లాబీయింగ్‌లు పనిచేయబోవన్నారు.

# ఫించన్ల పండుగకు బృహత్తర అడుగు





**ఒంగోలు సెప్టెంబర్ 8, పెన్ పవర్:**
ఆంధ్రప్రదేశ్‌లో కూటమి ప్రభుత్వం పేదల సంక్షేమానికి మరో బృహత్తర అడుగు వేసింది. ఇప్పటికే ఎన్టీఆర్ భరోసా పథకం ద్వారా దేశంలోనే అత్యధికంగా 62 లక్షల మందికి ప్రతి నెలా ఒకటో తేదీనే సామాజిక భద్రత పింఛన్లు అందిస్తూ పేదల పండుగ ను నిర్వహిస్తున్న ప్రభుత్వం, తాజాగా అర్హులైన ప్రతి ఒక్కరికీ ఈ పథకాన్ని విస్తరించాలని నిర్ణయించింది. సాంకేతిక , ఇతర కారణాల వల్ల ఇప్పటివరకు పింఛను అందుకోలేకపోయిన పేదలు, వృద్ధులు, వితంతువులు, దివ్యాంగులు , ఇతర వృత్తుల వారికోసం సెప్టెంబర్ 7 నుంచి 16వ తేదీ వరకు కొత్త దరఖాస్తుల స్వీకరణ కార్యక్రమానికి శ్రీకారం చుట్టింది. రాష్ట్రవ్యాప్తంగా ఉన్న స్వర్ణ గ్రామం, స్వర్ణ వార్డు కేంద్రాల్లో అందుబాటులో ఉండే నిర్దేశిత ఫారాల ద్వారా అర్హులందరూ తమ పత్రాలను సమర్పించవచ్చని అధికార యంత్రాంగం వెల్లడించింది.అర్హుల ఎంపికలో ఎలాంటి జాప్యానికి, అవకతవకలకు తావులేకుండా ప్రభుత్వం అత్యంత పారదర్శకమైన, స్పష్టమైన సమయ పట్టికను ఖరారు చేసింది. సెప్టెంబర్ 7--16 మధ్య ఈ-కేవైసీ, ఆన్‌లైన్ నమోదు పూర్తయ్యాక, సెప్టెంబర్ 17--21 వరకు సాధారణ అర్హత పరిశీలన చేపడతారు. అనంతరం సెప్టెంబర్ 22--24 తేదీలలో భౌతిక , శాఖాపరమైన క్షేత్రస్థాయి ధృవీకరణ పూర్తి చేసి, సెప్టెంబర్ 25--26 తేదీల్లో సెర్ప్ ద్వారా బడ్జెట్ ప్రతిపాదనలు సిద్ధం చేసి ప్రభుత్వ ఆమోదానికి పంపుతారు. ఈ ప్రక్రియ ముగిశాక అర్హులైన అందరికీ దశలవారీగా కొత్త పింఛన్లను మంజూరు చేయనున్నారు. వివిధ కేటగిరీలకు అవసరమైన ఆధార్, రైస్ కార్డ్, సదరమ్ , ఆయా సంబంధిత శాఖల ధృవపత్రాలను జతచేసి అక్నాలెడ్జ్‌మెంట్ పొందే సదుపాయాన్ని అందుబాటులోకి తెచ్చారు.ప్రస్తుతం ప్రతి నెలా రూ.2,694 కోట్ల వ్యయంతో జనాభాలో 12.88 శాతం మందికి నెలకు రూ.4,000 నుంచి గరిష్టంగా రూ.15,000 వరకు భరోసా అందిస్తున్నారు. కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన నాటి నుంచి 2026 సెప్టెంబర్ 1 వరకు కేవలం పింఛన్ల కోసమే ఏకంగా రూ.73,508 కోట్లు ఖర్చు చేయడం, సంక్షేమం పట్ల ప్రభుత్వానికున్న చిత్తశుద్ధికి నిదర్శనంగా నిలుస్తోంది. వృద్ధులు, దివ్యాంగులతో పాటు చేనేత, మత్స్యకార, కల్లుగీత కార్మికులు, ట్రాన్స్‌జెండర్లు, ఒంటరి మహిళలు సహా దాదాపు 28 రకాల ప్రత్యేక కేటగిరీలకు పింఛన్లు ఇస్తూ ఆర్థిక వెసులుబాటు కల్పిస్తున్నారు.గతంలో పింఛను పొందాలంటే సచివాలయాల చుట్టూ తిరగాల్సి రావడం, ఊహాజనిత కారణాలతో కోతలు విధించడం వంటి పరిణామాలు ఉండేవి. అయితే, ప్రస్తుత ప్రభుత్వం రాజకీయాలకు అతీతంగా, అర్హతే ప్రమాణంగా ముందుకు సాగుతోంది. కొత్త దరఖాస్తుల స్వీకరణ ద్వారా క్షేత్రస్థాయిలో అసలైన నిరుపేదలకు, బాధితులకు 100 శాతం సామాజిక భద్రత కల్పించడమే లక్ష్యంగా పెట్టుకుంది.

సర్కార్ శుభవార్త

కొత్త ఫించన్ల కోసం ఎదురుచూస్తున్న వారికి ఏపీ సర్కార్ శుభవార్త చెప్పింది. ఎన్టీఆర్ భరోసా పథకం కింద అర్హులైన లబ్ధిదారులకు ఫించన్లు అందించేందు సిద్ధమైంది. ఈమేరకు ప్రభుత్వం కొన్ని మార్గదర్శకాలను ప్రకటించింది. నేటి నుంచి వారం రోజుల పాటు గ్రామ వార్డు, సచివాలయాల్లో కొత్త పింఛన్ల కోసం దరఖాస్తులను తీసుకోనుంది. మీ ఈ ఫించన్ ఎవరికి వస్తుంది. దీనికి అర్హులు ఎవరి, ఎలా దరఖాస్తు చేసుకోవాలి, దరఖాస్తు చేయడానికి ఏం ఏం పత్రాలు కావాలో ఇక్కడ తెలుసుకుందాం.కొత్త పింఛన్ల కోసం ఎదురుచూస్తున్న లబ్ధిదారులకు కూటమి ప్రభుత్వం గుడ్‌న్యూస్ చెప్పింది. నేటి నుంచి వారం రోజుల పాటు కొత్త పింఛన్ల కోసం దరఖాస్తులు తీసుకుంటున్నట్టు ప్రభుత్వం ప్రకటించింది. గత ప్రభుత్వంలో జారీ చేసిన జీవో 174 ప్రకారమే లబ్ధిదారుల అర్హతను గుర్తించనున్నట్టు ప్రభుత్వం తెలిపింది. లబ్ధిదారుల నుంచి వచ్చిన దరఖాస్తున్నలు పూర్తిగా పరిశీలించి అర్హులైన వారికి కేటగిరీల వారీగా ఫించన్లు పంపిణీ చేయనున్నట్టు తెలిపింది. ఈ దరఖాస్తు ప్రక్రియను నేటి నుంచి స్టార్ట్ చేసి 20 రోజుల్లో పూర్తి చేయనున్నారు. ఆ తర్వాత అర్హులైన వారికి వచ్చే నెల ఒకటి నుంచి ఫించన్లు అందించనున్నారు.రాష్ట్ర వ్యాప్తంగా ఉన్న అన్ని గ్రామ, వార్డు సచివాలయాల్లో ఈ దరఖాస్తు ప్రక్రియ కొనసాగనున్నట్టు అధికారులు తెలిపారు. అలాగే చీ+ాఔ వెబ్‌సైట్, ఎన్టీఆర్ భరోసా పింఛను పథకం అధికారిక వెబ్‌సైట్ ద్వారా కూడా డౌన్‌లోడ్ చేసుకోవచ్చని తెలిపారు. అర్హులైన లబ్ధిదారులకు తమ దరఖాస్తు పత్రాన్ని సచివాలయాల్లోని డిజిటల్ అసిస్టెంట్, వార్డు ఎడ్యుకేషన్, డేటా ప్రాసెసింగ్ కార్యదర్శికి ఇవ్వాలి.. అతను మీ అప్లికేషన్‌లో ఆన్‌లైన్‌లో ఎంట్రీ చేసి తర్వాత మీరు మళ్లీ ఓ రసీదు ఇస్తారు. తర్వాత మీ అప్లికేషన్లోని వివరాలను ఈకేవైసీ డేటాతో మ్యాచ్ అయితే మీ అప్లికేషన్ తర్వాత దశకు వెళ్తోంది. అలేదంటే మీ దరఖాస్తున్న ఉన్న సమస్యను తెలియజేసి సరైన డాక్యుమెంట్స్‌ను మళ్లీ సబ్‌మిట్ చేయాలని చెప్తారు.మీరు ఫించన్‌ను అప్ల చేయాలంటే కావాల్సిన పత్రాలుఆధార్, రేషన్ కార్డు, ఇన్‌కమ్ సర్టిఫికెట్

వితంతు ఫించన్ కోసమైతే.. లబ్ధిదారు భర్త డెత్ సర్టిఫికెట్, భర్త ఆధార్ కార్డు ఉండాలిఒంటరి మహిళ పింఛను కోసమైతే పెళ్లైన వారికి కోర్టు జారీ చేసి విడాకుల పత్రం ఉండాలి,

పెళ్లికాని వారికి మ్యారేజ్ అవ్వనట్టు వీ=ూ జారీ చేసిన ధ్రువీకరణ పత్రం కావాలి.దివ్యాంగుల పింఛను కోసం అయితే.. 40 శాతం కంటే ఎక్కువ వైకల్యం ఉన్న సదరమ్ సర్టిఫికెట్ కావాలి.హిజ్రాల పింఛన్ కోసం జిల్లా మెడికల్ బోర్డు జారీ చేసిన ధ్రువీకరణ పత్రం అవసరం

# సింహపురిలో రియల్ జోరు

**నెల్లూరు, సెప్టెంబర్ 8, పెన్ పవర్:** నెల్లూరు నగరంలో రియల్ ఎస్టేట్ వ్యాపారం కొత్త దారిలో వెళ్తోంది. నగర పరిధిలోని కీలకమైన మినీ బైపాస్ రోడ్డు, కృష్ణపట్నం పోర్ట్ కనెక్టివిటీ రహదారుల పొడవునా సెమీ-లగ్జరీ అపార్ట్‌మెంట్లు, ఆధునిక కమర్షియల్ కాంప్లెక్స్‌ల నిర్మాణాలు భారీగా పుంజుకున్నాయి. జాతీయ రహదారి కి, పోర్ట్ రవాణా కారిడార్‌కు అనుసంధానంగా ఉన్న ఈ ప్రాంతాలు నివాస , వ్యాపార అవసరాలకు అనువుగా మారడంతో డెవలపర్లు సరికొత్త ప్రాజెక్టులతో ముందుకు వస్తున్నారు.కృష్ణపట్నం పోర్ట్ ఆధారిత లాజిస్టిక్స్, షిప్పింగ్ సంస్థలు, మైనింగ్ , మల్టీ-మోడల్ ట్రాన్స్‌పోర్ట్ రంగాలు శరవేగంగా విస్తరిస్తుండటంతో నెల్లూరు నగరంలో ఆయా కంపెనీల అధికారులు, ఇంజనీర్ల నివాస అవసరాలు పెరిగాయి. దీనికి తోడు మెరుగైన అద్దె ఆదాయం వస్తుండటంతో విదేశాల్లో ఉండే నెల్లూరు జిల్లావాసులు తమ పెట్టుబడులను మినీ బైపాస్ పరిసరాల్లోని సెమీ-లగ్జరీ ఫ్లాట్లు, కమర్షియల్ ప్రాపర్టీలపై కేంద్రీకరిస్తున్నారు. సేఫ్ ఇన్వెస్ట్‌మెంట్‌గా భావిస్తూ ముందస్తుగానే అపార్ట్‌మెంట్లను బుక్ చేసుకుంటున్నారు.మినీ బైపాస్ పరిసర ప్రాంతాలు నగరంలోని ప్రధాన ఆసుపత్రులు, విద్యాసంస్థలు, షాపింగ్ మాల్స్‌కు సమీపంలో ఉండటం కూడా కొనుగోలుదారులను విశేషంగా ఆకట్టుకుంటోంది. గతంలో కేవలం ఇండిపెండెంట్ ఇళ్లకు ప్రాధాన్యత ఇచ్చిన స్థానికులు, ఇప్పుడు సెక్యూరిటీ, పవర్ బ్యాకప్, జిమ్, కార్ పార్కింగ్ వంటి వసతులు ఉండే గేటెడ్ కమ్యూనిటీల వైపు మొగ్గు చూపుతున్నారు. దీనివల్ల ఇక్కడ చదరపు అడుగు ధర రూ. 4,000 నుంచి రూ. 6,000 వరకు పలుకుతోంది.పరిశ్రమల అభివృద్ధి, పోర్ట్ ఆధారిత వ్యాపారాల విస్తరణతో నెల్లూరు నగరం దక్షిణ కోస్తాలో కీలకమైన లాజిస్టిక్స్ హబ్‌గా రూపాంతరం చెందుతోంది. పొట్టి శ్రీరాములు నెల్లూరు పట్టణాభివృద్ధి సంస్థ ఆమోదిత ప్రాజెక్టులకు డిమాండ్ నిరంతరం పెరుగుతుండటంతో, రాబోయే రోజుల్లో మినీ బైపాస్ మరియు పోర్ట్ రోడ్డు కారిడార్లలో ఆస్తుల విలువలు మరింత పెరిగే అవకాశం ఉందని రియల్టీ నిపుణులు స్పష్టం చేస్తున్నారు.

# రెండేళ్ల పాలనకు రెఫరెండమేనా

**విజయవాడ, సెప్టెంబర్ 8, పెన్ పవర్:** ఆంధ్రప్రదేశ్‌లో స్థానిక సంస్థల ఎన్నికల సన్నాహాలు శరవేగంగా సాగుతుండటంతో, ఈ ఎన్నికల ఫలితాలు కూటమి ప్రభుత్వం సాధించిన రెండేళ్ల పాలనకు రెఫరెండం అవుతాయా అనే చర్చ రాజకీయ వర్గాల్లో సాగుతోంది. సర్వే ఏజెన్సీలు ఇచ్చే ప్రైవేటు సర్వేలు, ఒపీనియన్ పోల్స్ ఎన్ని వచ్చినా.. గ్రామ , నగర స్థాయిలో ఓటర్లు నేరుగా తమ ఓటు హక్కును వినియోగించుకునే ఈ ఎన్నికలే అసలైన ప్రజాభిప్రాయానికి నిలువెత్తు అద్దమని నమ్మడంలో సందేహం లేదు. అయితే, ఈ ఎన్నికలను బహిరంగంగా రెఫరెండం గా అంగీకరించేందుకు రాజకీయ పార్టీలు, ముఖ్యంగా అధికార పక్షం ముందుకు వస్తుందా లేదా అనేది అసలైన ప్రశ్న.సాధారణంగా ఏ రాష్ట్రంలోనైనా అధికారంలో ఉన్న పార్టీలు స్థానిక సంస్థల ఎన్నికలను తమ ప్రభుత్వ పాలనపై రెఫరెండం అని అధికారికంగా ప్రకటించడానికి ఇష్టపడవు. స్థానిక ఎన్నికల్లో కేవలం రాష్ట్రస్థాయి విధానాలు లేదా సంక్షేమ పథకాలే కాకుండా, స్థానిక అభ్యర్థి ఇమేజ్, కుల సమీకరణాలు, వ్యక్తిగత సంబంధాలు, ధనప్రవాహం వంటి అనేక హైపర్-లోకల్ అంశాలు ప్రభావం చూపుతాయి. ప్రభుత్వంపై ఎంత పాజిటివ్ వేవ్ ఉన్నప్పటికీ, స్థానికంగా ఎంపీటీసీ, సర్పంచ్ , కార్పొరేటర్ అభ్యర్థులపై ఉండే అసంతృప్తి వల్ల కూడా కొన్ని స్థానాలు చేజారే ప్రమాదం ఉంటుంది. అందుకే, అధికార కూటమి ఈ ఎన్నికల్లో విజయం సాధిస్తామని ధీమా వ్యక్తం చేసినప్పటికీ, దీనికి రెఫరెండం ముద్ర వేసి అనవసర రాజకీయ ప్రమాదాన్ని కొనితెచ్చుకోదు.మరోవైపు, ప్రైవేటు సర్వేల ను పక్కన పెడితే.. స్థానిక పోరులో వచ్చే ఫలితాలే అసలైన గ్రౌండ్ రియాలిటీని సూచిస్తాయి. 2024 అసెంబ్లీ ఎన్నికల్లో వచ్చిన సంచలనాత్మక తీర్పు తర్వాత, కూటమి అమలు చేస్తున్న సూపర్ సిక్స్ హామీలు, పింఛన్ల పెంపు, ఉచిత గ్యాస్ సిలిండర్ పథకాలు , అమరావతి అభివృద్ధి వంటి పరిణామాలు ప్రజల్లో ఎంతవరకు సానుకూలతను నింపాయో ఈ ఎన్నికల ద్వారా స్పష్టమవుతుంది. గ్రామీణ ,పట్టణ ఓటర్లు కూటమి పాలన పట్ల సంతృప్తిగా ఉన్నారా లేదా అనేది బ్యాలెట్ బాక్సుల ద్వారా నిరూపితమవుతుంది. ఇక ప్రతిపక్ష వైఎస్ఆర్‌సీపీ ఈ రెఫరెండం వాదనను ఒక రాజకీయ ఆయుధంగా మార్చుకోవడానికి ప్రయత్నిస్తోంది. కూటమి ప్రభుత్వ వైఫల్యాలకు, హామీల నెరవేర్పులో జరుగుతున్న జాప్యానికి ఈ ఎన్నికలే కొలమానం అని ప్రచారం చేయడం ద్వారా ఓటర్లను తమవైపు తిప్పుకోవచ్చని భావిస్తోంది. అయితే, జగన్ పార్టీ నిజంగా ఈ ఎన్నికలను ప్రతిష్టాత్మకంగా తీసుకుని, అధికార పార్టీకి కౌంటర్ ఇవ్వాలంటే కేవలం విమర్శలకే పరిమితం కాకుండా, ప్రతీ స్థానంలోనూ గట్టి పోటీని ఇచ్చి ఓటర్లలో నమ్మకాన్ని పునరుద్ధరించాల్సి ఉంటుంది. ఇక అధికారంలో ఉన్న టీడీపీ-జనసేన-బీజేపీ కూటమి పరంగా చూస్తే, ఈ ఎన్నికలు కేవలం గెలుపోటములకే పరిమితం కాకుండా, మిత్రపక్షాల మధ్య సమన్వయం ఎంతవరకు బలపడిందో తేల్చే వేదికగా మారనున్నాయి. క్షేత్రస్థాయిలో వార్డులు, పంచాయతీల స్థాయిలో టిక్కెట్ల కేటాయింపులో పార్టీల మధ్య ఘర్షణలు రాకుండా చూసుకోవడం కూటమి పెద్దలకు సవాలుగా మారనుంది.కూటమి నేతలు స్వేచ్ఛగా, పారదర్శకంగా ఎన్నికలు జరిపి భారీ విజయాన్ని సాధిస్తే, అది వైఎస్ఆర్‌సీపీ నైతిక ధైర్యాన్ని దెబ్బతీయడమే కాకుండా, కూటమి పాలనకు ప్రజల ఆమోదముద్ర పడినట్లే అవుతుంది. సాంకేతికంగా లేదా అధికారికంగా ఏ పార్టీ కూడా ఈ స్థానిక పోరును పాలనా రెఫరెండం అని ఒప్పుకోకపోయినా, రాజకీయ విశ్లేషకుల దృష్టిలో మరియు ప్రజల ఆలోచనల్లో ఇది కచ్చితంగా కూటమి ప్రభుత్వ పనితీరుకు వేసే గ్రేడింగ్ మార్కులే. ఈ ఎన్నికల ఫలితాలు రాబోయే 2029 సార్వత్రిక ఎన్నికలకు స్పష్టమైన పొలిటికల్ రోడ్‌మ్యాప్‌ను, మూడ్‌ను నిర్దేశిస్తాయనడంలో ఎలాంటి సందేహం లేదు

# లారీ లోమంటలు .. డ్రైవర్, క్లీనర్ సజీవ దహనం

**హైదరాబాద్ పెన్ పవర్:** కడప జిల్లాలో ఘోర ప్రమాదం జరిగింది. రాయచోటి ఘాట్ లో సిమెంట్ లారీ బోల్తా పడడంతో మంటలు చెలరేగాయి. ఘటనలో డ్రైవర్, క్లీనర్ సజీవ దహనం అయ్యారు. సిమెంట్ లారీ రాయచోటి నుంచి కడపకు వస్తున్నప్పుడు ప్రమాదం జరిగింది. కడప, అన్నమయ్య జిల్లా బార్డర్ లో ఎడమవైపు మలుపు తిరగకుండా నేరుగా అడవిలోకి లారీ దూసుకెళ్లింది. అగ్ని ప్రమాదం ఎక్కువ కావడంతో అడవికి నిప్పు సెగలు అంటుకున్నాయి. అటవీ ప్రాంతంలో అగ్నిజ్వాలాలు ఎగసిపడడంతో వాహనాల రాకపోకలకు అంతరాయం కలిగింది. సమాచారం అందుకున్న ఫైర్ సిబ్బంది, పోలీసులు అక్కడికి చేరుకుని మంటలను అదుపులోకి తెచ్చే ప్రయత్నం చేసారు.

# విజయసాయిరెడ్డి సస్పెన్స్

**విజయవాడ, సెప్టెంబర్ 8 పెన్ పవర్:** విజయసాయిరెడ్డి.. దసరా దాకా సస్పెన్స్ థ్రిల్లర్.. అప్పుడే రిలీజ్..చెప్పిన సమయానికి.. అనుకున్న వేదిక వద్దకు విజయసాయిరెడ్డి వచ్చారు. కొద్దిరోజులుగా ఆయన సోషల్ మీడియాలో పెడుతున్న పోస్టులకు తగ్గట్టుగానే.. సుదీర్ఘంగా మాట్లాడారు. వచ్చిన విలేకరులకు తాగడానికి అల్లం టీ.. స్నాక్స్.. మంచి భోజనం పెట్టారు. కానీ.. తన స్క్రిప్ట్ ప్రకారం సస్పెన్స్ థ్రిల్లర్ కొనసాగించారు.సుదీర్ఘంగా మాట్లాడిన విజయసాయిరెడ్డి పార్టీ గురించి ఎటువంటి ప్రకటన చేయలేదు. కాకపోతే ఆంధ్రప్రదేశ్ రాష్ట్రాన్ని ఇప్పటివరకు రెడ్లు.. కమ్మ సామాజిక వర్గానికి చెందిన వారు మాత్రమే పరిపాలించారని చెప్పారు. అంతేకాదు, తాను ఏర్పాటు చేయబోయే రాజకీయ పార్టీలో సింహభాగం స్థానాలు జన్ జెడ్ కు కేటాయిస్తామని చెప్పారు. అక్కడితోనే ఆగిపోలేదు.. దసరాకు తాను ఏర్పాటు చేయబోయే పార్టీ గురించి ప్రకటిస్తానని విజయసాయిరెడ్డి వెల్లడించారు. అంతేకాదు.. తాను ఏర్పాటు చేయబోయే పార్టీ అధికారంలోకి గనుక వస్తే.. తాను ముఖ్యమంత్రి పదవి తీసుకోనని.. మహారాష్ట్రలో శివసేన అధినేత బాల్ థాక్రే మాదిరిగా పాత్ర పోషిస్తానని చెప్పుకొచ్చారు.విజయసాయిరెడ్డి జగన్ నుంచి దూరం జరిగిన తర్వాత ప్రజాస్వామ్య యుతంగా మాట్లాడుతున్నారు. గడిచిన ఏడాదికాలంగా ఆయన పరిశోధన చేశారట. కాపు కులం నుంచి రెడ్లు ఏ విధంగా వేరుపడ్డారు.. దానికి దారి తీసిన పరిస్థితుల గురించి ఒక పుస్తకాన్ని రాశారట. ఏపీ రాష్ట్రాన్ని ఇప్పటివరకు రెడ్లు.. కమ్మ సామాజిక వర్గాలకు చెందిన వారు మాత్రమే పరిపాలించారని.. మిగతా సామాజిక వర్గాలు ఎందుకు పరిపాలించకూడదని ప్రశ్నించడం విజయసాయిరెడ్డి.. కేవలం రెడ్ల గురించి మాత్రమే పరిశోధన చేయడమేంటి.. పుస్తకం రాయడం ఏంటి.. పైగా పార్టీని ఏర్పాటు చేయబోతున్న ఈ సమయంలో దాని ప్రస్తావన ఎందుకుఆంధ్ర రాష్ట్రానికి దాదాపు 1500 టీఎంసీల నీళ్లు అవసరమని.. ప్రస్తుతం 1100 టిఎంసిల నీళ్లు మాత్రమే ఉన్నాయని విజయసాయిరెడ్డి చెప్పారు. ఆయన ఆవేదనలో అర్థం ఉంది. కానీ జగన్ ముఖ్యమంత్రిగా ఉన్నప్పుడు నెంబర్ 2 స్థానంలో ఉన్న విజయసాయిరెడ్డి ఏం చేశారు.. అప్పట్లో పార్టీని సజ్జల రామకృష్ణారెడ్డి హైజాక్ చేయలేదు కదా. అప్పుడు విజయసాయిరెడ్డి ఎంత చెబితే జగన్ కు అంత కదా.. అప్పుడు విజయసాయి రెడ్డి ఏం చేశారు.. ఇప్పుడు ప్రాధాన్యం తగ్గింది.. అందువల్లే ఏపీ ప్రయోజనాలు విజయ సాయి రెడ్డికి గుర్తుకు వచ్చాయి. దసరా దాకా పార్టీ ఏర్పాటును విజయసాయిరెడ్డి సస్పెన్స్ లో పెట్టారు.. కానీ ఇప్పటికీ ఏపీలో పరిస్థితి టిడిపి కూటమి వర్సెస్ వైఎస్ఆర్సిపి అన్నట్టుగానే ఉంది. అప్పట్లో షర్మిల పార్టీ పెట్టినప్పటికీ పెద్దగా సత్తా చూపించిన దాఖలాలు లేవు. విజయసాయిరెడ్డి చెప్పినట్టుగా వచ్చే ఎన్నికల్లో రాజకీయ శూన్యత.. రాజకీయ అనివార్యత ఏపీ రాష్ట్ర రాజకీయాలలో కనిపిస్తుంది అంటే.. నమ్మశక్యంగా లేదు.

## ఆసియా కప్ ట్రోఫీ వద్దు.. భారత్‌ను ఓడించాలన్న పాక్ అభిమాని.. టీమిండియా ఫ్యాన్స్ కౌంటర్

- సోషల్ మీడియాలో పాక్ ఫ్యాన్ వీడియో వైరల్
- కౌంటర్లు ఇస్తున్న టీమిండియా ఫ్యాన్స్
- మహిళల ఆసియా కప్‌లో సెమీస్‌కు చేరిన భారత్, పాకిస్థాన్
- సెమీస్‌లో గెలిస్తే ఫైనల్లో మరోసారి దాయాదుల పోరుకు అవకాశం



**హైదరాబాద్ పెన్ పవర్:** మహిళల ఆసియా కప్ 2026 టోర్నీ సందర్భంగా పాకిస్థాన్‌కు చెందిన ఓ అభిమాని చేసిన వ్యాఖ్యలు సోషల్ మీడియాలో తీవ్ర చర్చకు దారితీశాయి. దీనిపై భారత క్రికెట్ అభిమానులు తమదైన శైలిలో ధీటుగా బదులిస్తున్నారు. దుబాయ్ వేదికగా హాంగ్‌కాంగ్‌తో జరిగిన ఆఖరి గ్రూప్ మ్యాచ్‌లో 72 పరుగుల తేడాతో ఘనవిజయం సాధించిన పాకిస్థాన్ మహిళల జట్టు సెమీ ఫైనల్‌కు అర్హత సాధించింది. ఈ మ్యాచ్ అనంతరం పాక్ జట్టు హెడ్ కోచ్ వహాబ్ రియాజ్‌తో ఓ అభిమాని మాట్లాడుతూ, "మాకు ఆసియా కప్ ట్రోఫీ అవసరం లేదు, భారత జట్టును ఓడిస్తే చాలు" అని కోరాడు. ఇందుకు సంబంధించిన వీడియో ప్రస్తుతం సోషల్ మీడియాలో వైరల్‌గా మారింది. ఈ వ్యాఖ్యలపై టీమిండియా అభిమానులు ఘాటుగా స్పందిస్తున్నారు. "వారు క్రికెట్‌ను యుద్ధంలా, యుద్ధాన్ని ఆటలా పరిగణిస్తారు. కానీ రెండు చోట్లా వారికి ఓటమి తప్పదు" అని ఒకరు వ్యాఖ్యానించగా, "మొన్నటి ఓటమి షాక్ ఇంకా సరిపోలేదా? ఫైనల్‌కు రండి, ఈసారి టీమిండియా అంతకంటే గట్టిగా బుద్ధి చెబుతుంది" అంటూ మరొక అభిమాని ఎద్దేవా చేశాడు. ప్రస్తుతం భారత్, పాకిస్థాన్ జట్లు సెమీ ఫైనల్‌కు చేరుకున్నాయి. సెప్టెంబర్ 10న జరగనున్న సెమీస్‌లో బంగ్లాదేశ్ లేదా యూఏఈ విజేతతో భారత్ తలపడనుంది. మరో సెమీ ఫైనల్‌లో పాకిస్థాన్ జట్టు శ్రీలంకను ఢీకొట్టనుంది. ఈ రెండు మ్యాచుల్లోనూ భారత్, పాకిస్థాన్ విజయం సాధిస్తే, సెప్టెంబర్ 13న జరిగే ఫైనల్‌లో దాయాదుల మధ్య మరో హై వోల్టేజ్ పోరు ఖాయం కానుంది.

# అలాంటప్పుడే నా బెస్ట్ గేమ్ బయటకొస్తుంది.. ఇషాన్ కిషన్ ఆసక్తికర వ్యాఖ్యలు

- దులీప్ ట్రోఫీ ఫైనల్లో ఇషాన్ కిషన్ 270 పరుగులు
- దులీప్ ట్రోఫీలో ఎనిమిదో అత్యధిక వ్యక్తిగత స్కోరు
- ఒత్తిడిలోనే తన బెస్ట్ గేమ్ బయటకు వస్తుందన్న కిషన్
- జట్టు లక్ష్యాలను చిన్న భాగాలుగా చేసుకుని ఆడినట్లు వెల్లడి



**హైదరాబాద్ పెన్ పవర్:** కీలక మ్యాచ్‌లలో ఒత్తిడి పెరిగినప్పుడే తనలోని అత్యుత్తమ ఆట బయటకు వస్తుందని భారత బ్యాటర్, ఈస్ట్ జోన్ కెప్టెన్ ఇషాన్ కిషన్ అన్నాడు. దులీప్ ట్రోఫీ ఫైనల్లో సౌత్ జోన్‌పై 270 పరుగుల భారీ ఇన్నింగ్స్ ఆడిన తర్వాత అతడు తన ఆటతీరుపై ఆసక్తికర విషయాలు వెల్లడించాడు. చెపాక్‌లో జరిగిన మ్యాచ్‌లో కిషన్ 334 బంతుల్లో 270 పరుగులు చేశాడు. ఇందులో 30 ఫోర్లు, 7 సిక్సర్లు ఉన్నాయి. అతడి ఇన్నింగ్స్‌తో ఈస్ట్ జోన్ తొలి ఇన్నింగ్స్‌లో 708 పరుగుల భారీ స్కోరు సాధించింది. దులీప్ ట్రోఫీ చరిత్రలో అత్యధిక వ్యక్తిగత స్కోర్ల జాబితాలో కిషన్ 270 పరుగులు ఎనిమిదో స్థానంలో నిలిచాయి. పెద్ద మ్యాచ్‌లలో ఒత్తిడి తన ఆటకు మరింత ఉపయోగపడుతుందని కిషన్ చెప్పాడు. వికెట్లు త్వరగా పడిపోయిన సందర్భాల్లో కూడా తాను బ్యాటింగ్‌ను ఆస్వాదిస్తానన్నాడు. ప్రశాంతంగా ఉంటూనే దూకుడుగా ఆడటం తనకు బాగా కలిసొస్తుందని వివరించాడు. తన వ్యక్తిగత స్కోరుపై కాకుండా జట్టు లక్ష్యంపై దృష్టి పెట్టినట్లు కిషన్ తెలిపాడు. 400 పరుగులు పూర్తయితే ముందుగా 450కి చేరుకోవాలని.. తర్వాత 500 పరుగుల లక్ష్యాన్ని పెట్టుకున్నట్లు చెప్పాడు. ఇలా చిన్న చిన్న లక్ష్యాలుగా విడగొట్టుకోవడం వల్లే సుదీర్ఘ ఇన్నింగ్స్ ఆడగలిగానన్నాడు. చెపాక్‌లో పరిస్థితులు బ్యాటర్లకు అంత సులభంగా లేవని కిషన్ చెప్పాడు. మైదానం ఒకవైపు బౌండరీ చాలా దూరంగా ఉండటంతో షాట్లకు ఎక్కువ శ్రమ పెట్టాల్సి వచ్చిందన్నాడు. బంతి మెత్తబడటంతో బౌండరీలు సాధించడం మరింత కష్టంగా మారిందని తెలిపాడు. మహ్మద్ సిరాజ్ షార్ట్ బాల్స్ వేసినప్పుడు వికెట్ కోల్పోకుండా ఉండేందుకు తన బ్యాటింగ్ భంగిమను మార్చుకున్నట్లు కిషన్ చెప్పాడు. బంతిని బలంగా కొట్టే ప్రయత్నంలో వికెట్ చేజారకుండా జాగ్రత్త పడ్డానన్నాడు. కుమార్ కుషాగ్రతో కలిసి కిషన్ కీలక భాగస్వామ్యం నెలకొల్పాడు. కుషాగ్ర 132 బంతుల్లో 101 పరుగులు చేశాడు. ఆ తర్వాత కూడా కిషన్ అదే జోరును కొనసాగించాడు. 270 పరుగుల వద్ద లాంగ్‌ఆన్ సమీపంలో క్యాచ్ ఇచ్చి వెనుదిరిగాడు. ట్రిపుల్ సెంచరీకి అతడు 30 పరుగుల దూరంలో నిలిచిపోయాడు. తన భారీ ఇన్నింగ్స్‌లో షాట్లు ఆడేందుకు పెద్దగా రిస్క్ తీసుకోలేదని కిషన్ చెప్పాడు. సరైన బంతులను ఎంచుకుని ఆడటం తనకు ఆత్మవిశ్వాసాన్ని ఇచ్చిందన్నాడు.

## నా డబ్బులు ఎగ్గొట్టారు.. నన్ను ఘోరంగా అవమానించారు: పాక్ బోర్డుపై ఆస్ట్రేలియా దిగ్గజం హాట్ కామెంట్స్!

**హైదరాబాద్ పెన్ పవర్:** పాకిస్థాన్ క్రికెట్ బోర్డు ఆధిపత్య ధోరణి, అంతర్గత కుట్రలపై ఆస్ట్రేలియా బౌలింగ్ దిగ్గజం, పాక్ మాజీ టెస్టు కోచ్ జేసన్ గిలెస్పీ సంచలన ఆరోపణలు చేశారు. పాక్ జట్టుకు శిక్షణ ఇచ్చిన సమయంలో తనను ఘోరంగా అవమానించారని, టీమ్‌లో తన పాత్రను పూర్తిగా తీసిపారేసి కనీస గౌరవం ఇవ్వలేదని ఆవేదన వ్యక్తం చేశారు. అంతేకాకుండా తనకు ఇవ్వాల్సిన వేల డాలర్ల జీతం డబ్బులని పీసీబీ ఇప్పటివరకు చెల్లించకుండా ఎగ్గొట్టిందని ఆరోపించాడు. బోర్డు చెప్పిన ప్రతిదానికీ తల ఊపేందుకు తాను సిద్ధం లేనన్నారు. తన సూత్రాలను విడిచిపెట్టే ప్రసక్తి లేదని కరాఖండిగా తేల్చిచెప్పారు.

**ఆకిబ్ జావేద్ వెన్నుపోటు పొడిచాడు:**
పీసీబీ చీఫ్ సెలెక్టర్‌గా ఆకిబ్ జావేద్ బాధ్యతలు స్వీకరించిన తర్వాతే తన పరిస్థితి దారుణంగా తయారైందని గిలెస్పీ ఆరోపించారు. నేను జట్టును నడిపించే స్థాయి నుంచి ఏ అధికారమూ లేనివాడిగా మిగిలిపోయాను.. ఆకిబ్ జావేద్ నా వెనుక ఉండి నాపై కుట్రలు చేశాడు.. మైండ్ గేమ్స్ ఆడుతూ నాపై నిరంతరం విషం కక్కాడు.. ఇప్పటికీ నా ప్రదర్శనపై అసత్యాలు ప్రచారం చేస్తున్నాడు.. అతను నాపై నెగెటివ్‌గా మాట్లాడటం ఆపకపోతే తీవ్ర పర్యవసానాలు ఎదుర్కొనే అవకాశం ఉందన్నాడు. అతడిపై కచ్చితంగా లీగల్ యాక్షన్ తీసుకుంటానని గిలెస్పీ తీవ్రస్థాయిలో హెచ్చరించారు.


**డిప్రెషన్‌లోకి నెట్టేశారు.. క్రికెట్ వదిలేయాలనుకున్నా:**
పాకిస్థాన్ బోర్డులో ఎదురైన ఈ చేదు అనుభవాలు తన మానసిక ప్రశాంతతను దెబ్బతీశాయని జేసన్ గిలెస్పీ స్పష్టం చేశారు. పీసీబీలోని నెగెటివ్ వాతావరణంతో తనపై తనకే అనుమానం వచ్చిందని, అసలు కోచింగ్ వృత్తిలోనే కొనసాగాలా వద్దా అనే తీవ్ర నిరాశలోకి వెళ్లిపోయినట్లు తెలిపారు. గ్యారీ కిర్‌స్టన్, తాను జట్టును నాశనం చేశామంటూ ఆకిబ్ జావేద్ నిందలు వేయడంపై మండిపడ్డారు. బోర్డు పెద్దల అండ చూసుకుని ఆకిబ్ విర్రవీగుతున్నాడని, ఇతరుల అభిప్రాయాలకు అక్కడ అస్సలు విలువ లేదని దుయ్యబట్టారు.

**ఆకిబ్ ఉన్నంత కాలం పాక్ క్రికెట్ నాశనమే:**
పాకిస్థాన్ క్రికెట్ రోజు రోజుకూ దిగజారిపోవడానికి ఆకిబ్ జావేదే ప్రధాన కారణమని గిలెస్పీ స్పష్టం చేశారు. ఆకిబ్ అక్కడ ఉన్నంత కాలం పాక్ క్రికెట్ ఎప్పటికీ ముందుకెళ్లదు, వెనక్కే పోతుంది. ఏసీ గదుల్లో కూర్చునే బోర్డు పెద్దలు మైదానంలో ఆడే కెప్టెన్లను ఎంపిక చేయడం ఏంటి? ఇది ముమ్మాటికీ మూర్ఖత్వం.. సరైన కోచ్‌ను నియమించి అతనికి పూర్తి స్వేచ్ఛ ఇస్తేనే జట్టు బాగుపడుతుంది. ప్రస్తుతం పాకిస్థాన్ క్రికెట్ ఒక పెద్ద గందరగోళంలో కూరుకుపోయిందని పాక్ క్రికెట్ పతనంపై జేసన్ గిలెస్పీ విశ్లేషించారు.

# పార్ట్ టైమ్ సేవింగ్స్.. రూ.100 కోట్ల సినిమా!



21 ఏళ్ల వయసులో మూడేళ్ల పాటు పార్ట్ టైమ్ ఉద్యోగాలు చేసి దాచుకున్న డబ్బంతా ఒక సినిమాపై పెట్టడం చిన్న నిర్ణయం కాదు. అనుప్రియా నాగర్ మాత్రం అదే చేసింది. యూకేలో చదువుకుంటూ సంపాదించిన తన సేవింగ్స్‌ను హనుమాన్ అంష్ కోసం పెట్టింది. సినిమా నిర్మాణంలో అనుప్రియతో పాటు మరికొందరు నిర్మాతలు కూడా ఉన్నారు. ఇప్పుడు రూ.2 కోట్ల బడ్జెట్‌తో రూపొందిన ఈ సినిమా ఇండియాలో రూ.100 కోట్ల మార్క్ దాటింది. అసలు అనుప్రియకు సినిమా ఆలోచన కూడా విచిత్రంగానే వచ్చింది. యూనివర్సిటీ ఆఫ్ బాత్‌లో ఎకనామిక్స్ చదువుతున్నప్పుడు స్టీవ్ జాబ్స్‌పై ఒక అసైన్‌మెంట్ చేసింది. అప్పుడే ఆయనకు నీమ్ కరోలి బాబాతో ఉన్న ఆధ్యాత్మిక కనెక్షన్ గురించి తెలిసింది. అక్కడి నుంచి నీమ్ కరోలి బాబా గురించి చదవడం మొదలుపెట్టి, చివరకు అదే విషయాన్ని సినిమా వరకు తీసుకొచ్చింది. చదువు పూర్తయ్యాక అనుప్రియకు జ్యూరిచ్‌లో ఉద్యోగం కూడా వచ్చింది. కానీ 2025లో ఇండియాకు తిరిగొచ్చి హనుమాన్ అంష్ నిర్మాణంలో భాగమైంది. అప్పటివరకు ఆమెకు సినిమా నిర్మాణంలో అనుభవం లేదు. అయినా యూకేలో మూడేళ్లు పార్ట్ టైమ్ పనులు చేసి దాచుకున్న సేవింగ్స్ మొత్తం ఈ ప్రాజెక్ట్‌లో పెట్టినట్టు అనుప్రియ స్వయంగా చెప్పింది.



విశాల్ చతుర్వేది దర్శకత్వంలో నీమ్ కరోలి బాబా జీవితం ఆధారంగా హనుమాన్ అంష్ తెరకెక్కింది. మొదట సినిమా ప్రయాణం అంత ఈజీగా సాగలేదు. విడుదల తర్వాత ఒక దశలో స్క్రీన్స్ భారీగా తగ్గిపోయాయి. అక్కడి నుంచి మౌత్ టాక్ తో పరిస్థితి మారింది. మళ్లీ స్క్రీన్స్ పెరుగుతూ వెళ్లాయి. ఐదో వారానికి వచ్చేసరికి ఇండియా కలెక్షన్స్ రూ.100 కోట్లను దాటాయి. ప్రస్తుతం రూ.120 కోట్లకు పైగా నెట్ వచ్చినట్టు బాక్సాఫీస్ రిపోర్ట్స్ చెబుతున్నాయి. అనుప్రియ మాత్రం తనకు కలెక్షన్స్ కంటే నీమ్ కరోలి బాబా గురించి యువత తెలుసుకోవడమే ముఖ్యమని చెబుతోంది. విదేశీయుల ద్వారా ఆయన గురించి మొదట తెలుసుకోవాల్సి రావడం తనకు బాధగా అనిపించిందని కూడా చెప్పింది. అందుకే ముఖ్యంగా యువతకు ఆయన కథ చేరాలనే ఉద్దేశంతో సినిమా చేసినట్టు తెలిపింది. హనుమాన్ అంష్‌కు ఇప్పుడు సీక్వెల్ కూడా రాబోతోంది. అయితే మొదటి సినిమా హిట్ అయిందని ఈసారి బడ్జెట్‌ను భారీగా పెంచే ఆలోచనలో లేరట. రూ.2 కోట్లలో చేసిన మొదటి సినిమాలో ఉన్న సింప్లిసిటీ, రా ఫీల్ అలాగే ఉండాలని అనుప్రియ చెబుతోంది. మొదటి సినిమా చివర్లోనే రెండో భాగానికి హింట్ ఇచ్చారు.



Printed By Published By Gantyada Apparao On Behalf Of Gantyada Apparao, Printed At Sri Sai Ganga Printers And Publications D.No: 49-1-35, Miriyalapalem Center, Railway Station Road, Prakasam, Andhra Pradesh - 523001 And Published At published at D V RAO, FLAT NO: 402, VIGNESWARA PRANATHI REDDY TOWERS, OPP. BHARAT PETROLBUNK, VIDYANAGAR, TIRUPATI Dist.,editor GANTYADA APPARAO. PRGI Registration No. "APTEL/25/A4409" e-mail :editorpenpower@gmail.com, Mobile: 9059465965